UNIVERSAL LIBRARY
OU_204359
UNIVERSAL LIBRARY

శ్రీ

# సంస్కారదర్పణము.

( ఏడంకముల నాటకము. )

ఇది

బ్రహ్మపురనివాసియు, ప్రభావతీచరిత్రకావ్యకర్తయు నగు

## గాదె శ్రీ జగన్నాథస్వామి

ప్రణీతము.

మొదటికూర్పు 1,000 ప్రతులు.

కాకినాడ:

స్కేప్ అండ్ కో., ముద్రాక్షరశాల న్ముద్రితము.

1914.

[కాపీరైట్.]

[వెల 12 అణాలు.



ఉ॥ ఆరయ శాలివాహనశ ♦ కాబ్దములంగనభోగశేందులన్
చేరగు తారణాబ్దమున ♦ వెండి శుచిన్ బహుళత్రయోదశిన్
ధీరుఁడు గాదె రంగయకు ♦ దీర్ఘచరిత్ర సుభద్రమాంబకున్
శౌరివరప్రసాదమునఁ ♦ జత్రిపురంబున నే జనించితిన్.

# ఆంధ్రభాషాప్రశంస.

(నవరత్నములు)

గీ॥ శ్రీమహేంద్రి మల్ల ♦ శేషశైలము ఋష్య
మూకమనెడి త్రినగ ♦ ములకు నడుమఁ
దనరు దేశమునకుఁ ♦ దెనుఁగు దేశంబండ్రు
దీనిభాష తేట ♦ తెనుఁగుబాస.

మ॥ తొలుతన్ రాజమహేంద్రుకాలమునఁ బ్రాదుర్భావమున్ జెంది యా
వలనెల్లూరి నృపాల ముఖ్యులకృపన్ వర్ధిల్లి యామీఁదరా
యల సన్మానమునన్ సమస్తదిశలన్ ♦ వ్యాపించి పెంపొందు మా
తెలుఁగున్ బోలెడి సౌమ్యభాషగలదే ♦ దేశీయభాషాళిలోన్.

తే॥ అల్ల ద్రివిడభాషలలోని ♦ దయ్యుఁ దెల్గు
సంస్కృతపుమేళనమ్మున ♦ సంస్కృతముగ
భ్రమరకీటకన్యాయంబు ♦ పట్టెననఁగ
మిగిదిమ మాధుర్యగుణముల ♦ బ్రిథతిఁగాంచు.

సీ॥ త్రైలింగ కాళింగ ♦ రాష్ట్రీయులకు మాతృ
భాషగాఁ దొలినుండి ♦ పరిఢవిల్లి
యాంధ్రభృత్యులపాల ♦ నారంభముననుండి
యాంధ్రభాషాభిఖ్య ♦ నతిశయిల్లి
కృష్ణరాయలవారి ♦ కేలూఁతఁగైకొని
విహరించి కర్ణాట ♦ విషయమందు
ద్రివిడభాషలకెల్లఁ ♦ దలమానికంబని
పాశ్చాత్యబుధులచేఁ ♦ బ్రిస్తుతిఁగని

తే॥ ప్రిశయకావేరి చిల్కస ♦ రస్సులకును
మధ్యగల జనపదముల ♦ మలయుచుండు
తెలుఁగుభాషకు సరియైన ♦ దేశభాష

క్షితిని వేఱొండు లేదని ♦ చెప్పఁగలము
సరసమతులార విద్యాపరి ♦ చారులార.

మ॥ నవలల్ నాటకముల్ ప్రబంధములు వి♦న్నాణంబుగా వ్రాయుచున్
నవవిజ్ఞానసుబోధకంబులగు నా ♦ నాశాస్త్రముల్ తెల్గులోఁ
గవులా వారలు వ్రాయుచుంట కతనం ♦ గా! యాంధ్రభాషామత
ల్లి విచారస్థితిఁ జెంది యూరాదిలను వా ♦ ల్పెన్ సాటిభాషాళిలోన్.

మ॥ యతియున్ బ్రాసముఁ ద్రోసిపుచ్చి నియమం♦బానంతయున్ లేనిదు
ష్కృతులన్ బన్నెడివారి పోకలను వా ♦ రింపంగ నుద్యుక్తులై
క్షితి నీరీతి మహాసదస్సులనొగిన్ ♦ జయించుమీబోటి వి
శ్రుతిపాండిత్యుల కార్యశూరులకిదే ♦ జోడింతుహస్తంబులన్.

గీ॥ భూతన ద్యోతన ♦ పుం గవిపుంగవుల్
పొలుపుమీఱ వ్రాయు ♦ పుస్తకములఁ
గలుగు లోపములను ♦ దొలఁగించి దండిమీ
యుచ్చువేయుపూన్కి ♦ మెచ్చవలదె?

శా॥ విద్యాభోజులు దానకర్ణులగుచున్ ♦ బెక్కండ్రు హిందూప్రభుల్
హృద్యప్రక్రియఁ గ్రాలుచుండిరిగదా! ♦ యీదేశ మెత్తిల్లుమీ
యుద్యోగంబు నృపావలంబనము లో ♦ కోత్కృష్టమైయొప్పటన్
సద్యఃపూర్ణఫలాప్తిగాంచు నది దే ♦ శస్థుల్ ప్రమోదింపఁగన్.

ఉ॥ కొందఱు సత్ప్రబంధములఁ ♦ గొందఱు సన్నుతపత్రికాళిచేఁ
గొందఱు గ్రంథమాలలను ♦ గొందఱు గ్రంథనికేతనంబులన్
బొందుగ నాంధ్రవాక్జనని ♦ పూజలొనర్పఁగడంగి రింకపై
సందియమింత లేదు బహు ♦ సంపదలన్ మనవారు వర్ధిలన్.

తే॥ రమణనానంద వత్సరా ♦ రంభమందు
నాంధ్రసాహిత్య పరిషత్త ♦ మర్పణముగ
నాయొనర్చు నీపద్యర ♦ త్నములు చదువఁ
బడియెఁ గాకినాడ సభాభ ♦ వనమునందు.

కాకినాడ
19-4-14

విబుధవిధేయుఁడు
గాదె శ్రీజగన్నాథస్వామి.

శ్రీరస్తు.

# ఆంధ్రకల్పకము.

ఉ. భారతభూవిభాగమగు ♦ భాసిలు సీమనయాంధ్రసీమ వి
ద్యారమణీ ప్రబోధమున ♦ స్థాపన చేసితి మాంధ్రకల్పకం
బారసికాగ్రగణ్యులగు ♦ నూర్జితులార! యుదారలీలఁ ద
త్కోరకముల్ ప్రసూనములు ♦ కోరి గ్రహింపుఁడు కోర్కెలిచ్చెడిన్.

ఆర్యులారా! కొందఱు కవిమిత్రుల ప్రోత్సాహమునఁ "ఆంధ్రకల్పక" మను పేర నొక నవీనగ్రంథమాల గంజాం మండలములోఁ జేరిన టెక్కలి రఘునాథపురమునందు నెలకొల్పినాము. ప్రస్తుత మూరూరను గ్రంథమాలలు బయలుదేఱుచున్నవని పేరే కాని యం దొకటి రెండు దప్పఁ దక్కినవన్నియు నేకొఱమాలిన పుస్తకములనో సంతరించి ప్రచురించుచున్న సంగతి యెల్లరకు విశదమే కదా! ఇది విచారించి దేశసేవ చేయ సమకట్టినవారికి మాతృభాషాగ్రంథ వ్యాపకము చేయుటయే కర్తవ్యాంశముగా గ్రహించి యేతదుద్యమంబునకుఁ గడంగినారము. కావున మాయందు ననుగ్రహముంచి శ్రీమంతులెల్లరు మాకుఁ గరావలంబన మిచ్చి యెల్లవిధములఁ దోడ్పడుదురుగాక.

ప్రస్తుతకాలము ననుసరించి, చరిత్రాత్మకమైన నవలలును, ధర్మప్రబోధకమైన నాటకములును, ప్రకృతిశాస్త్ర నిరూపకమైన వచనగ్రంథములును, మున్నగునవి మాగ్రంథమాలయందుఁ బ్రకటింపఁబడుచుండును. ప్రతిసంవత్సరము మూఁడు లేక నాల్గుపుస్తకములవంతున బ్రచురింపఁబడుచుండును. కలవారి కటాక్షరుచులు మాయందుఁ బ్రసరించినకొలందిని గ్రంథముల ధరలు తగ్గింపఁబడుచుండును. మాగ్రంథ

మాలలో నవరేని కవిచంద్రము లుదారులై తమగ్రంథములు పంపు దురేని యట్టివారిని సముచితగతి సత్కరింతుము. ఇట్లు బహువిధములఁ దక్కనగ్రంథమాలలను మా "ఆంధ్రకల్పక" మనుసరించియున్నను గొన్ని కారణాంతరములచే, ఈ 1915 వ సంవత్సరమునకుమాత్రము 'విపి' ద్వారా పుస్తకములు గ్రాహకులకుఁ బంపుటకు నిశ్చయించుకొనలేదు. కావున నీవిధానమునకు నాంధ్రు లన్యథా విచారింపక మాయందొక్కింత విశ్వాసముంచి మమ్ముఁ జరితార్థులను జేయుదురుగాక !

1. ముఖ్యపోషకులకు చందా రు. 50 దానికిఁబైఁబడి.
2. పోషకులకు ... 15
3. అభిమానస్థులకు ... 5
4. గ్రాహకులకు ... 2

100 రూప్యములిచ్చు నౌదార్యవంతుల ఛాయారూపతములు మా గ్రంథమాలలో ముద్రింపఁబడును.

అధ్యక్షుఁడు—పరాంకుశము రామమూర్తి పంతులు బి. ఏ.
1 తరగతి ప్లీడరు.

కార్యదర్శి—గాదె శ్రీ జగన్నాథస్వామిపంతులు,

పై విలాసము:—గాదె శ్రీజగన్నాథస్వామిపంతులు,
ఆంధ్రకల్పకనిలయ కార్యదర్శి, టెక్కలి, గంజాంజిల్లా.

# రాజపోషకలు.

1. శ్రీ శ్రీ శ్రీ రాజా కృష్ణచంద్రనారాయణ గజపతిదేవుగారు, పర్లాకిమిడీ.
2. ,, రాజా శ్రీనివాసరాజమణి రాజదేవుగారు, మందుసా.
3. ,, రాజా బృందావన హరిచందనజగదేవుగారు, టెక్కలి.
4. ,, రాజా కృష్ణచంద్రగజపతిదేవుగారు, నందిగాము.
5. ,, రాజా సీతారామభూపాల్ బహద్దూరుగారు, గద్వాల.
6. ,, రాజా తడకమల్లి సీతారామచంద్రరావుగారు, భేతవోలు.

## ప్రధానపోషకులు.

1. పాకనాటి శ్రీ వేంకటేశ్వరులునాయుండుగారు, బరంపురము.
2. రావుబహద్దూరు పాకల గోపాలరావుపాత్రుండుగారు, బరంపురము.
3. ఆరిక రాజారావుగారు, బరంపురము.
4. మం॥ వేంకటరంగనాథపంతులుగారు, ప్లీడరు, శ్రీకాకోళము.
5. కేశనపల్లి నరసింగరావుపంతులుగారు డిప్యూటి కలక్టరు, విశాఖపట్నము.
6. గద్వాల తిమ్మారెడ్డిగారు, హైదరాబాదు.

శ్రీరస్తు.

ఆంధ్రకల్పకప్రథమపుష్పము.

# కృతిసమర్పణము.

సీ॥ నా తండ్రి తల్లికి ♦ మాతల్లి తండ్రికిఁ
దండ్రియై యెవ్వాఁడు ♦ ధరణిఁ గ్రాలెఁ
దంజాపురీశుని ♦ దనిపి సంగీతాది
విద్యల నెవ్వాఁడు ♦ బిరుదమందె
రంగనాథునిమీఁద ♦ రంగుగాఁ గృతిపరం
పరఁ జెప్పె నెవ్వాఁడు ♦ భక్తిమీఱ
హాస్యనైపుణ్యమే ♦ పారంగఁ బలుచిత్ర
పదముల నెవ్వాఁడు ♦ పటిమవ్రాసె
తే॥ నట్టి చొల్లప్పిళ్లికులజుఁ డు ♦ దారయశుఁడు
శ్రీజగన్నాథపండిత ♦ శేఖరునకు
నాయొసంగిన యీమహా ♦ నాటకంబు
జగతి నాచంద్ర తారార్క♦ముగ వెలుంగు.

# INTRODUCTION.

The desire for "Social" dramas in the Telugu Literature has been well met by Mr. Gadi Sri Jagannadha-swamy's "Samskaradarpanam." Much of our dramatic literature consists of stories taken from the puranas. We have the exploits of Great men and women, described with a grandeour and pomp, savouring of myth. Every hero and heroine is the embodiment of one ideal or the other. The growing tendency of the times is more to long for a mirror through which we can glance the deeds and movements of our own or of those around us. The "Puranic dramas" through pregrant with the highest principles of morality and devotion are, when compared with the social, more difficult of representation. Action is not a mere recitation on the stage but means something more. The spirit of the 'charactor' must be understood and then only the representation is worth its name. Otherwise it has no more effect than that produced by making a profligate women 'act and sing' the qualities of 'Draupadi.' This bad effect and unnaturalness is removed by attempting to 'act and sing' our own selves or those around us. This present work is one of those which we require at the moment. The topic of the play is the burning one of the day-widow marriage, foreign voyage, and other kindered matters are well handled with an ease and naturalness which really deserve much appreciation. The author advocates moderate social reform he seems to encourage virgin widow marriages and to advocate post puberty marriages but fixes the age limit at 16. He is liberal in his views on foreign travel and female education. He however creticises rightly in our openion the present education imparted in Girls schools In a word he advo

cates reform on national lines and tries to reconcile it with the time honored Sanatana Dharama. The author cannot be said to have brought to light a master piece, but the public may yet extend their hand of support to the production of an amatuer. The author is already known to the public as the translater of 'Mukundamala' and the writer of 'Prabhavati' and books novels. This is the first attempt of his at the composition of a drama and he has done well in choosing a subject which cannot fail to create an interest in its readers. His character-sketch, which is the hardest nut for a dramatist to crack, is produced with good effect. The author has made his dramatic-personee to take sides with the leading points for reform and their debates are at the same time both amusing and instructive. The style is rapid and elegant. The flow of the verses is smooth and natural. We hope that this "Samaskara-darpanam" will give satisfaction to all who read it and it deserves a cordial welcome to the Telugu Dramatic Literature.

Berhampore, 18-12-14. (Sd.) P. S. Ramamurti B. A.,
1st Grade Pleader.
Manager, Amature Theatrical Co.,

---

మహారాజరాజశ్రీ గాద శ్రీజగన్నాథ కవిగారికి—

విధేయుఁడు పార్వతీశ్వరుఁడు నమస్కార పూర్వకముగా వ్రాసికొనినది—

తమచే రచింపఁబడిన సంస్కారదర్పణమను సాంఘికరూపకమును గొంతవఱకుఁ జదివితిని. ప్రస్తుతసాంఘికావస్థయు, కాలానుసరణముగ నావశ్యకములని తోఁచిన సంస్కారములను మిక్కిలి నేర్పుతోఁ జర్చింపఁ బడినవి. ఆంధ్రమున నొకటి రెండు తక్క, రూపకములను పేరునఁ బిలువంబడఁదగిన గ్రంథములు లేనేలేవను విమర్శకాభిప్రాయమునకు మీరూపకము భంగము కలిగించినది. ప్రాచీనార్వాచీన నాటక సంప్రదాయములలో మంచివని తోఁచినవన్నియు నొక్కచోఁ జేర్చి రచించినదిగాన, మీరూపకము స్థిరముగా నిలుచునని నాయుద్దేశము. ఇఁకఁ గవిత్వమునందు మీరారితేరినవారే యగుటచేఁ బద్యములు సరసములుగానున్నవని వేఱుగ వ్రాయనక్కఱలేదుగదా!

ఛత్రపురము 20 డిశంబరు 1914

ఇట్లు విధేయుఁడు
మండపాక పార్వతీశ్వరశాస్త్రి వ్రాలు

# ఉపోద్ఘాతము.



సంస్కృతనాటకలక్షణము లన్నిటి ననుసరించి యియ్యది వ్రాసితినని చెప్ప సాహసింపను. ప్రస్తుతకాలానుగుణ్యముగా నాంధ్రనాటకములకుఁ బ్రత్యేకలక్షణము లనుభవజ్ఞులగు నేపండితచంద్రులైన నిర్ణయించియుండిన నస్మదాదులకుఁ జాల నుపయోగముగా నుండెడిది. కాని యట్టిప్రయత్న మెవ్వరును జేయకున్కి సంస్కృతమునుండి యాంధ్రీకరింపఁబడిన యేకొన్నినాటకంబులు దక్క దక్కినవన్నియు నేహూణభాషననుసరించియో వ్రాయఁబడుచుంటవలన నవి యంతగా మనవారికి రుచించియున్నట్లు తోఁచదు. కావున నాకుఁ దోఁచినవిధంబుగా నవకాశంబున్నంతదనుక సంస్కృతనాటకములనే లక్ష్యముగా నుంచుకొని యీ దృశ్య ప్రబంధము వ్రాసియుంటిని. సాంఘిక విషయములన్నియు నొక్కటి విడువఁబడకుండ నిందుఁ బొందింపఁబడిన హేతువున దీనికి సంస్కారదర్పణమను నామము సార్థకము కావచ్చును. అద్వైతమతము బోధింపఁగోరి కృష్ణమిశ్రి ప్రబోధచంద్రోదయము వ్రాసి కృతార్థుండగునట్లు సంస్కారమార్గ నిరూపణముఁ జేయు సదుద్దేశముతో నేనును దత్పథానుగతినై యీ గ్రంథమును నిర్మించితిని. నా యీయుద్యమ మెంతవఱకు సఫలీకృత మైనదో గుణగ్రహణదక్షులగు పండితులు నిర్ణయింతురుగాక.

సౌకర్యము ననుసరించి యిందలి పాత్రలకు వాడుకలోనున్న పేళ్లే పెట్టఁబడినవి. వర్తమాన ప్రబంధకర్తల యుపయోగములోనున్న "ఏనా" మున్నగు గ్రామ్యపదములను గాక సమయోచితముగా నాయాచోట్లఁ గొన్ని హూణపదంబులు వాడఁబడినవి. దూషక విదూషక సంభాషణము గ్రామ్యభాషలో వ్రాయఁబడినది. వివాహవిషయికచర్చ ప్రధానాంగముగాను, కరుణము ప్రధానరసముగాను నిందుఁ బదర్శింపఁబడినవి. సజీవులుగానున్న రాయబహద్దూరు వీరేశలింగ ప్రముఖులగు నల్వురైదుగురి నామంబులు, మన్నాటకంబు స్వభావానుగుణ్యముగా నుండునను తలంపున నాయాచోట్ల పేర్కొనఁబడియున్నవి గావున నిది యెఱింగినవారై యీమహోదారులు నన్ను మన్నింతురుగాక.

# స్వవిషయము

ఆర్యులారా !

వేఁగివిషయాధిపతులగు తొల్లింటి పూర్వచాళుక్యులకు రాజధానియై, యఖండగౌతమీసరిత్తీరస్థసంగతిఁ బుణ్యక్షేత్రమై, యాంధ్రకవితాకన్యకుఁ జిరకాలమునుండి నాట్యరంగమై, ప్రస్తుత సంఘసంస్కారోద్యమలతకు జన్మభూమియై విరాజిల్లినట్టి రాజమహేంద్రవరంబునందాఱువర్షంబులు ( 1903-1909 ) నివసించుభాగ్యము నాకుఁ దటస్థించినది. అప్పటిలో నక్కడి కవిరాజుల కరుణాప్రసాదంబునఁ గవిత్వవిధానంబును, ప్రపన్న జనసంసర్గంబునఁ ద్రియామత సంప్రదాయములును, నవనాగరక సహవాసంబున సంస్కారతత్త్వంబును, సమగ్రంబుగా గ్రహించియుంటిని. ఇట్లు నాపురోభివృద్ధికి నెంతయుఁ గారణంబైన రాజమహేంద్రవరంబు నాఁటికి నేఁటికి స్వస్థలమైనబరంపురముకంటె నెన్నోరెట్లు ప్రేమాస్పదంబై యున్నదంటకు లోఁగడ నాచెప్పిన యీదిగువ పద్యంబులు నిదర్శనముగా నుండనోపు.

మ॥ కవితాధోరణిపుట్టెఁ బండితుల సాం◆గత్యంబు చేకూఱె శా
స్త్రవిరుద్ధాత్ముల మాయలంబడని వి◆జ్ఞానంబు ప్రాప్తించె వై
ష్ణవధర్మంబు లెఱుంగనయ్యె నెగి యు◆ష్మన్మైత్రి షడ్వర్షముల్
భువి నాకబ్బుటఁ జేసి నిస్మఱతునే ◆ పుణ్యాంభసీ ! గౌతమీ.

మ॥ అకటా రాజమహేంద్రిమున్ విడిచి పు◆ణ్యక్షీణదేహిక్రియన్
వికలస్వాంతుఁడనై బరంపురి కొగిన్ ◆ విచ్చేసికొన్నాళ్ళు మా
మకుఁడౌ బచ్చు నృసింహపండితుని స◆న్మైత్రిన్ బ్రవర్తిల్లి; త
త్సుకలుండున్ గతియించు నావెనుక ని◆చ్చోనుంటకే రోసితిన్.

పైఁజెప్పిన సంస్కారోద్యమ మంకురించి యిప్పటికి ముప్పదేండ్లు కావచ్చినను, తగినకార్యనిర్వాహకులు లేమి నది యంతగా నెత్తిల్లక

మోదుబారుచున్న సంగతి నానాటకమున విశదపఱుపఁబడుటంజేసి యిచ్చట తిరుగ నది వివరముగా వ్రాయఁదలఁచుకొనలేదు. అయినను రాజమహేంద్రవరమున వైదికులేమి, లౌకికులేమి, పండితులేమి, పామరులేమి, తఱచు సాంఘికచర్చలందగిలి తమ్మాలంబునఁ గొంతదనుక గాలయాపనంబు చేయుచుందురు. ఈవాదుకఁబట్టి నాకచ్చటి యన్నికక్షుల వారి వాదప్రతివాదంబులు సదా కర్ణరంధ్రంబులఁబడుచు, తద్విషయప్రౌఢునిగాఁ జేయుటయేకాక, యీదృశ్యప్రబంధనిర్మాణమునకు నెంతయు నన్నుఁ బ్రోత్సాహపఱచెను. ఇయ్యది విరచింపవలెనన్న యాశయము నాకప్పటిలోఁ గల్గినది కాని నన్నావేశించియున్న యశ్రద్ధాదేవి మూలంబున బరంపురము చేరుకొన్నపిమ్మటఁగాని కార్యాచరణకుఁ గడంగుటలేదు. అయినను నీనాటకము రెండేండ్లక్రిందటనే వ్రాసిపెట్టియుంటిని గాని కొన్నియాతంకములచే నింతదనుక ముద్రింపించుటకు వలనుపడదయ్యె. నాప్రభావతినవల బాదగు ఆంధ్రభాషాభివర్ధనీ సంఘమునుండి బయలువెడలినతరువాత నేనచ్చువేయించిన గ్రంథములలో నిదియే పెద్దది. దీనితోపాటు చరిత్రాత్మకమైన యొకనవలయు, వీరరసోద్రేకమైన యింకొకనాటకమును, మఱియు "కలినిగ్రహము" మున్నగు కొన్ని చిత్రవిచిత్రమగు కృతులును రచియించియుంటిని; కాని తగినప్రోత్సాహము లేనిదే యవి వెల్లడికాఁజాలవు. ఈసందర్భమున రాజులను ధనాఢ్యులను నొకపదిమందిని సందర్శించితినిగాని తగినంతలాభము కలుగదయ్యె. ఒకటి రెండు గ్రంథములచ్చయినపిమ్మటఁ జూచి తగినసాయము తాము చేయుదుమని మాత్రము వారప్పటిలో హెచ్చరించిరి. ఈనాయుద్యమముఁగూర్చి వేఱొకచోట విపులముగా వ్రాయనుద్దేశముతో సందొక్కింతసూచించి విడిచిపెట్టినాను. ఇందులకై యొకనాఁడిద్దఱుముగ్గురాప్తబంధువులతో విచారించుచుండగా నానడుమ నొకగోవిందు ముందుసకువచ్చి యచ్చటివారితో నావిషయ

మొక్కింత పరామర్శించి పదంపడి జ్యోతిషవిషయకప్రశ్నలు కొన్ని నన్ను నడిగి తగినజవాబులందుకొని సంబరపడి యిట్లుముచ్చటించె. ‟ఓహో! ఈతఁడు జ్యోతిశ్శాస్త్రములోఁగూడ మంచికృషిచేసియున్నట్లు కనిపించుచున్నదే! ఇతఁ డింతప్రజ్ఞావంతుఁడని ప్రత్యక్షముగా నింతవఱ కెఱుంగను ఈయనపుస్తకముల యన్నివిషయమై ప్రస్తుతి మొకరెండువందలిచ్చి సాయముచేయఁదలఁచుకొన్నాను.” అని యీవిధముగా హెచ్చరించుటయేకాక యొకటిరెండుసాగులు కనిపించినప్పుడు రూఢిగానిత్తునని ప్రమాణముచేసియుఁ దుట్టతుదకు నిచ్చుట సున్నచుట్టెను. పాప మాజానపదుఁడు వడ్డివ్యాపారము చేసికొనుచున్న పెద్దకోమటియగుటఁజేసి వాని ప్రవర్తన యొకపక్షమున మన్నించిన మన్నింపవచ్చును; కాని నాగరకులై సహపాఠకులై తమజాతకములు నాచేతఁజూపించుకొని నాసలహామీఁదఁ బట్టపరీక్షకుఁగట్టి యుత్తీర్ణులై మఱి నామాట ప్రకారము జరిగినందులకు బంగారుపతకములు బహుమతిచేయుదుమని నలుగురు పెద్దమనుష్యుల ముందర బాసచేసి యాసపెట్టి తప్పిపోయిన యాదిలొక్కులగు నాచిరమిత్రుల చర్య మఱవవలెనన్నను మఱపునకు రాకున్నది. దినములసామాన్యముఁబుచ్చుకొని యిట్టిమనోవ్యథ లెట్టివారికేని వచ్చుచుంట సహజమేకదా!

శా॥ ఆశాభంగము కార్యవిఘ్నము గురు♦వ్యాధుల్ గృహచ్ఛిద్రముల్
లేశం బాత్మకుశాంతిసేయక పృథు♦క్లేశాంబుధిన్ ద్రోయుటన్
గోశంబుల్ నవకల్పనాభరితముల్ ♦ గూర్పంగ లేనైతి; నా
క్రోశింతున్ విధికర్మమున్ బొరిఁబొరిన్ ♦ గొంతెత్తియున్మత్తతన్.

క॥ ఆధివ్యాధి పరంపర
బాధింపంబడుచునుండి ♦ పట్టినపట్టున్
సాధింపఁగ సమకట్టితి
శ్రీధరకరుణాసమృద్ధి ♦ చేకుఱునంచున్,

# విజ్ఞాపనము.

---

ఇదివఱలో వెల్లడియైన నాగ్రంథములఁబట్టియె నాకుండిన తగు మాత్రపు విద్యాసామర్థ్యములు జగమునకు విశదముకావచ్చును. అయినను నీసందర్భమున నాప్రభావతి నవలఁగూర్చి యొక్కింత తమతో విన్నవించుకొనవలసియున్నది. ఆగ్రంథము స్వీకరించిన సంఘమువారు తా మదిసవరించి యచ్చువేయింతుమని చెప్పియున్న హేతువున నేను జిత్తుచిత్తుగా వ్రాసిన మొదటి ప్రతియే వారికి సమర్పించియుంటిని. వారికిఁ దీరికలేకయో మఱేకారణముననో కాని వారు యద్విధమగు సవరణలు చేయకపోవుట సరికదా! తుదకు నాకు ప్రూఫుకాగితములైన దిద్దుటకుఁబంపలేదు. ఆగ్రంథ మచ్చయినతావు వావిళ్ళశాస్త్రులవారి యుచ్చుకూటమయ్యెను, నప్పటిలోఁ దదధికారులు నాదురదృష్టవశంబున శృంగారగ్రంథవిక్రయవిషయమునుగూర్చి తమపైఁ దేఁబడిన వ్యాజ్యములలోఁ జిక్కువడియుండిరి. అంత నక్కారణమున నచ్చుకాగితము సరిచూచి దిద్దుటకు నాబోటి సంస్కారినొక్కని నియమించుటఁ జేసి యందుఁ దప్పులు కుప్పలుదిప్పలుగాఁ బడియుంట తటస్థించెను. ఈసంగతి విచారింపక విమర్శలనుపేర నొకపండితమాని నన్నును నానవలను దద్దయు నిందించి యానందింపఁజొచ్చెను. నేను లక్షణ లక్ష్యజ్ఞానము గలవాఁడనో కానో యీనాటకమూలమున నల్వురకు నచ్చఁజెప్ప నిశ్చయించుకొని యప్పటిలోఁ దటస్థించిన మానాయనగారి దినవారములయలజడిలోఁ బడి తద్విమర్శనమునకు ఖండనము వ్రాసియుండలేదు. కొలఁదిదినములలో రెండవకూర్పుఁబడనున్నది కాఁబట్టి యందలి లోపంబులు దోషంబులు దయాపూర్వకముగా బుధచంద్రము లెవ్వరేని నెఱింగించినచో

నీప్పటిలో నవి సంస్కరింప సమకట్టియున్నాను. ఇట్లే యీనాటకము నందలి లోపంబులఁ జూపించినచో నట్టివారికి నాకృతజ్ఞతాపూర్వకంబగు వందనము లర్పించుచున్నాను. మఱియు నీనాటక ముద్రణమునకు నత్యంతమును బ్రోత్సాహపఱచిన చిరమిత్రుండగు మంగు వేంకటరంగ నాథము పంతులు ప్లీడరుగారికిని నింగ్లీషున నవతారిక వ్రాసిపెట్టినయు దారమూర్తియగు పరాంకుశం రామమూర్తి పంతులు వకీలుగారికిని నా కృతజ్ఞతఁ దెల్పుకొనుచు నింతటితో విరమించుచున్నాను.

క॥ పొరఁబాటు పురుషబుద్ధికి
నరయఁగ సహజంబుగాన ♦ నస్మత్కృతిలోఁ
బొరసిన లోపంబులకును
ఓరిమను మన్నించుటొప్పు ♦ విబుధుల కెల్లన్.

ఇట్లు
విబుధవిధేయుఁడు
గాడె శ్రీ జగన్నాథస్వామి.

ఛత్రపురము
31-10-1914

# విషయసూచిక

## ప్రథమాంకము.


1. సూత్రధారపారిపార్శ్వక సంభాషణము.
2 సుబ్బారాయ వేంకటేశముల ప్రస్తావన.
3. రఘునాథరావు కుమారుఁడు మోహనునితోఁగలసి కూఁతురు జోగమ్మ విషయము విచారించుట.
4. నరసింగరాయాదులు రఘునాథరావుని బరామర్శించుట.
5. రామదాసు స్మృతికై సభ గావించుట యుక్తమని నరసింగరాయాదులు నిర్ణయించుట.


## ద్వితీయాంకము.


1. సుందరమ్మ శేషమ్మలతోఁ దనతండ్రి లండనునుండి వచ్చుచున్న వర్తమానము తెల్పుఁడుచేయుట.
2. వారు ప్రాచీన నవీననాగరకత్వములఁగూర్చి విమర్శించుట.
3. వేంకటేశము ప్రవేశించి శేషమ్మ నవలకుఁబంపి సుందరమ్మకుఁ దన మనోరథ మెఱింగించుట.


## తృతీయాంకము.


1. దూషకవిదూషకులు రామదాసు స్మృతికై కాఁబడినసభలో విశేషములు వెల్లడించుట.
2. శ్రీనివాసరావుపంతుల యింటిలో విదేశములకుఁబోయి వచ్చిన తిమ్మాజిపంతులఁగూర్చి సభ జరుగుట. [చెలరేగుట.
3. బ్రహ్మమత నిరసనముచేసిన సభ్యులపై ముకుందమోహనాదులు


## చతుర్థాంకము.


1. తనయవస్థకువగచుచున్న జోగమ్మను నాపెతల్లిసీతమ్మ యోదార్చుట.
2. శేషమ్మప్రవేశించి జోగమ్మకు దుఃఖోపశమనము చేయుట.
3. సుందరమ్మప్రవేశించి సీతమ్మ లోనికిఁబోయినసమయము కనిపెట్టి జోగమ్మను బునరుద్వాహముకమ్మని బోధించి బలవంతపెట్టుట.

## పంచమాంకము.

1. వేంకటేశము సుందరమ్మను దన వలలో వేసికొనుట.
2. శాస్త్రిసోమయాజులతో గలసి పండితులు కలియుగధర్మములు నిరూపించి నిరసించుట. [శాహ్వానపత్రిక లందిచ్చుట.
3. శాస్త్రపండితులసముఖమునకు ముకుందవేంకటేశములు వచ్చి వారి

## షష్ఠాంకము.

1. తిమ్మాజిరావుపంతులు తమయింటిలో సభగావించి తమ్ము మరల సంఘములో గలుపుకొనవలసినదని యర్థించుట. [యంగీకరించుట.
2. సభ్యులు విదేశగమనమును బాలవితంతువివాహము మున్నగునవి
3. రఘునాథరావు సంస్కారవిధానము చర్చించి పరిష్కరించుట.

## సప్తమాంకము.

1. దూషకవిదూషకులు సుందరమ్మ వేంకటేశముల పలాయనముగూర్చి ప్రసంగించుట.
2. వేంకటేశముపై నభియోగము తెచ్చుటనుగూర్చి సుబ్బరాయ నరసింగరాయలు రఘునాథరావుతో ముచ్చటించుట.
3. జోగమ్మను మార్మనువుచేసికొనవలసినదని తండ్రి కొడుకులు బోధించి విఫలప్రయత్నులగుట. [ప్రశంసించుట.
4. బ్రహ్మచర్యవ్రతము నవలంబించినజోగమ్మను దీక్షితపండితులు
5. పండితులు స్వాములవారి పత్రిక చదివి తదనుగుణ్యముగా వర్తింపవలసినదని తిమ్మాజి ముఖ్యుల హెచ్చరించుట.

# ఇందు వచ్చు పాత్రలు.

| పురుషులు. | శాఖ. | వృత్తి. |
| --- | --- | --- |
| 1. రఘునాథరావు | నియోగి | ప్లీడరు రిఫార్మరు. |
| 2. మోహనుఁడు | 1 పుత్రుఁడు | విద్యార్థి పక్కారిఫార్మరు. |
| 3. తిమ్మాజిరావు | వేపారి | మహాల్కుదారు రిఫార్మరు. |
| 4. నరసింగరావు | 3 మఱఁది | కచేరిగుమాస్తాపక్కారిఫార్మరు |
| 5. శ్రీనివాసరావు | 3 వియ్యంకుఁడు | పించన్ డిప్యూటికలెక్టరు. |
| 6. ముకుందము | 3 కుమారుఁడు | విద్యార్థి పక్కారిఫార్మరు. |
| 7. వేంకటేశము | కాసలనాటి | ఉపాధ్యాయుఁడు డిటో. |
| 8. సుబ్బారాయఁడు | వేగినాటి | గుమాస్తా. డిటో. |
| 9. జనార్దనపండితులు | తెలగాణ్యము | పండితులు. |
| 10. జానకిరామశాస్త్రి | మురికినాటి | శాస్త్రి. |
| 11. శంకరదీక్షితులు | వెలనాటి | సోమయాజి. |
| 12. సోమనాథము | 10 అన్నకుమారుఁడు | సంస్కృతవిద్యార్థి. |
| 13. దౌవారికుఁడు | శూద్రుఁడు | 1 నౌకరు. |
| 14. దూషకుఁడు | ,, | ,, |
| 15. విదూషకుఁడు | ,, | ,, |
| **స్త్రీలు.** | | |
| 16. సీతమ్మ | 1 భార్య | పూర్వాచారప్రియ. |
| 17. జోగమ్మ | 1 × 16 కూఁతురు | డిటో క్షతయోని. |
| 18. వెంకుబాయమ్మ | 3 భార్య | నవీనాచారప్రియ. |
| 19. సుందరి | 3 × 18 కూఁతురు | డిటో అక్షతయోని. |
| 20. శేషమ్మ | 12 చెల్లెలు | 17 స్నేహితురాలు. |

☞ వేంకటేశమునకు మోహనుండను పేరుమార్చి నాటకు లాడుపక్షమున బాగుండును.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

కల్యాణగుణాకరం శుభకరం శేషాహితల్పస్థితం
నానాజాండసముద్భవస్థితిలయవ్యాపారలోలాత్మకం
బ్రహ్మేశానముఖామరార్చితపదం వేదాంతవేద్యం హరిం
వందే పాలితసాధువైష్ణవగణం నారాయణం సంతతం.

మ॥ మనుమార్గంబు నతిక్రమించి గురుబ్రహ్మద్వేషమున్ బూని స
జ్జనసంతాపకరై కకృత్యములు ని ♦ చ్చల్ పెక్కుగావించుదు
ర్జనులన్ గీటడఁగించి ధర్మములు సం ♦ స్థాపించి లోకంబులన్
మనుపన్ జాలెడి దేవదేవుఁడు జగ ♦ న్నాథుండు మిమ్మేలుతన్.

(నాంద్యంతమున)

సూత్ర—అతిప్రసంగ మేల?

గీ॥ జాతినీతులు విడువక ♦ సాధువృత్తి
బరులద్రవ్యంబు సుంత చే ♦ పట్టనొల్ల
కాత్మవిజ్ఞానకలితులై ♦ యలరు నట్టి
యార్యధర్మానురక్తుల ♦ కంజలి యిదె.

(అని కేలుమోడ్చును)

సూత్ర—(తెరవంకఁజూచి) బావా! తీరుబడిచేసికొని యొకమా టిటు రమ్ము.

[పారిపార్శ్వకుఁడు ప్రవేశించును]

పారి—ఏమిది వేషము?

సూత్ర—ఇదిగోఁ జూచితివా! స్వధర్మరక్తులు స్వదేశభక్తులు నగునీసభ్యులసమావేశము. మనము నేఁడొక్క ధర్మప్రబోధకంబగు నాటకంబు ప్రదర్శించి యీసభాసదులచిత్తములు పల్లవింపఁ జేయవలయు. ఇందులకు నీసాయం బపేక్షించుచున్నాను.

పారి—చిత్తము. అట్లే జరగింతము. సర్వజనరంజకంబగునాటకం బాడుట నామతము. అదెట్టిదంటివేని వినుము. ఇదివఱకుఁ దఱచుగా నాడుచుఁ బ్రజకు విసుఁగు బుట్టించిన పురాణగాథలు కట్టిపెట్టి ప్రస్తుతదేశకాలపాత్రోచితంబును లౌకికధర్మప్రబోధకంబును నగు నవీననాటకం బొండు స్వీకరించి మనకౌశలంబు ప్రకటింతము.

సూత్ర—మంచిది నీయభిప్రాయము నాదానితో నేకీభవించినది. నేఁడీధర్మములనే దేశసేవకులు బోధించుచు రాజాంగసంస్కారమును సంఘసంస్కారమును నత్యంతశ్రద్ధాళువులై సల్పుచున్నారు.

మ॥ ధరలోఁ గొందఱు దేశభక్తతిలకుల్ ♦ తర్కింప రాజాంగసం
స్కరణంబే కడుముఖ్య మండ్రు మఱి యా ♦ స్తన్ సంఘసంస్కారమే
పారి నావశ్యకమండ్రు కొందఱిటులున్ ♦ ముమ్మాటికీ రెండుసం
స్కరణంబుల్ మనదేశవృద్ధికిని ము ♦ ఖ్యంబంచు నూహించెదన్.

కాని,

చ॥ సరిగఁ బ్రభుత్వపద్ధతులు ♦ సంస్కరణం బొనరించుఫక్కి పె
క్కురకును దెల్లమయ్యె నొక ♦ కొందఱికే విశదంబు సంఘసం
స్కరణము సర్వసమ్మతము♦గాఁ బ్రచరించెడిమార్గ మాట నె
ల్లరకును దెల్పరాదె సర ♦ ళంబుగ దాని విధాన మిత్తఱిన్.

పారి—నీవుచెప్పినది యథార్థమే. కాని మతధర్మముల బోధించుపరిబో ధచందో్రదయాదులకుఁబలె సంఘసంస్కారపద్ధతుల నాదేశిం చునాటకంబు లున్నవా? ఇట్టివేయున్నచోఁ గుదృష్టుల బోధలవ లనఁ జెడుచున్న మూఢలోకంబునకు మేలొడఁగూర్చియుందు ముకదా!

ఉ॥ చెంతకుఁదీసి బుద్ధి వివ ♦ సింపనిబాలుర ముందబుద్ధులన్
మంతన మాడియాడి తమ ♦ మార్గములోనికి దించి ముంచి వి
భ్రాంతిని వారి నిట్లిహప ♦ రంబులకు న్వాలిఁజేయుచున్నవా
రెంతయు నేఁడు కొందఱు కు ♦ దృష్టులు సంస్కరణంబువేరిటన్.

సూత్ర—ఇంతటితోఁ దమప్రయోజకత్వము సరివుచ్చక

ఉ॥ ఐహికమోక్షభాగ్యముల ♦ కారయఁ గారణమైన యార్యవై
వాహికపద్ధతుల్ గెడపి ♦ పశ్చిమఖండమునందు సాగు ను
ద్వాహపుచట్టముల్ నెరుప ♦ వారిరి యత్నము సల్పుచున్నవా
రూహకలంగఁగొందఱు మ ♦ హోద్యమధుర్యులు క్షిప్రకారులై.

పారి—ఔను. నీచెప్పినట్లు లీనడుమ బాసుచట్టమొక్కటి యాచరణలో నికిఁ దెప్పింపఁ గొందఱు విశ్వప్రయత్నము చేసినారుకదా? అ దేమయినది?

సూత్ర—ఆచట్టమును దొరతనమువారు నిరాకరించినారు. హేతువే మో యెఱుంగుదువా?

పారి—మదనమోహనమాలవ్యాదిశిష్టలోకనిరసనంబే యాచట్టము ని రాకరణంబునకుఁ గారణంబై యుండనోపు.

సూత్ర—ఔను. నీవూహించినది వాస్తవమే. పూర్వమేమోకాని ప్రస్తుతము ప్రభుత్వమువారు పదిమందిప్రజల కయిష్టమైనపద్ధతి నంగీకరింపఁజూడరు. దానికేమికాని యిప్పటికప్పుడె కాలవిలంబ మైనది. నేఁ డాడఁబోవునాటక మింతకుముందే మననటులకు న

ఱింగించి సిద్ధముగానుండవలసినదని హెచ్చరించివచ్చినాఁడను.
నీవునుబోయి త్వరపెట్టి వారిని గ్రమగతిఁ బ్రవేశపెట్టుము.

చ॥ కృతియొకపాటిదైనఁ దగు ♦ రీతిని నాటకు లాడుచో జన
స్తుతమగు మంచిదయ్యెఁ గృతి ♦ జొప్పడనాడకయున్న విద్వదం
చితమగుఁగాని పేర్వడదు ♦ శీర్షగతంబయి హీనరత్న ము
న్నతిగని గ్రాలునట్లు చర♦ణస్థితమై ఘనరత్న మొప్పునే.

పారి—బావా! నీచెప్పునది యథార్థమే. నాటకము జయప్రదముగా సాగించెడిభారము నాయది. తత్కృతికర్త యెవరో ముందుగా నెఱుంగఁ గోరుచున్నాను.

సూత్రి—

మ॥ హరితాభిఖ్యపవిత్రగోత్రుఁడు విశి♦ష్టాద్వైతి విప్రుండు శ్రీ
హరిభక్తుండలగాదెరంగయకుఁ బు♦ణ్యాచార సుబ్బాంబకున్
వరపుత్రుండయి వాసికెక్కిన జగ♦న్నాథుండె యీగ్రంథమున్
విరచించెన్ ద్విజసంఘవృద్ధికొఱకై ♦ విజ్ఞుల్ ప్రశంసింపఁగన్.

పారి—తే॥ అతఁడుగాదె ముకుందమా♦లాదికృతుల
దెనుఁగు జేసి యామీఁదట ♦ ధీరు లలర
నల ప్రభావతీచిత్రకా♦వ్యాదు లోలి
బ్రహ్మపురినుండి నిర్మించి ♦ ప్రథితిఁగాంచె.

ఆర్యధర్మప్రవర్తకుఁడగు నీకవికుంజరునాటకంబు శిష్టజనరంజకముగానుంటకు సంకోచింపను. కాని—

సూత్రి—సరే నీయభిప్రాయము బోధపడినది. యద్విధమగు సంకోచంబులు నీమదిని జొరనియ్యవలసినయవసరము లేదు. అది యేమనియందువేని

తే॥ సంఘసంస్కార విషయమైక ♦ చర్చ సరిగ
సలుపఁబడుటను జేసి సం♦స్కారదర్ప
ణాఖ్య వఱలు నీనాటక ♦ మార్యులకును
దృప్తికరముగనుండు సం♦దియము లేదు.

కాని

క॥ లోకహితము చేయుదు మనా
సాకున జరియించు కుటిల ♦ సంస్కారుల ప
ల్కోకలు పాత్రలముఖమున
నీకృతి ఖండించెదు జగ♦దిద్ధముగాఁగ౯.

[తెరలో]

శా॥ ఓరీ యెవ్వఁడవీవు? ఛాందసుఁడవై ♦ యున్మత్తతన్ సంఘసం
స్కారోద్యోగులమైన మమ్ము మఱి మా ♦ చర్యల్ వితర్కించి ధి
క్కారంబుం బొనరించుచుంటి విసి నీ♦గర్వంబు పోకార్చి నీ
నోరున్ మూయఁగఁజేయుదు౯ మము వృథా ♦ నోనాడినన్ సైతుమే.

సూత్ర—హిందువులను విగతాయుధపాణులఁ జేసినందులకు హూణులను గొందఱు నిందింతురుగాని తనపెరయను భేద మెఱుంగని మనభారతుల కిట్టిప్రతిబంధక మే లేనిచోఁ జీటికిమాటికి నొండొరులు పొడిచికొనుచు మడియుచుంద్రుగదా? (అని భయసంభ్రమములతో) ఓహో నాఁ కెవ్వఁడో యిచ్చటికే వచ్చుచున్నాఁడు. ఇంక మన మిచ్చట నొక్కక్షణం బాగినచో నాధూర్తుఁడు తన చేతిబెత్తముతోఁ జావమోఁదును.

(అని పలాయనమగుదురు)

ఇది ప్రస్తావన.

[అంత సుబ్బారాయఁడు పైపద్యమునే చదువుచు వేంకటేశ
ముతోఁ బ్రవేశించును]

సుబ్బ—(కలయంజూచి) ఓరీవాచాటా ! ఎందుబోతివిరా ? మూలనున్న
ముసలమ్మలమాటలం బాటిచేసి మాసంస్కారోద్యోగమునకు
భంగముగల్పించువారిని మేము చూచిచూచి సైఁచఁగలమా?

వేంక—మిత్రమా ! ఏల యిట్లు లాగ్రహించుచున్నావు ? ఆశైలూషుం
డన్నది యాలకింపుము. " కుటిలసంస్కారుల పాఠోక్తులు "
అనుటచేత నది మన కెట్లువర్తించును?

సుబ్బ—ఓయీ ! నీకేమి తెలియును ? వాఁడు మనల నుద్దేశించియే య
ట్లు పల్కియుంట నిశ్చయము. పూర్వాచారపరాయణు లెల్లరు
ను మనల నవనాగరికులనియు, కుటిలసంస్కారులనియుఁ బేర్కొ
నుచుంట యెఱుంగవా? అందుచేతనే నా కింతకోపమువచ్చినది.

వేంక—ఆపిచ్చికూఁతలకు నీవింత కినియవలెనా ?

సుబ్బ—నేనుగాఁబట్టి సరిపోయినది. కాని మన ధరణీప్రెగ్గడ రామ
దాసే విన్నచో నావాగుఁబోతును వెంటపెట్టి చెంపపెట్లు—

వేంక—అయ్యో ! ఇంకెక్కడిరామదాసు నీవు వినలేదా ?

సుబ్బ—హా ! రామదాసున కేమయినది. చనిపోలేదుకద ?

వేంక—మొన్ననే చెన్నపురిలోఁ గల్లరావలనఁ గాలధర్మమొందినట్లు
నిన్ననే తంతివార్త వచ్చినది. పాపము రఘునాథరావుగారికి
గొప్పయాపత్తు సంభవించినది.

సుబ్బ—ఆపత్తన్న యాపత్తా! ఆయనకేకాదు మనసంఘసంస్కార మం
తటికిని నష్టి తటస్థించినది. హా! రామదాసా! నమ్మునెడఁబాసి
తరలుటకు నీమన సెట్లొప్పినది? నీవంటి పాణమిత్రుఁ డింక
మాకు లభించునే? ఈదిన మేమిపాడుదినము.

శా॥ కట్టా! యెంతటిఘోరవార్తను వినంగా నయ్యె నాడెంద మి

ట్టిట్టయ్యోఁ దలిదండ్రులఁ జెలుల నీ ♦ యిల్లాలిఁ జుట్టాలనున్
నట్టేటన్ దిగనాడిపోఁదగునె? య♦న్నా! రామదాసాఖ్య! నిన్
బట్టన్ వచ్చె నకాలమృత్యువునకున్ ♦ వశ్యుండ వైతే సఖా!

వేంక—ఈమనసాదలన్నియు నొకపెట్టు రఘునాథరావుపుత్త్రిక జోగమాంబసంగతి యొకపెట్టు. అక్కటా! అది సరిగా నాల్గేండ్లుకాఁపురము చేసినట్టు కనుబడదు. ఏమిచెప్పుదు మాతరుణి యావత్కాలము వైధవ్య మనుభవింపవలసినదా!

సుబ్బ—ఇప్పటిలో ననవలసినది కాదుకాని మీతరుణియైనప్పుడు జోగమ్మకు వైధవ్యకర్మమేమి?

వేంక—ఓహో! ఆతరుణియనుటకు మాఱు సంధికలిపి యుచ్చరించితినని మీరా యిట్లు గేలి చేయుచున్నావు. ఇప్పటిలోనా మన మిట్టిమాట లాడుకొనుట? గోడలకుఁ జెవులున్న వందురుగదా! ఈమాట లెవ్వరైనను విన్న బాగుండదు. రఘునాథరావుగారిమనస్సంకల్ప మెట్లుండునో.

సుబ్బ—నీకిష్టమున్నదో లేదో చెప్పుము.

వేంక—నాకిష్టమున్న సరియా? మీలాగున నాకేమి యుద్యోగమున్నదా? యుపాధియున్నదా? జోగమ్మను గట్టిపెట్టుకొంటకు మీబోటివా రుద్దేశించిన సులువుగా నది సిద్ధించును.

సుబ్బ—నామాటకేమిలే. సుందరమ్మను జేసికొనవలసినదని నన్ను నరసింగరాయఁడు మొగమోటము పెట్టుచున్నాఁడు. తిమ్మాజిరావుపంతులుగారు సీమనుండి రానిదే యేసంగతి తేలదు.

వేంక—తేలకుంట కేమున్నది? ఇష్టమున్నపక్షమున నీకు సుందరమ్మ నిచ్చుటకు నెట్టియాతంక ముండఁగూడదు. ఇంతకు నది తప్పిపోయిన జోగమ్మను జేసికొనవచ్చును.

సుబ్బ—సరే నామాట వెనుకనుండి చూచుకొనవచ్చును. ఒకమాఱును

ఔండ్లీకానిబ్రాఁడవు కాఁబట్టి నీవివిషయమై విచారించుచున్నాను. జో గమ్మ కులయోనిజుని చెప్పి నీవు సంకోచించుచున్నావాయేమి ?

వేంక—నాకెవరైనను సరే? రఘునాధరావుగారియభిప్రాయ మెట్లున్న దో? అతఁ డొకపెద్దప్లీడరుకదా?

సుబ్బ—పెద్దప్లీడరనగా నీయభిప్రాయ మేమి? అతండు వెనుకదీయు నన్నియా?

వేంక—విచిత్రపురప్పుప్లీడర్లయట్టహాస మెఱుంగవా? వారికంటె మన వకీలుగా రేమియెక్కువ?

ఉ॥ ఆరయవేశ్యవోలెను ధ ♦ నార్జనమే తమ వృత్తిగాఁగ నీ
ధారుణి నట్టిఘోరములు ♦ తద్దయుసల్పుచు న్యాయవాదుల
న్పేరున లోకవంచనము ♦ పెచ్చుగఁజేయు వకీళ్లు సంఘసం
స్కారముపట్లఁజూడ ఋజు ♦ మార్గము పూని మెలంగనేర్తురే.

ఇట్టివకీళ్ళకు నొకయూఁత గుఱి యుండునా?

సుబ్బ—అట్లనుట నియతిగాదు. స్వేచ్ఛాపరిహితమగు సర్కారుద్యోగము లకంటె నిప్పటిలో నాలాయరువృత్తియే వేమమంగుల మిన్నయని నాయెన్నిక. అది యెట్లందువేని.

సీ॥ ఏవృత్తిగలవారి ♦ కెన్నంగ వీలౌనొ
వందలువేలుకొ ♦ లంది గూర్ప

నేవృత్తిగలవారి ♦ కెన్నంగ వీలౌనొ
బిరుదుహోదాల్గాని ♦ పెంపుఁజెంద

నేవృత్తిగలవారి ♦ కెన్నంగ వీలౌనొ
సంఘదోషంబులు ♦ చక్కఁబెట్ట

నేవృత్తిగలవారి ♦ కెన్నంగ వీలౌనొ
రాజాంగపద్ధతు ♦ లోజమార్ప

తే॥ నట్టిఘనవృత్తిఁ జేపట్టి ♦ యతిశయిల్లు
ప్లీడరుల నిట్లు నిందింపఁ ♦ బాడికాదు

వారివలన నీమాత్రసం ♦ స్కారమైన
సాగుచున్నదియని నమ్ము ♦ స్వాంతమందు.

పంతులుగారు కొలఁదిదినములలోనె రానైయున్నారు. ఈలోగా సుందరమ్మను వీలైన నాపెదతల్లినిగూడఁ గదిలించిచూడుము. శాఖాంతరుల కిచ్చుటకు నిష్టముండునో లేదో? నాకు నీవు స్నేహితుఁడవనియు సుందరమ్మ కుపాధ్యాయుఁడవనియు నెంచి నిన్నీపనికిఁ బుత్తెంచుచున్నాను. నీవన్యథా చింతింపకుమా?

వేంక—మిత్రుఁడవగు నీకార్యము నాకార్యముగాఁ జూచుకొని నిర్వర్తింతునని నెమ్మది నమ్ముము. ఈమాత్రముదాని కింత చెప్పవలెనా? విధవావివాహ విషయములో శాఖాంతరప్రతిబంధ మేలయుండును? ఒకవేళ నాఁడువారికున్నను లండనునుండి వేంచేసెడి పంతులుగా రిట్టిపట్టుదలలు పెట్టుకొనరుగదా? ఇంతకు నరసింగరాయఁడు నీయభిమానస్థుఁడు వానిమాటప్రకారము వానియక్క వెంకుబాయమ్మ వినుకొనవచ్చును.

సుబ్బ—సరే యేదెట్లున్నను నీవుకూడఁ గొంతసహాకారివి కాఁగలవని నమ్ముచున్నాను.

వేంక—అట్లేకానిమ్ము. అన్నట్టు రఘునాథరావుగారిని బరామర్శించుట మనకు విధాయకము సుమా?

సుబ్బ—సరే రేవు దీరుబడిచేసికొని నరసింగరాయని వెంటఁబెట్టుకొని పోవుదము. ప్రస్తుతము ముందుగాఁ బౌరసభాకార్యదర్శిని గలసికొని రామదాసు జ్ఞాపకార్థమయి యొకయాదివారమున సభ జరగింపవలసినదని చెప్పి యొప్పింపవలసియున్నది. కాఁబట్టి రమ్ము కార్యదర్శిని జూచిపోదము.

(అని కేలువట్టుకొని సుబ్బారాయఁడు వేంకటేశముతో నిష్క్రమించును)

ఇది విష్కంభము.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

## ప్రథమాంకము.

### రఘునాథరావుగారిగృహము

[రఘునాథరావు తనకుమారుఁడు మోహనునితోఁ గలసి పుత్రికజోగమాంబావిషయము చింతించుట.]

రఘు——

శా॥ అయ్యో! జోగమతల్లి కెట్టిగతిసం ♦ ప్రాప్తించెనో చూచితే
బియ్యే నెగ్గినవాఁడటంచును మహా ♦ విఖ్యాతుఁడౌనంచు నే
వేయ్యార్లిచ్చియు రామదాసునకు ఠీ ♦ విన్ బెండ్లిగావించితిన్
దయ్యం బింతనె యింతచేయుననిలోఁ ♦ దర్కింపనైతిన్ సుతా.

ఉ॥ మొన్నగదా! వివాహవిధి ♦ ముద్దులుముచ్చటలెల్లఁ జెల్లె హా!
నిన్నగదన్న! కాఁపురము ♦ నెట్టనఁ జేయఁగఁబోయె నింతలోఁ
గన్నెకు నిట్టిచేటు కలు ♦ గం దగునే విధిచెయ్దు లేకికిన్
మున్నుగఁ గన్గొనందరమె? ♦ ముంచెను శోకపయోధి నెల్లరన్.

హా! రామదాసా! మాపైఁ గిట్టక యీతంతివార్త సృష్టికాఁబడ లేదుకదా?

మోహ——ఇసిరో! ఇదేటిభ్రాంతి? ఈదిన ముత్తరముకూడ వచ్చినదే!

రఘు——మొన్నఁ జెన్నపట్నమునకుఁ బ్రయాణమగుచు నాతో నెన్ని సంగతులు ప్రసంగించితివిరా నాయనా! అప్పటిలోఁ గనుబడు

నీమూర్తి యిప్పుడు నాకన్నులయెదుటఁ బొడఁగట్టుచున్నది. కట కటా! ఆబియ్యల్చదవునకుఁ బోకున్న బ్రతికియుందువేమో.

సీ॥ నీచేతిమీఁదుగా ♦ నే చాఁదలంచిన
యతివృద్ధు దండ్రి దుః ♦ ఖాబ్ధిఁ దోఁచి
నీయన్నచావు కే ♦ నెటిసగంబయి కృశిం
చినతల్లికడుపులోఁ ♦ జిచ్చువెట్టి
నీవియోగాస్థికి ♦ నిల్వరింపఁగలేని
భార్యను జింతల ♦ పాలొనర్చి
నీకాఁపురముఁజూచి ♦ నింతుముఁగంబందు
బంధులనందఱఁ ♦ గుందఁజేసి

తే॥ వెండి నిత్యము నీయభి ♦ వృద్ధిఁ గోరు
సఖులనెల్లర విడనాడి ♦ స్వర్గపురికి
నింత లేఁబ్రాయమందున ♦ యేగవలెనె?
. హృదయ కాఠిన్య మూనితి ♦ వేల తండ్రి.

మోహనా! ఉఱుమనిపిడుఁగువలె హఠాత్తుగా మన కెట్టిముప్పు సంభవించినది! నిన్ననుజూచినవాఁడు నేఁడు మాయమయ్యెను గదా! అన్నా నే నేమిచేయుదు!

సీ॥ ఏమోముతోఁజూతు ♦ నింక వియ్యంకుని
నట్టియుదారుఁ డెం ♦ దైనఁ గలఁడె?
ఏమనియోదార్తు ♦ నింక మీతల్లిని
బుట్టినయొకపుత్రి ♦ మూలఁబడఁగ?
ఏమిచూచుక మను ♦ నింక మీచెల్లెలు
కలిగినయొకకందుఁ ♦ బొలిసెనుగద?
ఏమాడ్కి మెలఁగుదు ♦ నింక నల్వురిలోనఁ
దలయెత్తుకొనుచు నే ♦ తొలుతటిగతి?

తే॥ ఇంతమందికిఁ దీరని ♦ వంతఁ దెచ్చి
చూచుకొనెఁ దాను తనదారి ♦ నుంకుదొరఁగి
రామదా సెట్టిపరమని♦ర్దయుఁడో కాని
యిట్లు వంచించునంచు నే ♦ నెంచనైతి.

ఉ॥ ఇంతకు నేరి మూఁకినను ♦ నేమిప్రయోజనమార! చూడ జ
న్మాంతరమందుఁ జేసిన మ♦హాత్తరపాపముపండి యీగతిన్
జింతలపాలుసేసె విధు♦శేఖరముఖ్యులనైనఁగట్టు దు
ర్దాంతపుకాలకర్మము ల ♦ దాఁటతరంబె యదెట్టివారికిన్.

మోహ——తే॥ తమకుఁబొరసెడు వివిధ క♦ష్టముల కెల్లఁ
కాలకర్మమ్ములే చూడఁ ♦ గారణముగ
భ్రమసి మనవారు సంకట♦పడుచు నుండ్రి
తమ తెలివితక్కువని యెందుఁ ♦ దలఁప రకట.

బాబయ్యా! మీరేల యిట్లుపూర్వాచారవిధేయులవలెఁ బొరింబొరి దురపిల్లుచున్నారు? దైవవశంబునవచ్చిన యీవిపత్తునకు నోడక మనము ప్రతిక్రియ యాలోచించి నిర్వర్తించెదమేని యీ కాలకర్మము మనల నడ్డుకొనునా యేమి? ధైర్యలక్ష్మిని బరిత్యజింపకుఁడు.

రఘు——

మ॥ అకటా! యాదిము లెంత నిర్దయులో! బా♦ల్యావస్థలోనున్న కాం
తకునైనన్ విధియించినారు పునరు♦ద్వాహం బశాస్త్రీయమం
చొకవేళన్ మనబోటు లొప్పక తదు♦ద్యోగంబు చేపట్టినన్
వికటప్రజ్ఞ బహిష్కరింతురి మనలన్ ♦ వృద్ధుల్ మహాక్రుద్ధులై.

మోహ——ఆదిములుకారు మాధ్యమికులే యీనిర్బంధము తెచ్చిపెట్టి మనకొంపమాపినారు.

రఘు——సీ॥ పట్టెమంచముమీఁదఁ ♦ బవళించు సుకుమారి
బండనేల నెటు ప♦రుండఁగలదు?
ముప్పొద్దులను దగ ♦ భుజియించుపూఁబోఁణి
యొంటిపూఁటతిని యె♦ట్లుండఁగలదు?
శుభకార్యములవేళ ♦ జొబ్బిళ్ళునెయ్యారి
యొకమూల నొదిఁగి యె♦ట్లుండఁగలదు?
సంజమూఁస్త్రీబులు ♦ సమకూర్చుకొనుకాంత
యోఁగినిగతి నెట్టు ♦ లుండఁగలదు?
తే॥ పెలుచ నవ్వుచుఁ దిరుగుచుఁ ♦ బ్రియునివద్దఁ
గాఁపురముచేసి సుఖపడు ♦ కాలమందు
నయ్యొ! యెల్లకష్టాల కి ♦ ల్లయినయట్టి
విధవయై యెట్లు? జోగమ్మ ♦ వేగఁగలదు.

క॥ తనయీడుజోడువారును
దనకంటెను బెద్దవారుఁ ♦ దగఁ గాఁపురముం
బొనరించుచుండ జోగమ
కనుగొనఁ దలచెడ్డదగుచుఁ ♦ గాఁగుటఁ దగునే.

తే॥ కడుపునిండుగఁ దిండియుఁ ♦ గంటినిండ
నిద్దురయు లేక నిచ్చలు ♦ నింగి పనుల
వెండి యుపవాదముల మ్రగ్గు♦చుండు ముండ
మనువుకంటె స్త్రీకి సహగ♦మనమె మేలు.

మోహ——ఓహో? మీరే యిట్లు యంగలార్చినచో నింక మన యూఁకు వారిమాట చెప్పవలెనా? దిగంతవిశ్రాంతకీర్తులరగు రాయబహద్దూరు వీరేశలింగముగారిమూలమున నిప్పుడిప్పుడు మనయాంధ్రదేశములో స్త్రీపునర్వివాహములు నిరాతంకముగా సాగు

చున్నవికదా! కావున మనజోగమ్మకుఁ దగినవరు నొక్కరుని గ
ట్టిపెట్టుదము. ఈమాత్రపుఁబనికి మీ రింతచింతింపవలెనా?

రఘు—నాయనా! నీచెప్పినది నామనసులో లేకపోలేదు. కాని క్షత
యోనివివాహములు నాకంతగా సమ్మతములుకావు. లోఁగడ
నొకటిరెండు సభలలో నాయీయభిప్రాయము వ్యక్తపఱచినాను.

మోహ—క॥ పురుషుల కెందుం బలుమఱు
పరిణయములు చేసికొంట ♦ భవ్యం బయ్యెన్
దరుణులకు మాత్ర మార్మను
వరయఁగ మరి పనికిరాదె? ♦ యక్కట చెప్పుఁడీ.

క॥ ఇంతకు మన జోగమ్మకు
సంతానముగోఱఁ దటుండ ♦ సంసారమునం
దంతగ విరక్తిఁజెందని
కాంత పదాఱేఁడులైనఁ ♦ గలవో లేవో.

రఘు—మనపిల్ల మనకుఁగదా ముద్దు. లోకులు వెలిపెట్టిన నేమిచేయఁ
గలము?

మోహ—కం॥ మనలను వెలిపెట్టుదురని
మనమున దిగు లొంది జోగ♦మకు నెమ్మది మా
ర్మనువొనరింపక యుండిన
మనలను నిరసింపకుండ్రె ♦ మహి సంస్కర్తల్.

క॥ కలవారికి వెలిపెట్టం
గలవా రొకరున్నవారె? ♦ కన్గొనఁ బీర
స్థులుసైతము సంచియిడిన
వెలిఁదీయుచుఁ గల్పు♦కొంద్రు విశ్రుతఫక్కిన్.

తే॥ అర్థియునుంగాక ధన మింతో ♦ యంత గల్గి
నట్టిమనబోంట్లు వెనుకకు ♦ నంజవేసి

యిత్తఱిని గూరుచుండిన ♦ నింకమీఁదఁ
బెద్దచేయుదు రెవ్వరు ? ♦ విధవపెండ్లి.

క॥ చెప్పట కందఱుపెద్దలె
చెప్పినగతి నొక్కరైనఁ ♦ జేయ రటంచున్
జెప్పుచు మనలను సభలం
దిప్పటినాగరికులెల్ల ♦ నెత్తిపొడువరే.

రఘు—తే॥ నీవు చెప్పినదెల్లయు ♦ నిక్కువంబె
కాని మీయమ్మ యొప్ప ది♦ద్దాని కాపె
మనసుతిప్పట కెంతయు ♦ మనకుఁ దరము
కాదు విధవపెండ్లియటన్న ♦ కటకటపడు.

తే॥ అమ్మమాటయు మనముస♦లమ్మమాట
పాటిచేసితిమేని యే♦పాటికార్య
మైనఁ జేయఁగలమె ? విద్య♦లేనిగోల
లెట్లు తోడ్పడఁగల్గుదు♦రిట్టిపనుల ?

అయినను మనము సావధానముగా నరసింగరాయాదులతో నిందుఁగూర్చి విచారింతము. ఎవ్వరో వచ్చుచున్నట్లున్నది. (అని తెరవంకఁ జూచును.)

[నరసింగరాయఁడు సుబ్బారాయఁడు వేంకటేశము ప్రవేశింతురు]

మోహ—(వారిని జేసైగచేసి యాసీనులనుగాఁజేయును)

నర—సీ॥ అక్కటా ! తమకెంత ♦ యాపద ఘటియిల్లె
నిట్టిది రానౌనె ? ♦ యేరికైన

సుబ్బ—వీరికేకాదు సం♦స్కారప్రియులగు నె
ల్లరకు నిది కడు దు♦ర్భరముచూపె

వేంక—మనకెల్ల నొకపెట్టు ♦ మానిని జోగమ్మ
కొకపెట్టు పాప మె♦ట్లుండఁగలదో

రఘు—అధికపాపాత్ముల ♦ మైన మాబోంట్లకు
మంచి రమ్మన్న సం♦ప్రాప్త మగునె?

మోహ—తే॥ కంటిరే! మీరు మాతండ్రి♦గారిదైన్య
మింతకంటె మాతల్లి య♦త్యంతఖేద
మందుచున్నది యదిగాంచి ♦ యడలిపోవు
చున్న దెందు మాచెలియలు ♦ ఖిన్నయౌచు.

నర—కం॥ మచ్చిక విడలే కిత్తఱి
హెచ్చుగ మనమెంత కాల ♦ మిట్లువగచినన్
జచ్చిన వాఁ డొగి బ్రతికియు
వచ్చునె? లాభంబుగలదె? ♦ పండితవర్యా.

సుబ్బ—తే॥ ఆర్య! రఘునాథవర్య మీ♦యంతవారె
వృథగఁ జింతించుచో లాభ♦మేమి చెపుఁడి?
జరగినదియెల్ల జరగెను ♦ జరగవలసి
నట్టి కర్జంబునకు మీర ♦ లరయవలదె?

వేంక—తే॥ ఇట్టితఱిని జోగమగూర్చి ♦ యేమియంట
కక్కటా మాకు నోరాడ ♦ దబలవయసు
బట్టి యక్షతయోని నా♦వచ్చుఁ బాప
మింత చిన్నతనముననె ♦ యెన్ని జరగె.

నర—తే॥ ముందునకుఁ జూచుకొనవచ్చు ♦ ముగుదమాట
ప్రస్తుతము రామదాసు జ్ఞా♦పకనిమిత్త
మేమియైనఁ జేయుట యొప్పు ♦ నిందుల కిది
వఱకె యేర్పాటు లన్నియు ♦ జరగెఁజుండి.

ఉ॥ కావున మీరు మామనవి • గైకొని కాదన కెట్టులేనియున్
రావలె నాఁటివేళకుఁ బ•రాకును జెందక మీకుటుంబమున్
దేవలెఁ దప్పకుండ మహ•నీయులు మీరలు రాకయున్న మా
కేవగఁ దృప్తి పొందదు సుఁ•డీ యిఁక మాటలు వేయు నేటికిన్.

రఘు—ఇట్టిసభలు గావించుట నామతంబుకాదు. అదేమంటివేని

ఉ॥ పాతిక యేండ్లులేని పసి•బాలకుఁ డల్లఁడు రామదాసు వి
ఖ్యాతచరిత్రుఁడంచు మన • మాతనిగూరిచి యేమిచేసినన్
బ్రీతిఁగఁ జూడ నోపరు స•రేకద లోకులు మీఁదుమిక్కిలిన్
గాతరులంచుఁ జాటుదురు • గైకొనకింతయు నస్మదాదులన్.

ఇదికాక వాఁడుచనిపోయి సరిగా వారము కాలేదు. మే మేమొగము పెట్టుకొని సభకు రాఁగలము ?

మోహ—నరసింగరాయఁ డామమాటలో నేమిలోప మున్నది? రేపటి యాదివారమునకు దినవారములుకూడఁ బూర్తికావచ్చును. కాఁబట్టి యాదినము తప్పకుండ జరిగించుట సమంజసము.

క॥ కాకమువలెఁ జిరకాలము
లోకములోఁ బ్రదుకకున్న • లోపమె బహు వి
ద్యాకలితుఁడు బావ యతని
కేకొఱఁతయు మచ్చ గలదె? • యెన్నఁగఁ జెపుఁడీ.

వేంక—(రఘునాథరావుదిక్కు మొగంబై) మీరెఱుంగరా? మొన్న నిర్వాణపదంబుజూరఁగొనిన పుణ్యజనుఁడగు బాపయ్యగారికి రాజమహేంద్రవరమువారు చేసి చూపిన మర్యాద తెఱుంగు. మన రామదాసుకూడ నతని కించుమించుగా సరిసమానుఁడనియే చెప్ప నొప్పును.

సుబ్బ—సీ॥ విగ్రహారాధన • పెద్దచేసిన తండ్రి
సుద్దులొల్లనికార్య • శూరుఁ డెవఁడు?

వీరేశలింగమ్ము ♦ వెలయించు పెండ్లిండ్లు
శాస్త్రోక్తమనిచాటు ♦ చతురుఁ డెవఁడు ?
జందెముల్ తాల్చుట ♦ ఛాందసమతమని
యదిద్రెంపుకొనఁజూచు ♦ నలఘుఁ డెవఁడు ?
జాతిమతాదులు ♦ జగతిఁ గన్పడకుండఁ
జేయ నుంకించు వి♦శిష్టుఁ డెవఁడు ?
తే॥ అట్టిసంఘసంస్కారక్రి♦యాభిలాషి
పూర్ణవిద్యాధురంధరుఁ ♦ డూర్జితమతి
యల్లరామమోహనరాయ ♦ లంతవాఁడు
రామదా సేమి స్వల్పుఁడా ? ♦ ప్రాజ్ఞవినుత.

నర—“ పాపీచిరాయుః సుకృతిర్గతాయుః ” అనునార్యోక్తి నాలకింపలేదా ? పుణ్యాత్ముఁడగుటంజేసియే రామదా సింతచిన్నప్రాయములో సద్గతిఁబొందెను. అట్టిధన్యాత్మునివిషయములో మన మొకసభ చేయుట దూష్యమని నేనూహింపను. ఇంతకు లోకులు కాకులవంటివారు. వారిమాటలతోఁ బ్రాజ్ఞులమగుమన కేమి యవసరము ? కావున మీరు లేనిపోనిసంకోచములు పెట్టుకొనక యెల్లుండి యాదివారముకాఁబోవుసభకు రాఁ బ్రార్థితులు.

రఘు—మీ రింతనిర్బంధించి రమ్మనినప్పుడు రాకుంట లౌకికధర్మము కాదు. కాని మావియ్యంకుఁడు పట్టాభిరామయ్య రానిదే నేను వచ్చుట కిచ్చగింపను.

నర—ఆయనను దీసికొనివచ్చెడిభారము నాది. అతఁడు రాకున్న సభ చేసి సార్థకమేమి ? మీరు సకుటుంబపరివారముగా దయచేయవలెఁజుఁడీ. ఇంక మాకు సెలవిప్పింపవలెను.

(అందఱు నిష్క్రమించుచున్నారు)

ప్రథమాంకము సంపూర్ణము.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

## ద్వితీయాంకము.

[సుందరమ్మ శేషమ్మతోఁగలసి ప్రవేశించును]

సుంద—శేషమ్మా! ఈదినమే నాయనగారివద్దనుండి తంతివార్త వచ్చినదిసుమా?

శేష—ఎప్పటిలోరాఁగలరు?

సుంద—కొళంబునకువచ్చినారు. మూఁడుదినాలలో వత్తురఁట.

శేష—కొళంబను పట్న మొకటి యున్నదా? అది యెక్కడ?

సుంద—ఎఱుఁగవా! అది లంకకు రాజధానియఁట.

శేష—అమ్మకాక! లంక విభీషణుని రాజ్య మందురే. ఇది యాలంక కాదుకాఁబోలు.

సుంద—ఈమాత్రము తెలియనినీ కేమిచెప్పుదును? మనవారు రామాయణములోని కట్టుకథ నమ్మి విభీషణుం డొకఁడున్నాఁడనియు నతనికి లంకారాజ్య మొకటి యున్నదనియు భ్రమించుచున్నారుకాని—

శేష—ఆహా! రామాయణ మసత్య మనఁదగునా?

సుంద—కేవల మసత్యము కాకపోవచ్చునుగాని యందలిగాథయంతయు విశ్వసింపవచ్చునా? ఎవఁడో రాముఁడను నొకరా జుండవచ్చును. దక్షిణదేశదండయాత్ర యతండు నెరపియుండవచ్చు

ను. విభీషణుం డనువాని నప్పటిలో నాపాత్రినతనునకు రాజుగాఁ జేసియుండవచ్చును. కాని యిప్పటిదాక రావణానుజుండు జీవించియుండనోపునా ?

శేష—ఇది విషమసమస్య (ఆగి యొక్కింత) ఆచంద్రార్కముగా లంకారాజ్యమును బాలించుతమని విభీషణునకు రామచంద్రపరబ్రహ్మ పట్టాభిషేకము కట్టలేదో! అదికాక ద్వాపరావసానమున సహదేవుండు విభీషణువద్దఁ గప్పము గ్రహింపలేదో !

సుంద—ఆరామాయణమునరే యీభారతము నరే ప్రాచీనకవుల వ్రాఁతలుకూడ నీకాలమువారికి వేదంబులయ్యె. ఇస్సిరో మనవారి మూర్ఖత్వమునకు మేరయున్న దే ? ఆపుస్తకములలోఁ జేర్కొనఁబడిన రామకృష్ణులను దైవములుగాభావించి యారాధింతురు. మనవా రిట్టిపరిబుద్ధు లౌటవలననే విదేశస్థులు నెత్తిమీఁద మొట్టుచున్నారు.

శేష—సరే! నీవుచెప్పినదే సిద్ధాంతము కానిమ్ము. కాని లంకయనునది నీవు నాతో వాకుచ్చినలంకయై యుండునని నమ్మఁజాలను. నీవు చెప్పినలంక సేతువులో నొకభాగమై యుండవచ్చును. ఈలంకకు మాఱుపేరు లేదా?

సుంద—ఉన్నది. సింహాలద్వీపము.

శేష—అట్లుచెప్పు.

సుంద—అట్లైన లంకయనునది వేఱొకచోట నున్నదనియా యేమి నీయభిప్రాయము ? దక్షిణమహాసముద్రములోని దీవులెల్ల నేఁడైరోపాఖండమువారిచే నాక్రమింపఁబడినట్లు భూగోళపటము దిలకించినం దెలియును. ఓహో ! ఎంతచెప్పినను నీపిచ్చి యేనీది.

శేష—ఔ నెవరిపిచ్చి వారి కానందమే. నీచెప్పిన యూరోపుఖండము వారు సప్తద్వీపములను గనిపెట్టఁగలిగినారా ? కాలగతి నొకవేళ

నాలంకయు నేఁ డంతరించియుండునేమో.

సుంద—సప్తద్వీపములనే కాదు సకలద్వీపములను గనిపెట్టినారు. ఇట్లుంటినని పాలసముద్రము పెరుఁగుసముద్రము నెక్కడనున్నవని యడుగుదువేమో ?

శేష—సుందరమ్మా ! నేను నీలాటిచదువులసరస్వతిని గాకపోయినను నీవనుకొన్నంతటిమూర్ఖురాలను గాను. తెలిసికొనుము. మొన్నను మాయన్నయ్యను సప్తవార్ధులఁగూర్చి ప్రశ్నింపఁగా నతండు చెప్పినదివినుము. ఆయాజలధుల కందలియుదకములంబట్టి యాయానామములు పెట్టఁబడినవనియు, నిదెఱుంగఁజాలక యాధునికులు పూర్వఋషులవాక్యములు నిరసించుచున్నారనియుఁ దెల్లముచేసెను.

సుంద—పూర్వఋషులగొప్పేమి ? మనయాధునికులతక్కువేమి ? ఏమి వారు రైలుయంత్రము కనిపెట్టినారా ? స్టీమరుల్గట్టినారా? మోటారుబండ్లు సైకల్బండ్లు వారు కలలోనైనఁ జూచినారా ?

శేష—నీయుగ్గడించినవి వారు కలనైనఁ జూచియుండకపోవచ్చును. కాని యాదినముల యంత్రతంత్రమంత్రములను మనసుచేఁగూడ మనవారి కూహింపనవకాశమున్నదేమో విచారింపుము. వారియాధిక్యము నెఱుంగునంతటిబుద్ధి మనకాలపువారి కున్నదో లేదో

చ॥ చెలియరో! రైలుగీలు మఱి ◆ స్టీమరుగీమరు సృష్టిచేయమిఁ
దలఁపఁగ నాదిముల్ తెలివి ◆ తక్కువవారని యెంచఁబోను వా
రలగుణశీలసంపదయు ◆ బ్రహ్మవిచారణతత్పరత్వముఁ
దెలియమి నిట్లు పల్కెదవు ◆ ధీరు లుదారులు వారలేనుమీ.

చ॥ తలఁచినచోటికేగుటకుఁ ◆ దగ్గవిమానములుండు వారికిఁ
దలఁచినకోర్కె సాగుటకు ◆ దైవికమంత్రము లుండు నట్టిచో

జెలువుగ రైలు స్టీమరులు ♦ సృష్టియొనర్పమి లోపమాయెనటే ?
తలువులుప్రమింగునోటికిని ♦ దాఘునె? యడ్డునె? యప్పుడాఙ్గ్లోనన్.

మఱియు

ఉ. వారలదైవభక్తియును ♦ వారలశాస్త్రవిశారదత్వమున్
వారలమంత్రశక్తియును ♦ వారలతత్త్వవివేచనంబునున్
వారలధర్మసక్తియును ♦ వారల సత్పథవర్తనంబు నె
వ్వారికిఁ గల్గఁబోదు శత♦వర్షములన్ దపమాచరించినన్.

సుంద—ఇంకేమేనిమఱచిపోయియుందువేమో ? తుదముట్టినదా నీపొగడ్తకు? ఓహో! ఆనిబిసెంటమ్మను మించిపోయినావే ?

శేష—క॥ సుదినము నేఁడని భావిం
చెద నీకతమునఁ జుమి స్తుతి ♦ జేయఁగలిగితిన్
ద్రిదశసమానుల నాద్యుల
సదయాత్ముల నాదుబ్రదుకు ♦ సార్థకముపడన్.

సుంద—ఏమీ! నీవెఱ్ఱితనము పూర్వికులంతగా నాగరికులుకారనియు మననాగరికతలో శతాంశము వారికి లేదనియు దేశచరిత్రలు ఘోషించుచుండగా నీకేమి యీఛాందసము? ఆపుక్కిటపురాణగాథలు నమ్మి నీవు నాతోవాదించిన చెప్పఁజాలనుగాని నిజముగాఁ బ్రస్తుతనాగరికతలో సహస్రాంశమేని యప్పటిలో నుండెనో లేదో! ఇంతకుఁ బూర్వు లేముద్ధరించిరి?

సీ॥ మతములు సృజియించి ♦ మాత్సర్యములుపెంచి
చెడిపిరి జనుల యా♦స్తిక్యమెల్ల
జాత్యుపజాతులు ♦ జడబుద్ధిఁ గల్పించి
మాపిరి ప్రజయైక♦మత్యమెల్ల
వేదాంతమనుపేర ♦ వెఱ్ఱిబోధలుచేసి
భ్రష్టులఁ జేసిరి ♦ ప్రాజ్ఞతముల

సము లంఘిభవులను ♦ జదువరాదని చెప్పి
వ్యర్థపుచ్చిరి వారి ♦ బ్రదుకులెల్ల
తే॥ ఇట్టిమహితోపకారమ్ము ♦ లెన్నియేని
చేయుటంబట్టి యాదిముల్; ♦ క్షితిని మనకు
నింతగతిపట్టె నేఁ డట్టి ♦ యొడ్డిజనుల
లోకవంచకుల గణింప ♦ నీకె చెల్లె.

శేష—కం॥ నీ విపరీతోక్తుల నెఱి
నా వీనుల ముల్కులట్లు ♦ నాటెడినకటా
భూవినుతులఁ బ్రాచీనుల
దైవజ్ఞులఁ జుల్కఁజేయఁ ♦ దగునే? మగువా.

వారుచేసినలోకవంచన మేమి? సగము చదువుకొన్న మనకుఁ బెద్దకుం డలకు నెసరుపెట్టఁగునా? వారు పెద్దచేయు జాతిమతాదులం దును వారాదేశించు వేదాంతతత్వమునందునుంగల లాభ నష్ట ములు విచారించుటకు నిది సమయముకాదు. మన కధికారము లేదుకాని వారు స్త్రీ శూద్రాదులు సదువరాదని యెక్కడ నైనను వ్రాసిపెట్టిరా? వేదమంత్రములు పఠింపరాదని వారు శాసించిన దానికి నిట్టి యపార్థము గల్పించుటొప్పునే? ఇంతకు నిన్ననఁబనియేమి? నీకిట్టి కలుపులు నేర్పిన వారి ననవలె.

సుంద—ఓహో! నీసంగతి యేమో యనుకొంటి. నీ తెల్వితక్కువ యటుండ నెంత చెప్పినను దెలిసికొనక మీఁదుమిక్కిలి నన్నును గురువులను జదువరివలె నాక్షేపించుచున్నావు. ఈసొంపునకుఁ బాఠశాలకుఁగూడఁ దిన్నఁగా వచ్చుట కనఁబడదు.

శేష—ఇంతకు మానాయనకు నిప్పటి పాఠశాలలన్నఁ దలనొప్పి. ప్ర స్తుతము పురుషులచదువు లెట్లు తగులఁబడుచున్నవో మన

స్త్రీల చదువులు కూడ నంతి చక్కఁగా వెల్లుచున్నవి. ఇంతకు నక్కడికిఁబోయి యేమి నేర్చుకొనవలెను.

తే॥ చదువుపేర నిప్పటి పాఠ ♦ శాలలందు
నాట పాటలు నేర్పుచు ♦ నక్కట మన
కాలమును వ్యర్థపుత్తురు ♦ గాని తుదకు
సరిగఁ దగుమాత్రి విద్యయేన్ ♦ గఱపరు గద ॥

తే॥ కుక్కకథయొ గాడిద గాథ ♦ దక్క మంచి
యంశ మొక్కఁడు నేర్పుట ♦ యరయ మెందు
నీతి బోధింపు పొత్తముల్ ♦ నేఁడు తోసి
రాజుచేసి రేమందు వి ♦ భ్రాంతమతులు ॥

సుంద—బాపురే ! చదువుకొనక పూర్వము కాకరకాయ చదువుకొనిన పిదపఁ గీకరకాయ యన్నట్లు నీ వ్యాపారమున్నది ? పాఠశాలలు నీకుం బనికి వచ్చినవి కావుకదా ? నీవింత యెఱుకమాలిన దానవయ్యె నన్నును నాపల్కులను జుల్కన జేయుటఁ జూడ గుర్తు పిల్లను భ్రమింపఁజేయున ట్లున్నదే ?

శేష—తే॥ ఎఱుకమాలియొ నితోడ ♦ నింతదనుక
వాదులాడితి నిజము నీ ♦ వలెను దగఁగఁ
జదువుకొనునంత ఘనభాగ్య ♦ మొదవదాయె
వేంకటేశము పంతుల ♦ ప్రేమలేమి ॥

( వేంకటేశము ప్రవేశించి యొక ప్రక్కకు నొదిఁగి నిలువఁబడును. )

వేంక—(తనలో) ఓహో నన్నుగుఱించి యేమో మాటాడుకొనుచున్నట్లున్నది. ఒక గడియ నిక్కడనే నిల్చి యాలింతునుగాక.

సుంద—

ఉ॥ పంతుల ప్రేమ యేకరణి ♦ వచ్చును ? వారల మాటయుంను నీ
కింతయు మొగులేదు మరి ♦ యేమి వంచించినఁ దప్పపట్టి కొం

డంతయుఁ జేయుచుందువు క ♦ దా ! చదువేగతి నబ్బునీకు నీ
పంతము గట్టిపెట్టి యిఁకఁ ♦ బంతులపై గుఱి గల్గి యుండుమీ.

వేంక — అద్దిరా ! నాయందు సుందరమ్మకు మంచి యనురాగమే యున్నట్లున్నది. నాకోర్కె యీడేరవచ్చును.

శేష — నీవలెనే నాకుఁ బూర్వము గురుభావము పంతులయం దుండెడిది కాని యిప్పు డంతగా లేనిమాటయు వాస్తవమే ? తొంటివలెఁ జదువు జెప్పుటయు నిప్పుడు లేదు. ఏదో లోకాభిరామాయణము జెప్పుచు నడుమ నడుమ నక్కఱమాలిన ప్రసంగములెత్తుచు నాయన కాలయాపన చేయుచుండును.

సుంద — అక్కఱమాలిన ప్రసంగా లేమి చెప్పినారే ?

శేష — ప్రసంగాలతో సరిపోలేదు. ఎందుల కూఱకే నన్ను గదిలింతువు?

సుంద — నీ వెక్కడ యబ్బో ! అసాధ్యురాలవోలె నున్నదానవే ! ఒజ్జల నిట్లాడుట యపచారము సుమీ ? ఆయన వచ్చువేళ యైనది. విన్న బాగుండదు. ఇంతకు నీ కేమిచేసినారు ?

శేష — ఉన్న మాటాడినఁ గోపగింతువేమో ? కాని మొన్న గంగమ్మను దొడమీఁదఁ గూర్చుండఁ బెట్టుకొని లెక్కలు చెప్పుట బాగున్నదే ?

సుంద — నీ కన్నియుఁ దప్పులే. గంగమ్మ చిన్నపిల్లకదే ?

శేష — సరి సరి. గంగమ్మ చిన్నతనము చిచ్చుపడినట్లే యున్నది. పొట్టిగా నున్నదనియా యేమి ? నాకంటె రెండేండ్లు పెద్ద. ఈడేఱినచో నీపాటికి కిద్దఱుబిడ్డలతల్లి కావలసినదే.

సుంద — చాలునులే. గంగమ్మ మంచితనము బట్టియు దాని తెల్వితేటలు బట్టియు నాయన యొక్కంత మక్కువతో నాదరించుచుండును. నీవింతమాత్రపుదానికి రవ్వ రట్టు చేయుచున్నావు.

వేంక—బలే! మా సుందరమ్మ సుందరమ్మయే. మాటలలోఁ గూడ నెంతో విజ్ఞానము చూపుచున్నది. బాలవితంతువని యీ ముద్దుగుమ్మకు విధివశమున నొక మచ్చ వచ్చెనుగాని యీమె ముఖమండలము రాకాచంద్రబింబమును జోకు జేయును గదా?

కం॥ ఈనగు మొగ మీసోయగ
మీనవమోహనపురూప ♦ మీ నెఱనీ లే
చానలయందును గానము
దీనిని బెంగ్లాడి మనసుఁ ♦ దీఱిచి కొందుర్.

శేష—ఏమి చేసిన నెప్పకొంట మంచిశిష్యురాండ్రకు లక్షణములు గాఁబోలు. అర్థం పాత్రిణ మాచార్యాధీనమ్మనుసూక్తిఁ బాలించుట మీబోటి సుందరులకుఁ జెల్లునేమో కాని నాగరికత లేని మాబోటి మందమతులకు——

సుంద—నీవేమి విసురులు విసిరినను సరే. మేము మట్టుకు బంతులమనస్సు కనిపెట్టియే మెలంగుదుము.

తే॥ కవనమునఁ గొంతనేరుపఁ ♦ గలుగువాఁడు
గానమునఁ జూడ నెంతేని ♦ గడుసువాఁడు
చదువు చెప్పుటలో నెందు ♦ మొదటివాఁడు
వేంకటేశము గారి కే ♦ వెలితి గలదు?

వేంక—నాయందు సుందరమ్మకు మంచి యభిప్రాయమున్నది. నాకవనమునకు నంతకంటె గానమునకు మెచ్చుకొనుట జూడ నీమెకు నాపై ననురాగమున్నట్లు గనుపట్టుచున్నది. బాలవితంతువౌటఁ జేసి యొకవేళ నన్ను వరింప వలసినదని హెచ్చరించినచో సమ్మతింప వచ్చును.

కం॥ ఆరయ నిదొకయపూర్వా
చారము గాఁదలఁపఁ దొల్లి ♦ జనపతి సుతకున్

గోరిన చదువులు సెప్పుచుఁ
గూరిమి నలబిల్వాణుంపు ♦ గూడఁడె దానిణ.

శేషమ్మ యింకను నామీఁద నేమి దెబ్బలుతీయునో మఱి నా
లుగు నిమిషములు తాళి యాలింతునుగాక.

శేష—చదువు చెప్పుట మనకు విశదమే. పంతుల సంగీతము 'హరిహరి
నారాయణాదినారాయణా' యను పదాలు పాడుకొన్న వారికం
టె శ్రావ్యముగా నుండకపోయినను గొంగలు బాలురు మాత్ర
మాతని కవిత్వమునకు నానందించి వెంబడి తిరుగుచుందురు.
ఈ విషయమే మొన్నను బత్రికలో నెవరోకాని వేంకటేశము
గారి గ్రంథములను జాల నిరసించి వ్రాసినారు. ఈయన లక్ష
ణజ్ఞానము లేని మహాకవిశేఖరుండని యధేక్షించుచు నింకేమే
మో యిందు వ్రాసియున్నది.

సుంద—జనార్దనపండితులు సోమనాథముచే వ్రాయించి యుండును.
ఆతని వ్రాఁతలు పాటించినవా రెవ్వరును లేరు.

శేష—ఎవ్వరనఁగా మన నవనాగరికులేనా ?

సుంద—ఔను వారేకా ! ఇప్పటిలో నాల్గు సంగతులు నెఱింగిన
ప్రాజ్ఞులు.

శేష—ఇంగ్లీషు పుస్తకాలు నాల్గుచదివిన మాత్రమున ప్రాజ్ఞులు పం
డితులు నగుదురా ? పూరాణవిద్య నెట్లు కృషిచేయుట సమంజ
సమో యట్లే మన సంస్కృతవిద్యయు బహుపరిశ్రమ చేయుట
యావశ్యకము. అప్పుడుకదా ! యాదిమాధునికి నాగరికతయును
యుక్తాయుక్త విచక్షణయును నెఱింగినపండితుం డగును. మన జ
నార్దనపండితుం డట్టివాఁడే యంటకు సంశయము లేదు అంతే
కాక యాయన కొన్ని సలక్షణమైన గ్రంథము లల్లులఁ జేసి సుక
విగాఁ బరిగణింపఁబడుచున్నాఁడు.

తే॥ ఆత్మరాజ్యంబునం బూజ్యుఁ ♦ డవని విభుఁడు
విబుధవరుఁ డన్న నో సర్వ ♦ విషయములను
మాన్యుఁ డాతనికంటె సం ♦ భావితుండు
సుకవియనుమాట వినవొక్కొ ♦ సకియమిన్న॥

ఋటియు.

తే॥ వేదవేదాంత చర్చనే ♦ వేళఁ దగిలి
సంఘసంస్కారకార్యాభి ♦ సక్తి గలిగి
యార్యధర్మాను రక్తుఁ డై ♦ పారు నట్టి
యుల జనార్దనపండితుఁ ♦ డల్పుఁ డొక్కొ॥

వేంక—శేషమ్మకు నొకదండనుఁ బెట్టి విడుచుకొనుచున్న నామర్యాద దక్కనీయదు. మంచితనముననే దీనిని మాన్పించు టొప్పు. ఇంక లోనికిఁ బోవుదుఁగాక.

సుంద—చాలుఁజాలు నీమాటలు విన్నఁ బంతులు నిన్ను వెడలనడపింతురు సుమా! ఆయనవచ్చెడివేళ యైనది. అదిగో మాటలో నే దయచేయుచున్నారు.

(అని లేచి వేంకటేశమునకు నాసన మమర్చును)

వేంక—ఏమీ! నాభాగ్యము రెణ్ణాళ్లైరాని శేషమ్మ నేటిదినము వచ్చినది.

శేష—మాయమ్మ వాకటనుంటవలనఁ దీరిక లేక రాలేకుంటిని.

సుంద—పనులలోఁ జొరఁబడిన జదువు సాగునఁటే?

శేష—నీలాగు జరుగుబడిగల యింటిలోఁ బుట్టుట కే నోఁచుకోలేదు. నాకెట్లు సాగునమ్మా?

సుంద—నాకుఁ బనిపాట్లన్న విసుఁగు. చివఱ కెప్పుడేని యొంగి లెత్తివేయవలసి వచ్చినప్పుడు పేడఁ బెట్టకుండఁ గూడఁ గాలక్షేపము చేయుదును.

ంక—(చిఱునవ్వు నవ్వి) ఔను. వెధవపేడ నామడ దూరము చూచి
న దుర్వాసన కొట్టును. దాని చేతఁగాని యిల్లు శుద్ధి గాదంట.
ఇట్టి తెల్వి తక్కువ మూఢాచారములు మనలోఁ గోటానుకోట్లు
న్నవి. మా యింటిలో నలికించుట మానివేయించినాను. దీని
కేమిగాని సుందరం? ఈదిన మేమి చెప్పమందువు నేను గొం
చెము తొందరగాఁ బోవలెను.

ుంద—ఏమి విశేషము?

వేంక—వెళ్ళునప్పుడు చెప్పి వెళ్ళెదనులే.

సుంద—శేషమ్మ యిష్టపడిన మీ నవలలోని రెండు ప్రకరణాలు చ
దివి యర్థము చెప్పెదు.

వేంక—నాదేమి పెటుకు తెలియా? చదువురాని జంగాలు కూడఁ జదు
వుకొని సుళువుగా నర్థముచేసికోఁ గలరు.

శేష—(నవ్వుచు) చదువురానిజంగా లెట్లు చదువుకోఁగల రండీ. ఇది
మీస్వకపోలకల్పిత మేనా?

వేంక—హుం (కోపముతో) ఏమి శేషమ్మా! ఇట్లడుగుచున్నావు?
సరిగా జదువుకోవలెనని లేదాయేమి?

సుంద—ఎందుకే! శేషమ్మా! మన కీయధికప్రసంగాలు. ఏమి చదువు
దువో విను. చొప్పదంటుప్రశ్నలు వేయు టొప్పునే? ఎంతచెప్పిన
ను నీధోరణియే నీది.

వేంక—(తనలో) ఇదేసమయము ప్రకాశముగా శేషమ్మా! ఈనెల
జీతము మీనాయన యింకను ముట్టచెప్పలేదు.

శేష—చిన్నదాననుగాఁబట్టి తెలియక వేసినప్రశ్నలకు నిటువలెఁ గోప
గించుకొంట ధర్మమా?

-ఈపూఁట నేను వేగముగా వెళ్ళవలసియున్నది. రేపు జీతము
తీసికొని రావచ్చునులే.

శేష—(తనలో) వెళ్ళినట్టేవెళ్ళి నడుమలోఁ దిరిగినత్తునుగాక. నేను జీతము పట్టుకొనియే వచ్చియుంటిని గాని యిప్పు డిచ్చుటకంటె నిచ్చి టొక్కింతసే పాగి యిచ్చుటలో స్వారస్యమున్నది.
(అని నిష్క్రమించును)

వేంక—(తనలో) ఈదయ్యమును వదిలించుకొన్నాను. ఇంక సుందరమ్మతో నిర్భయముగాఁ బ్రసంగింపవచ్చు (ప్రకాశముగా) సుందరం! ఇందాక నే నెక్కడికివెళ్లుదునని యడిగినావుకదా? చెప్పెదను విను. పురిమందిరములో ధరణీప్రగ్గడ రామదాసును గూర్చి సభజరగును. మీాయమ్మగారికిఁగూడ నాహ్వానపత్రిక వచ్చియే యుండును.

సుంద—పాపము జోగమ్మ సంగతి యేమగునో?

వేంక—నీసంగతి యేమగునో దానిసంగతి యదేయగును. నీ త్రాసులోనికే యది దిగినది.

సుంద—(సిగ్గునభినయించి) నామాటకేమి? అది కాపురము చేసినది కా!

వేంక—కాపురముచేసిన దానికిని జేయని నీకును దుదకు నొకటేయవస్థ.

సుంద—అవస్థకేమున్నది? మీావలన సరిగాఁ జదువు సాగినఁజాలు. నాకితరవ్యసనములు లేవు.

వేంక—లేవన్నసరా! నిన్నెమో సుబ్బారాయని కిత్తురఁట. అదినిజమేనా?

సుంద—వానిమాట చెప్పకుఁడి వాఁడొక త్రాగుఁబోతు వాఁగుఁబోతు. అనివిందును.

వేంక—(తనలో) నాయదృష్టమువలన దీనికి వానిమీాఁద వలపులేదు. ఇంక నాప్రయత్నము కొనసాగవచ్చును. (ప్రకాశముగా) ఏమీా! యతఁడ [illegible]లు సంపాదించుకొను చున్నాడే.

సుం—నాకు నొకరి యార్జనతోఁ [illegible]నేమి యున్నది? కావలెనన్న మందిని బోషింపఁ గలను.

వేంక—నీ వంతనే దానవే (అని జరగి సుందరమ్మ వీఁపుమీఁదఁ జేతితో మెల్లగాఁ దట్టును.)

సుంద—నేను గూడ మీతో సభకు వత్తునా ?

వేంక—నా వెంట వచ్చినది సుబ్బారాయుఁడు చూచిన ననుమానించును. అదిగాక లోకు లేమేని యనుకొందురు. కాఁబట్టి మీయమ్మ తోనే కలసి వచ్చుట మంచిది. దీని కేమిగాని సుందరం! నా మనసులో నొక కోరిక యున్నది. అది చెప్పమందువేని జె ప్పెద.

సుంద—నా యొద్ద మీ కరమర యెందుకు ? అదేదో సెలవిండు.

వేంక—నా వద్ద నింక నొక్కఁడయిన సరిగాఁ జదువుదువో లేదో తరు వాత ననఁగా నీకుఁ బునర్వివాహ మయిన తరువాత నీ వెక్క డో నే నెక్కడో! ఇన్నాళ్ళు నీకు విద్య చెప్పినదానికిఁ బ్రతి ఫల మేమి ?

సుంద—మీ రేమి కోరిన నది యిచ్చుటకు సిద్ధముగా నున్నాను. మీ వద్ద జదివిన మూడేండ్లలోనే నే నింగ్లీషు జదువుట వ్రాయు ట నేర్చుకొన్నాను. ఇంకఁ దెనుగులోఁ గవిత్వము వఱకు బట్టు వడినది. కాఁబట్టి కోరిక యేదో దాఁచక సెలవిండు.

వేంక—నీమాట నిజమేనా ! నా చేతిలోఁ జేయివేసి చెప్పుము.

సుంద—చేతిలోఁ జేయివేసిగాదు మీయొడలు ముట్టుకొని చెప్పుచున్నా ను. (అని చేతిలోఁ జేయివైచి తరువాతఁ దొడపైఁ జేయి వే యును)

వేంక—(సుందరమ్మ చేయిముద్దాడి మెల్లగాఁ గౌఁగిలించుకొనఁ బోవును)

సుంద—(సిగ్గు నభినయించి వెనుకకు జరగును)

వేంక—సుదరం ! నాకడ నీకు సిగ్గేల ? మొన్న బిల్హణీయము వినిపించి నానుగదా ! ఆకథ జ్ఞాపక మున్నదా ?

సుంద—(ఇంచుక తలవాల్చి క్రోం చూపులు చూచుచు) జ్ఞాపకము లేకేమి గాని పంతులుగారూ! గురువు తండ్రివంటివాఁడు గదా? ఇదెఱింగి బిల్హణకవి కూఁతురువంటి యామినీపూర్ణతిలక నెట్లు వరించెను? ఈ సందేహము నా కప్పటిలో జనించినది కాని యడుగుటకు సంకోచించినాను.

వేంక—పరిణయంబు కాని తరుణిని జేఁబట్టుటలో దోష మేమియున్నది? యామినీపూర్ణతిలక యట్టిదౌటవలననే బిల్హణకవి యామె పాణిం బరిగ్రహించెను. అన్యోన్యానురాగంబులు హత్తినపుడు వ్యావహారికంపువరుసలు పాటింపఁ బనిలేదు. కావుననే మన నవనాగరికులు యుక్తవయస్సు వచ్చిన పిమ్మట వివాహము చేయుట సమంజసమని వాదించుచున్నారు.

సుంద—ప్రకృతి ధర్మము బట్టి పురుషులకును వారికంటె వనితలకును నొక్కెడ ననురాగంబు స్థిరంబుగా నుంట దలఁచుగాఁ జూడము. అన్యోన్యానురాగంబు లనఁగా మీ యభిప్రాయ మేమి? ఖండాంతరులవలె గుత్త పెండ్లిండ్లు చేసికొని యిచ్చ వచ్చినపుడు నచ్చిన వారితోఁ గలయుచుంటయా యేమి?

వేంక—ఛీఛీ! ఇట్టి గుత్తపెండ్లి సాగించుట కేహిందువు సమ్మతించును? ఇది సాని వృత్తికదా? వ్యభిచారదోష మంతగాఁ బాటింపని ఖండాంతరులకు నయ్యది యంగీకారము కావచ్చును గాని మానధనులగు భారతీయు లెట్లు సమ్మతింతురు? ఇంతియే కాక వివాహపూర్వము 'ఫ్రాయింగ్' అనుపేరఁ బెక్కుఱు మచ్చు చూడక దొరసానులు పెండ్లి కారఁట.

సుంద—నిజముగా నిట్టి యాచారము వారిలో నున్నదా?

వేంక—ఉన్నదనియే విందును.

(శేషమ్మ ప్రవేశించి తనలో) ఇందుకోసరమే మన పెద్దవారు పడుచువారివద్ద నీడు వచ్చిన యాండుపిల్లలను జదివింపరాదని యందురు. నేనిచ్చట నున్నది వీరెఱుంగనే యెఱుంగరు. (ప్రకాశముగా) పంతులుగారు! ఇదిగో ఖూజీతము (అని మూడు రూప్యము లందిచ్చెను.)

వేంక——(తనలో) ఈపిశాచ మెంత సేపుఁ తిరిగివచ్చి యీ తలుపుసందున నక్కియున్నదో కదా? ఇంక దీని నాదరించి సంభావింపకున్న నాగుట్టుబైట బెట్టును. (ప్రకాశముగా) శేషమ్మా! నే నిందాకఁ గేకలువేసి చీదరించుకొన్నానని మీనాయనతోఁ జెప్పలేదు గద? నాకుఁ గొంచె మిరకుగానుంటఁబట్టి నిన్ను బంపివేసినాను. ఈదినమే తేవలెనని నేఁజెప్పలేదే ?

శేష——(తనలో) పంతులు నారాకవలన బెదరుచున్నాఁడు (ప్రకాశముగా) మీకేమైన నిబ్బందిగా నుండునేమోయని తెచ్చినాను.

వేంక——శేషమ్మా? నీ వాసుందరమ్మతోపాటు పురిమందిరములో నేఁడు జరుగఁ బోవు సభకు రావలసినది.

శేష——వేంకుబాయమ్మ రమ్మని పిల్చినఁగాని యామెతో బయులదేఱుట బాగుండదు. ఇదిగో మాటలలోనే యాబిడ వచ్చుచున్నది.

వేంకు——(ప్రవేశించి) పంతులూ ? ఈదిన మింతటితోఁ జదువు చాలించి యమ్మాయికి సెలవు దయసేయవయ్యా ? మేము సభకుఁ బోవలెను.

వేంక——అమ్మా ! మీవెంట నీదినము శేషమ్మను గూడ దీసికొని రండి.

వేంకు——అట్లే మాబండిలోఁ గూర్చుండి రానీ.

సుంద——అదెక్కడ వచ్చును? సభయున్న దానికి రంకు. లోగడ స్త్రీలకు సభ లెందుకే యని యేమో యన్నది.

వేంకు—(శేషమ్మదిక్కు మొగంబై) చిన్నపిల్ల దానితో నేమి? రావమ్మా శేషమ్మా దోషమైన మేము పోవుదుము ?

శేష—మీరు కోపగించకున్న నిదె చెప్పుచున్నాను. సభలకేగుట మా యమ్మకు బొత్తిగా నిష్టముండదు. ఇదికాక మా శాఖవా రాక్షేపింతురు. ఇది నవాచారము.

వేంకు—నవాచారము కాదు. నవాసారము కాదు. ఎప్పుడు మనము మన వంటిండ్లలోనే మ్రగ్గవలెనా? సభయను చోటునకు వెళ్ళిన నల్వురిం జూడవచ్చును నాల్గువిశేషాలు తెలిసికోవచ్చును.

శేష—అట్లే నేను దలదువ్వుకొని వత్తును లెండీ.

(అని నిష్క్రమించును)

సుంద—అది తిరిగి వచ్చుననియా? అబ్బో యదెక్కడ? దాని కన్నియాక్షేపణములే.

వేంకు—పిల్ల చూచినఁ జిన్నదేకాని కూఁత ఘనముగానే యున్నది.

వేంక—ఏమి ఘనము? మనసుందరంలాగున తెల్వితేటలున్నవా యేమిటి? ఛీ! దానిది వట్టి మడ్డి వ్యాపారము.

వేంకు—మా పిల్లకు సంగీతము చెప్పుట బొత్తుగా వెనుక పెట్టినారుకదా? దాని తండ్రిగారు రేపో నేఁడో వత్తురు. వారు వచ్చినప్పుడు వారి కొఱకు రైలువద్ద మంగళహారతి పట్టవలసియున్నది. అప్పటిలో నమ్మాయిచేత రంగైన యొకపాట పాడింపవలసి యున్నది.

వేంక—అట్లే. నేనొక క్రొత్తదిగూర్చి తెత్తును. అదికాక పంచకము కూడ—

వేంకు—పంచక మెందుకోయీ! ప్రాయశ్చిత్తమునకా?

వేంక—(వెలవెలఁబోయి) పొరపాటున నంటినమ్మా పద్యపంచకమని నాయభిప్రాయము.

వేంకు—ఇంకను బంచకము మాట్లు వదలవుకదా! ఇక్కడ కాఁబట్టి సరిపోయినది. పెరవారు విన్నచో నవ్వులకుఁ జేటుయి యుండును పోనీ దానికేమిగాని నీవుకూడ సభకు రావలసినది సుమా? అచ్చటి సభావిశేషములు హిందూసుందరి మొదలగు పత్రికలకుఁ బంపవచ్చును.

(అందఱు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

## తృతీయాంకము.

[దూషక విదూషకుల ప్రవేశము.]

దూష—అయ్యా! తమ రెవ్వరు? తమనామధేయ మేమి?

విదూ—నేను దిగంతకీర్తివిశ్రాంతుండను. బహునామకుండను గదా! నన్ను మీ రెఱుంగరా?

దూష—తమచరిత్ర మపూర్వముగా ఉంది అది వినగోరుతాను.

విదూ—నాబహునామకత్వము వల్లనే నాకీర్తి కేశవీధుల పాఱుచున్నది. అసలు మాయింటిపేరు నిర్భాగ్యమువారు. నాపేరు దామోదరశర్మ అంటారు. నాబొజ్జకడుపుచూచి స్మార్తులు వినాయకశర్మయనిన్ని నాచేష్టలుచూచి మాధ్వులు మర్కటశర్మయనిన్ని నాముఖవిలాసములుచూచి వేశ్యలు మదనశర్మయనిన్ని పిలుస్తారు. మఱిన్ని నాకవనముచూచి సుకవులు వికటకవియనిన్ని నాహాస్యము నాయుక్తి చమత్కారములు చూచి లౌకికులు బాచిగాడనిన్ని అంటారు. ఇంతేకాక,

తే॥ గీ॥ తిండికిని బోతరాజును ♦ దెలియఁ బనికి
బసవరాజును నాకీడు ♦ వత్తువేమొ
కాని యిలవాఁగుఁబోతుత♦నాన నాకు
సాటివాఁడొండు లేడు ని ♦ స్సంశయముగ.

తే॥ గీ॥ జూదములఁ గొంత మఱియు దు ♦ ర్వాదములను
గొంతవే రొందియుంటిఁ దా్ర ♦ గుణుల నిప్పు
డిప్పు డలవాటుపడుచుంటి ♦ నే జగాన
నేటి యతినాగరికులతో ♦ సాటిఁ జెంద॥

దూష—బలే నీచరిత్ర మొక ఆటోబయగ్రఫీగా రాసి కోలేదా ?

విదూ—చచ్చేలోగానే వ్రాసికొందామనే చూస్తూనున్నాను. ఇంకను నేముదాత్రింశాలవారును కోరకుండా వున్నారు. పోనీ నా చరిత్రము నీవు బయగ్రఫీగా వ్రాసి పంపకూడదా ?

దూష—అలాగే కాని ముందుగా పత్రికసంచికలో నీఫోటో వేయించే ప్రయత్నము చేస్తాను.

విదూ—అట్లయితే నాస్వీయ చరిత్రము విను. మాయూరు నగరికటకము. ఇది బాజాలకు చాలా ప్రసిద్ధికెక్కింది. నాజాతకమహత్త్వ మెట్టిదో కాని నే భూమిమీదబడ్డ ప౼దిలోనే నాతలిదండ్రులు తర్లినారు. ఆవెనుక మాచుట్టాల యిండ్లలోఁ జొచ్చి నిర్మొగమాటముగా మేయఁజొచ్చాను. వారు పాపము విచారించి చదివించాలని స్కూలులో వేశారు. ఒక్కొక్కక్లాసు మూడునాల్గేండ్లకు తక్కువ కాకుండా దండయాత్రలు చేయ మొదలుపెట్టినాను. వారు నాచేతిలో స్కూలుజీతము పెట్టినప్పుడు కిళ్లీలకింద సిగరెట్లకింద తగలేస్తూ వచ్చాను. వారు విసిగి తగిలేస్తే యటుతరువాత బదరీ బాదారయణ సంబంధము ఒకటి కల్పించుకొని వేఱొక్క సంపన్న గృహస్థుల యింట్లో చేరుకొన్నాను. వారే నాకు పెండ్లిగిండ్లి చేయించారు. ఆయింటి వేంకటాద్రిముఁడ్ని స్వదేశీషాపు పెట్టించాలని చెప్పి హెచ్చరించి అతన్ని కలకత్తా బొంబాయీలకు తీసుకుపోయి కొంతవఱకు ఫకీరుని చేయించినాను. అటుతరువాత అత్తవారింటిలో తవ్వ

వేసి పొట్టపెంచినాను. వారు నాకుటుంబ వృద్ధిన్ని నాయతిప్రయోజకత్వమున్ను జూచి ఆవలకు కష్టముమీద వెడలనంపినారు. ఇప్పుడు నాటకశాలలోను కోమట్లదగ్గరను హాస్యము చెప్పుకుంటూ జీవిస్తూన్నాను.

దూష—నీది కన్యాశుల్కంశైలికంటే బాగుందే.

విదూ—ఇట్లుంటేకాని భాషారిఫార్మరులు హర్షించరుగదా? ఇదే స్వభావశైలి, సులభశైలి, నాగరికశైలి, వ్యవహారకంపుశైలి అంటారు. ఇట్లాగుంటేనే వాల్లు గ్రంధాలు చెల్లుతాయి. ఇంకనాకు సెలవిమ్మి నేను వేగరం వెళ్లాలె.

(అని రెండడుగులు ముందుకు నడచును)

దూష—ఎందుకోయీ! యీాయడావడి.

విదూ—రఘునాధరావుగారిని దీసికోని కలకటేరు శ్రీనివాసరావు పంతులుగారింటి సభకు వెళ్ళాలె. ఆగేందుకు వీలులేదు.

దూష—సభ అంటే జ్ఞాపకము వచ్చింది మొన్న టౌనుహాలు సభ నేమిజరిగింది. రామదాసుగూర్చి గోరీకట్టించుటకు నేర్పాటు చేయించారా?

విదూ—గోరీ గీరీకి ఆతడేమి తురుకవాడా దూదేకులవాడా?

దూష—అంతకంటే ఎక్కువే బ్రహ్మో అంటారు. సభ యేలాగు జరిగిందో చెప్పు.

విదూ—ఆ వెదవసభ యేడిసినట్లే జరిగింది.

దూష—ఏ మట్లా అంటావు.

విదూ—చచ్చినవానిగూర్చి యింట్లో యేడ్వరాదా?

దూష—అది మన నవనాగరికపద్ధతి కదా?

విదూ—మంచిపద్ధతేలెస్తూ అక్కడ నానా అరాచికము జరిగింది,

దూష—ఏమీ ! రఘునాధరావు శ్రీనివాసరావు పంతుళ్ళవారలు రాలేదా ఏమిటి ?

విదూ—వారు రాకపోవడము వల్లనే ఆసభ అట్లా తగలబడ్డది. ఏమని చెప్తాను విను. చచ్చిన రామదాసు ఫొటోతీయించి టౌనుహాలులో వ్రేలకట్టించాలె అని కొందఱన్నారు. మరికొందఱు అది కూడదనిన్నీ కావలిస్తే మీప్రార్థనామందిరములో వుంచుకో వచ్చునని వక్కాణించారు. అప్పుడు సుబ్బయ్య లేచి కూడదన్నవారిని తన చెప్పులజోడు సమానమని చెప్పి యేమో చెలరేగినాడు. నరసింగరాయుడు మరికొందరు సెబాసన్నారు. అందులో రిఫార్మరుల మాటలకు కోపించికొని వక్కడు లేచిసూరత్తుకాంగ్రెస్సులోలాగు అమలు జరపినాడు.

దూష—ఆజో డెవరికి తగిలింది?

విదూ—చెప్పూవుంటూ వుండే తొందరేల. అది సుబ్బయ్య చెంపకు దగిలి పక్కనున్న రాయుడి నెత్తిమీది కెగిరిపడ్డది.

దూష—ఎవడో వాడు మంచిగుత్తిగాడు తగిన ప్రాయశ్చిత్తము చేశాడు.

విదూ—వారూరుకొన్నారూ?

దూష—ఊరకోకుంటే ఉరిపెట్టికున్నారాయేమి ?

విదూ—చేతిలోనున్న బెత్తములతోను లాటీలతోను ప్రతిపక్షులమీదకి లఘ్టాయించినారు. ఆసందడిలో ఏకపక్షవారి కెక్కువ దెబ్బలు తగిల్నా మోకాని కుర్చీలతోగూడ వానరయుద్ధము చేయుటవల్ల అక్కడి వస్తుసామగ్రికి చాలా నష్టము గల్గింది.

దూష—పోనీ ప్రాణాలతో ఈవలపడ్డారుకదా.

విదూ—పోలీసువారు కలిపించుకోకుంటే కూనీలదాకా దిగేదే. అయినప్పటికి మాననష్టము చాల కల్గింది. ఒకరిస్త్రీలు మరియొకరివద్దకు

న్ను ఒకరిపిల్లలు నింకొకరివద్దకు తారుమారు తక్కడిమారై నారు.

దూష—ఈదొమ్మరిసభకు స్త్రీలుకూడా వచ్చారా ? స్త్రీలను వెంటపెట్టుకొని వచ్చిన పెద్దమనుష్యులకు దగిన ప్రాయశ్చిత్తము ఉంది.

విదూ—అదేమయ్యా ! అలాగంటావు. "స్త్రీలురానిసభ లండలేని గృహము" రక్తికట్టదయ్యా !

(అని బల్లునవ్వును)

పారి—నీవు వేయేండ్లకు వర్ధిల్లాలె తరువాత సమాచారము.

విదూ—కష్టముమీద సభవారిని పోలీసువారీవలకు నీడ్చివేసినారు. సుబ్బయ్యనుమట్టుకు స్టేషనుకు తీసుకుపోయినారు. మరి గాయాలు తగిలినవార్ని హాసుపత్రికి మోసుకుపోయినారు.

దూష—అబ్బా ! సుబ్బయ్య క్రిందవుంటే పంటలు మీదవుంటే వానలుండవు. క్రిందటికి మూడేండ్లక్రితము వీను వెంకటేశము పెంకెతనముచేసి వీపుచర్మ మెక్కిచ్చినట్లు కొండాదెబ్బలు తిన్నారట.

విదూ—రఘునాధరావుగారు జామీనుండి విడ్చిపెట్టించి పిదప కేసెట్లో లంచముపోసికొని కొట్టించివేశారు.

దూష—రఘునాధరావు గారి కేమిపుట్టిమునిగింది? ఆయనవూరుకొంటే సుబ్బయ్యపొగరు అణిగిపోయి యుండేని.

విదూ—సుబ్బయ్య అతనికి కాబోవు అల్లుడంట.

దూష—ఏదో దూరదృష్టి లేకుంటే లౌక్యులు సాయము పడడముంటుందా ! అల్లుడుపోయి దినవారాలైనా కాలేదు అప్పుడే సంబంధాలు చూచుకొంటూన్నాడా? ఈకాలము విచారాలుండవు సరికదా లోకమేమనుకొంటుంది అనైనా సంకోచింపరు.

విదూ—చచ్చేవారితో చచ్చిపోవలెనా ఏమిటి ? అతడు ప్రాజ్ఞుడు కాబట్టే దుఃఖముమింగి మిగిలినపనికి విచారించుచున్నాడు.

దూష—క్షతయోనులకు పెండ్లికూడదన్న తెగలోవారో రావుగారు !

విదూ—"హాల్యామణ్ బైగ్రిన్సు మనాట్టు స్టాండు స్టిల్" అని యొక హాసరుబుల్లుగా రన్నట్లు బుద్ధిమారండం ఎంతసేపు ? మొదటిలో వీరేశలింగముగారు కూడ అక్షతయోనులకే చేయింతుమని చెప్పి అందఱివిధవలకు మొదలుపెట్టారు. అదిగో ఆతట్టునుండి జనార్దన పండిత ముఖ్యులు సభకై వెళ్ళుతున్నారు. నీవుకూడా రా వెళ్దాము.

(అని దూషకుని చేయిపట్టుకొని యీడ్చుకొని పోవును)

---

స్థలము—కలక్టరు శ్రీనివాసరావు పంతులగారి సదనము.

[శ్రీనివాసరావు, జనార్దనపండితులు, శంకరదీక్షితులు, జానికిరామశాస్త్రిగార లొకవైపునుండియు, వేంకటేశము, మోహనుఁడు, ముకుందుఁడు మఱియొకవైపునుండియుఁ బ్రవేశింతురు.]

శ్రీని—పండితరాయా ! పెద్దలు నలువురు రాలేదే ?

పండి—వచ్చినవారితోనే సభ సాగింతము.

శాస్త్రి—అనుభవజ్ఞులగు పెద్దలు నల్వురు రానినాఁడు మనసభ చేసి యేమి కార్యము ?

పండి—రానప్పు డేమిచేయఁగలము ? మన హైందవులలోఁ దమపనుల విషయమైనను దటస్థులుగా నుంట యొక సాంప్రదాయమై యున్నది.

మోహ—మన కేమి ? మన కెందుకు ? అని యన్ని విషయములయందు మూకభావము వహించుటచేతనే మన కింతదుర్దశ పట్టినది.

ముకుం—ఎప్పుడుమాత్రము పెద్దలు నల్వురు వచ్చి యఘోరించినారు. నిర్ణీతకాల మతిక్రమించినది కావున నుపక్రమింతము.

శంక—కొంతవఱకుఁ గథ జరగుచున్న నీలో నందఱు క్రమముగా వత్తురు. అట్లు వచ్చినసరే రానిచో మఱొకమాఱు సభ గావింతము.

పండి—పోనిండు. అట్లే జరిగింతము తిమ్మాజీరావుపంతుల భావమటుఁదియైనను రాలేదే !

వేంక—అతఁడు నాతనిమిత్రులు నెవ్వరును రాఁదలఁచుకోలేదు. నేను నరసింగరావుగారిని రావలసినదని కోరగా నిప్పటిలో నీసభ చేయ నగత్యములేదనియు, సభచేయుటకుఁ గలక్టరుగారి కేమియధికారమున్నదనియుఁ జెప్పి చించుకొన్నాఁడు.

మోహ—నిజమే పంతులుగారు సీమనుండి వచ్చిన తరువాత జరగించఁ గూడదా ? ఏటి కీతొందర ?

శ్రీని—ఇట్టిసభలు చేసికొంటకు నొకరియధికారము పాటింపఁబని యేమి? చదువుకొన్న వారెవ్వరు నిట్టికుశంక చేయరు. తానెవ్వరియధికారము తీసికొని మొన్నఁ బురమందిరములో పెద్దగోల చేయించినాఁడు ?

పండి—ఇటువంటిమాటలు బాటింప మీాబోంట్లకు నియతికాదు.

శాస్త్రి—మనమందఱము ముందుగా విదేశగమనమునుగూర్చి సంప్రదించుకొంటయే మంచిది లేనిచో నిష్కారణముగాఁ దొంటివలె మన యూరిలో భోజనాలగందరగోళము పుట్టకమానదు.

మోహ—మానాయనగారి యుద్దేశము నెఱుంగను గాని మాస్నేహితులమందఱము సీమనుండి మీావియ్యంకులు వచ్చినదినముననే యొకవిందు చేయ నిశ్చయించుకొన్నాము.

శాస్త్రి—అట్టి నిశ్చయముతో నున్నమీ రేల యీసభకు రావలెను ?

ముకు—ఏమిజరగునో చూచిపోవలెననియే.

వేంక—వింతలున్నఁ బత్రికలలో నెక్కించుటకే యవశ్యముగా వచ్చి నాము.

శ్రీని—పత్రికలలో నొకరు వ్రాయవచ్చు. వ్యాసము లింకొకరు పంచి పెట్టవచ్చు. ఇవన్నియు లేకుండఁ జేయ నుద్దేశించియే యీసభ గావించినాము. అందఱ కిష్టములేకున్నచో మఱొకనాఁడు చేసి కొందము.

శాస్త్రి—మానివేయవలసినంత యిబ్బంది యేమున్నది ? వచ్చినవారము కార్యపరిష్కారము చేసికొనిపోవుటయే మంచిది.

(అందఱు వల్లెయందురు.)

శ్రీని—క॥ అనువుగ శాస్త్రాచారము
లను కమ్మల రెంటిమీఁద ♦ నాద్యులు లోకం
బను ఘనతరధూమశకట
మును నడపించి రదిగనుక ♦ ముప్పగుమనకున్.

కావున సభ్యులారా ! విదేశగమనమును గూర్చి మన మేరీతి నంగీకరించుట సమంజసమో యోజింతముగాక.

దీక్షి—ఆర్యా ! శాస్త్రాచారములకు విరుద్ధమైన విదేశగమన మందులో సముద్రయాత్ర శిష్టగర్హితముకదా ? అది యంగీకరించుటకు నామోదించుటకు మనమెవరము ? పీఠస్థులు—

మోహ—పీఠస్థులమాట యటుండనిండు. ఏశాస్త్రములో నిషేధింపఁబడినదో మొదట జెప్పవలెను? అనేకాక యాచారముకూడ లేదంటిరిగదా ! రాజసూయార్థము నకులుండు పశ్చిమదిగ్దేశములకుఁ బోయినసంగతి నెఱుఁగరా ?

దీక్షి—నకులుం డేమి బ్రాహ్మణుండా ?

ముకుం—ద్విజుండు కాదని యనము కదా? ఇప్పటి బ్రాహ్మణులకంటె వారే వేదములగుల శ్రేష్ఠులుగా నుండెడివారు.

మోహ—మనలో వైదికులకును నియోగులకును వలెనే యప్పటిబ్రాహ్మణ క్షత్రియులకు భేద ముండెడిది.

వేంక—ఇంతభేదమును లేనేలేదు. వారికి సంబంధ బాంధవ్యములు కూడ నుండెడివి.

శ్రీని—ఎందుల కీప్రశ్నలు? పండితు లీవిషయ మేమిచెప్పుదురో యాలించి తదనంతరంబ చర్చ చేయవచ్చును.

మోహ—అట్లే కానిండు.

పండి—సభాసదులారా! పంతులుగా రానతిచ్చినట్లు శాస్త్రాచారములు రెండును మన్నింపవలసినవే. ఇందు శాస్త్రమనంగా నెట్టిది? ఆచారమనగా నెట్టిది? అను సంశయము ముందుగా గమనింపవలసియున్నది. శాస్త్రమనగా శ్రుతిస్మృత్యాదులనియు, నాచారమనంగా శిష్టజనావలంబమనియు నెఱుంగునది. ఆచారము లక్ష్యమగుటంజేసి లక్షణముగా నున్న శాస్త్రముకంటె తెఱచుగా బలీయము. ఆచారములు 1. సదాచారములు లేక శిష్టాచారములు 2. విలుప్తాచారములు 3 సమయాచారములు 4 నిషిద్ధాచారములు లేక దురాచారములు" అని నాల్గుతెఱంగులు గలవు.

1. శాస్త్రసమ్మతమై మహర్షిపరిగ్రహణంబయ్యేనేని యట్టిది సదాచారము లేక శిష్టాచారము నాంబడు. (ఉ) 1 వధూవరులలో వధువుకంటె వరుం డధికవయస్కుండుగానుంట. 2 పురుషులు పునఃపరిణయంబులు మఱియు బహుపరిణయంబులు గావించుట యిత్యాదులు.

2. యుగానుగుణ్యముగా ధర్మజ్ఞులచేతంగాని రాజులచేతంగాని

నిషేధింపఁబడినది విలుప్తాచారము నాఁబడు. (ఉ) 1 విదేశగమనము 2 అనులోమవివాహము 3 సహగమనము మున్నగునవి.

3. పునఃపరిగ్రహాభూతంబులైన విలుప్తాచారములును నించుక శాస్త్రసమ్మతము లేకున్నను శిష్టగతానుగతికంబుగావచ్చు దేశాచారములును బహుజనోపకరమైన నవీనాచారములును సమయాచారములు నాఁబడు. (ఉ) 1 సన్యాసస్వీకారము 2 పశుయజ్ఞము 3 మేనమామ కూఁతులను బెండ్లాడుట లోనగునవి. విదేశగమనమును బాలవితంతూద్వాహములు ప్రస్తుతధర్మజ్ఞులచే నామోదింపఁబడిన యెడల వానిని సమయాచారములుగా గ్రహింపవచ్చును.

4 శాస్త్రమునకు శిష్టమతంబునకు వెలియై జనసామాన్యమునకు నష్ట మాపాదించునవి దురాచారములు లేక నిషిద్ధాచారములు నాఁబడు. (ఉ) 1 ఎదురుమేనఱికములు 2 కుండమార్పులు 3 మేనకోడండ్రను బెండ్లాడుట 4 స్వైరిణులకు క్షతయోనులకుఁ బరిణయముచేయుట 5 విలోమవివాహాదులు.

వర్తమానమున మనయాంధ్రదేశమున మేనఱికముతో పాటుగా నెదురుమేనఱికములు, కుండమార్పులు నిటీవల మేనకోడండ్రవివాహములును నిరాతంకముగా జరుగుచున్నవి. ఇందులో మేనకోడలను వివాహముచేసికొంట కూఁతురుని బెండ్లిచేసికొంటవంటిదగును. ఇట్టి యతిదూషితమైన దురాచారమును బెద్దచేయు వైదిక లెట్టిశిష్టులో యెఱుంగఁజాలకున్నాను.

మోహ—వితంతూద్వాహమున్నఁ బెద్దగోలచేయుదురు కాని దీని నేల యామోదింపకుందురు ?

పండి—ఈ లోపము ప్రస్తుతము సంఘమం దున్నది. మన హూణవిద్యా ధురంధరులలోఁ బానప్రియులగు నహంక్తేయులు వర్ధిల్లు

చున్నాగుకదా? వారిని మాత్రము బహిష్కరింపఁ గల్గుచున్నా మా! సంఘ సంస్కర్తలగు పీకస్థులు విదేశీపోవుచుంటవలనఁ గొన్ని దురాచారములు దేశాచారములై సాగుచుండు. ఇదటుండనిచ్చి సోదరులారా! ఇంకమీఁదఁ బ్రస్తుతాంశములగు లుప్తాచార సమయాచారము లెత్తుకొని ముచ్చటింతము. కలియుగాది వ్యాసాది మహాత్ములు కొందఱు సమావేశమై భావిసంఘాభి వృద్ధికని చెప్పి కొన్ని కట్టుబాట్లు చేసియున్నారు. దీనినే పెద్దలగు శాస్త్రజ్ఞులు ధర్మజ్ఞసమయమని వాడుదురు. అప్పటిలో వారు నిషేధించిన యాచారములు.

శ్లో॥ అశ్వాలంభం గవాలభం సన్యాసం పలపైతృకమ్
దేవరాచ్చ సుతోత్పత్తిః కలౌ పంచ వివర్జయేత్ ॥

ఇవికాక సముద్రయానము, అనులోమవివాహము మున్నగునవి కొన్ని యప్పటి దేశకాలములఁ బుచ్చుకొని తొలఁగించినారు. తదుపరి భాష్యకర్తలు మువ్వురును పశుయజ్ఞమును లింగధారణము వామకళాచారాదులు ఖండించినారు. మండనమిశ్ర ముఖ్యులతంత్రము వలననే యదివఱకు సాగుచున్న రజస్వలానంతర వివాహము లాగిపోయినట్లు కొంద ఱూహింతురు. ఈ పైఁ జెప్పిన ధర్మజ్ఞసమయ సర్ణయములకుఁ బ్రప్రథమమున భంగము గల్గించిన మహానుభావుఁ డాదిశంకరులు. తదుపరి వారి దృష్టాంతముదీసికొని కొందఱు కర్మఠులగు స్మార్తులు పశుయజ్ఞములఁ గ్రమ్మఱ నల్పుఁజొచ్చిరి. కావున నిటువలెనే ధర్మశాస్త్ర విరుద్ధముగాని లుప్తాచారములలో నొక్కటియగు విదేశగమనము వర్తమానమున లాభము న్నచోఁ బెద్దల నొప్పించి యది యాచరణములోనికిఁ దీసికొని వత్తము.

మోహ—లాభమున్నచో నని సంకోచింపనేల? రూఢిగాఁ బ్రయోజనమున్నది. కూపస్థ మండూకములవలె మన యింటనే మ్రగ్గుట వలననే మన కీకర్మము పట్టినది. అమెరికాది ఖండముల కేగిన వివేకానందాదు లెట్టి కీర్తి గాంచిరో యెఱుంగరా? మన దేశములో లేని క్రొత్త విద్యలను గఱచి క్రొత్త యంత్రము లరసి రావచ్చును. ఇది కాక దేశాటనము వలనఁ గల్గిన లాభము లనంతము. మఱుగొమ్ములు లేని చెఱు వెట్లుక్రమముగాఁ బాకురుపట్టి పాడగునో యటులే యన్యదేశాటనములేని మన హైందవులు కృషివణిగ్వ్యాపారములలో నేమి నాగరకతాద్యంశములలో నేమి నానాఁటికి వెన్క బట్టి నాశమందుటకు హేతు వగుచున్నది. అయిరోపావారి యౌన్నత్యమునకు సముద్రయానమును విదేశసంచారమునే ప్రబలకారణములు.

శాస్త్రి—విదేశగమనమువలన ద్రవ్యనష్టము విశేషము కాదా? ఇప్పుడు మన దేశము దారిద్ర్యముచేతఁ బీడింపఁబడుచున్నస్థితిలో మనలో నొకకొందఱు పోయి వచ్చుటకంటె విదేశముల నుండి కలాఢ్యులను యంత్రజ్ఞులను రావింపఁజేసి వారిసాయమున నిచ్చటఁ గలాశాలల నేర్పఱచినఁ బెక్కుడు లాభము పొంద వచ్చునే. అట్లుచేయుట మాని మాలకూడు గుడుచుటందే ముఖ్యాభిలాషగలవారై విలాసార్థముగా వేంచేసెడి ప్రబుద్ధులకు నేమి చెప్పఁగలము? అంతగా నవసరమని తోఁచినయెడల ద్విజులుకాని వారిని బంపవచ్చునే? ఓహో మన బ్రాహ్మణులకంటె మరాటసీమలోనున్న భాటియాకులస్థులే పదిరెట్లు మెఱుంగుగా నున్నారు? వారి కేమిలోటయి యున్నది?

దీక్షి—ఇవన్నియు విచారించెడివారెవ్వరు? మన యాంధ్రులలోఁ బురు

షు తేమో దొరల తెఱఁగన నుండఁగోరి ''హాటు బూటు'' తగిలించుకొను చున్నారు. స్త్రీలు దొరసానుల మాడ్కి బోడిముక్కులు చేసికొని గౌనులు గివునులు దొడిగికొనుచున్నారు.

శాస్త్రి—''యథారాజా తథాప్రజా'' అను సూక్తి మన దేశీయులు మాత్రము చక్కఁగాఁ బాలించుచున్నారు. కాని స్వమతాభిమానులగు ఘూర్జర మరాటాదిదేశస్థులు తమ వేషభాషల నిప్పటికి మార్చుకొనలేదు, మనవారన్ననో యేవుజాతికోతులరీతిఁ గిరస్తానిదొరలవేషభాషలు పరిగ్రహించుచు భ్రష్టు లగుచున్నారు. సిరి యబ్బకున్నను జీడ యబ్బునను తెఱంగున

శా॥ కట్టున్ జుట్టును మార్చుకొంగ ను నెఱిన్ ♦ గల్ద్రావుచున్ ముండలన్
జెట్టల్ బట్టుచు నార్యధర్మము లథః ♦ క్షేపించుచున్ భ్రష్టులై
తిట్టున్ బొందు నపూర్వనాగరులు జా ♦ తిన్ నీతి బాటింతురే!
కట్టా యిట్టుల కర్మభూమిచెడనా ♦ కాలం బవార్యంబగున్ ॥

మఱియు.

శా॥ సర్వజ్ఞత్వము బూని కొందఱు జనుల్ ♦ శాస్త్రోక్తవిఖ్యాతమౌ
పూర్వాచారము ధిక్కరించి కలియో ♦ మోదించెనా యేమనన్
గర్వస్ఫూర్తి నపూర్వధర్మములు సం ♦ కల్పించుచున్నారు నేఁ
డుర్విన్ వీరికిఁ దొంటి దైత్యులకు నే ♦ మోభేద మూహింపగన్ ॥

వేంక—ఎందుల కీవృథావాగ్వ్యయము? పండితు లింతకుముందు చెప్పినట్లు పెద్దల నొప్పించనిదే యేకార్య మీదినములలోఁ గానేరదు.

శాస్త్రి—ఒప్పించుటకు మాఱు నొప్పించుటవలననే మనరిఫార మిట్లు తగులఁబడుచున్నది.

శ్రీని—రిఫారమేమిటి? డిఫార మనవయ్యా!

వేంక—పంతులుగారూ! మీరు తగు మనుష్యులై యుండియుఁ బ్రస్తుత సభాపతులయ్యు నిట్లు మర్యాదతప్పి వర్తించు టేమియు బాగులేదు.

దీక్షి—రిఫారమన్న సంస్కారమనియేకా! ఔను వారు సంస్కారపదము సార్థకము చేయుచున్నారు.

పండి—దీక్షితులు సెప్పినట్లు మనవారు సంస్కారము పేర సంఘమునకుఁ జిచ్చు వెట్టుచున్నారు. ఏదేని యొక క్రొత్త యేర్పాటు చేయ సమకట్టినప్పుడు శాస్త్రజ్ఞులసమ్మతిఁ దీసికోవలెను. దాన నల్వురు నామోదింతురు. ఇట్లు జరిగింతుమేని యెల్ల కార్యములు సానుకూలముగా సాగును. కాని వృథా వేగిరించి పదిమంది యాంతతాయులను గూడఁదీసికొని పెద్దగంతులు వేసిన నేమి ప్రయోజనము? దాన మూరెడెగిరి బారెడు క్రిందఁ బడవలసి వచ్చును.

శ్రీని—ఆచారములఁ గూర్చి చెప్పుచు నా నడుమఁ బ్రస్తుతధర్మములను జక్కగా నిరూపించి చర్చించినందులకుఁ బండితుల నెంతేని శ్లాఘింపవలసి యున్నది. ఈయన వాక్రుచ్చినట్లు విదేశగమనమును బాలవితంతూద్వాహములను ధర్మజ్ఞులయంగీకారము చేకొని సమయాచారముగా గ్రహింతము.

వేంక—ఒక బాలవితంతువులకే యననేల? వితంతువుల కందఱికి నన రాదా?

శాస్త్రి—ప్రస్తుతకర్తవ్యాంశము విదేశగమనము విడిచిపెట్టి విధవపెండ్లి సంగతి యిప్పుడెందుకు?

దీక్షి—నన్నడిగితేని యీ రెండును సమ్మతములు కావు. పండితులు తనపాండితీవిశేషమున విదేశగమనము నక్షతయోనికావివా

హోమములును సమర్థించెనేకాని యవి యెన్నఁటికిని వైదికజనస మ్మతములు కానేరవు. శిఖాయజ్ఞోపవీతములను త్యజించి మ్లేచ్ఛులతోఁ గలసి మెలసి మధుమాంసములు గ్రోలు వారెట్లు పరిశుద్ధు లౌట యెట్లు ? ఒకవేళ సన్నిహితముగానున్న బర్మాసీమకు వెళ్ళి వచ్చినవారి విషయములో నేమేని యాలోచింపవచ్చును. కాని యింగ్లాండు ముఖ్యదేశములకుఁ బోవువారివిషయము విచారించుటే యనవసరము.

శాస్త్రి—దీక్షితులు చెప్పినట్లు రంగూనులో మన దేశీయులు పెక్కురు పోయి పూఁటకూళ్ళ సత్రములు పెట్టి యున్నారు. వారు మన వలనే యక్కడ నాచారవ్యవహారములను గల్గి శిఖాయజ్ఞోపవీతసమేతులై పరిపూతులై యున్నారు. తొల్లింటి కళింగాది దేశములవలెనే నేఁ డాబర్మాదేశము కర్మభూమిగ మారినది. కావున నక్కడనుండి వచ్చినవారివిషయముమాత్ర మొక పక్షము ప్రాయశ్చిత్తము చేసి కల్పుకొన వచ్చును కాని—

ముకుం—కాని గీని యేమిటి ? ప్రాయశ్చిత్త మన్న వారికే ప్రాయశ్చిత్తముచేయ సిద్ధముగా నున్నాము.

శ్రీని—ఎందులకోయీ ! తొందరపాటు.

వేంక—శాస్త్రిగారేమి పీఠస్థులా లేక మహారాజులా ! అ వ్వారినే మేము లెక్కింపము కదా ?

దీక్షి—ఆఁ ఔను. వీరంతవారౌటకు సందియము లేదు. తమరు దేవు నహి గురువు నహి యను కూచిమతములోఁ జేరిన మహనీయులే కదా ?

మోహ—అయ్యా ! దీక్షితులుగారూ ! మీరు సెలవిచ్చిన యా మతమేదో గ్రహింపఁజాల కుంటిని.

దీక్షి—కూచిమత మన్న మీబ్రహ్మమతమే.

ముకుం—మామీ రెత్తుట యెందుకు ? బ్రాహ్మమతమని యంటకు నోరు తిరుగదా? శంకర మతమునకు సంకరమతమన్నఁ దమ రోర్తురా ?

శాస్త్రి—ఔను. మీ యూహబట్టి మా శంకరమతము సంకరమతము, రామానుజమతము పాముమతము, మాధ్వమతము మర్కట మతము నగుఁగాక, కాని మాయూహబట్టి బ్రహ్మమతము బ్రహ్మమత మెన్నటికిఁ గానేరదు.

ఆ॥ పంది నందియౌనె? ♦ పరికింప శునకంబు
సింగమౌనె ! శిష్ట ♦ సేవితంబు
బంధమోక్షణంబు ♦ భవ్య వేదాంతిక
మతము కెనయె బ్రహ్మ ♦ మతము గితము ॥

పండి—శాస్త్రీ ! నీ వసాధ్యుఁడవే ? అల్లయంధసంస్కారి యుపన్యాసము స్ఫురణకుఁ దెచ్చితివి. బ్రహ్మో మతమునకు నిజమైన పేరు బ్రాహ్మమతమే కాని తన్మతప్రవర్తకులగు బంగాళిగురువుల యుచ్ఛారణముఁ బురస్కరించికొని మెల్లవారు బ్రహ్మమతమనియె తలుచు పేర్కొను చుందురు. అట్టిచో దీక్షితులను “ నోరు తిరుగదా ” అని ముకుంద మంట క్రమము గాలేదు.

దీక్షి—వారి మతి క్రమముగా నున్నప్పుడుకదా వారి మతము తిన్నగా నుండును. ఈషణత్రయ విధేయులై యింద్రియలోలురై పేరుకీరుతులకుఁ బరుగులాడు ప్రాకృతులగు నీనవీన బ్రాహ్మమతస్థులేడ కేవలసములను పరమహంసలగు ప్రాచీన బ్రాహ్మమతస్థులేడ ?

కం॥ ఇల నీలకంఠ నామము
గల పిచ్చుకగాని నెమలి ♦ గానీ శివుతోఁ

మలయగుచు ననుచు నుబ్బుచుఁ
జెలఁగిన స్వారస్యమున్న ♦ చింతింపగన్.
తే॥ విధవలకు నేఁడు విభులను ♦ వెదికి తార్చు
పనికినై జాతి నీతులు ♦ వదిలి రింత
కంటె బ్రాహ్మసామాజికుల్ ♦ క్ష్మాతలమున
నుద్ధరించిన దేమొకో ♦ బుద్ధి నరయు.

మోహ—వృధాగా మావారి నిందింప నియతి కాదు. దాన వారి కేమి యు లోపము లేదు.

శాస్త్రి—(నవ్వుచు) మనబోంట్ల దానవుల కే కాని దానవారి కెవ్వుడును లోపము లేదు.

మోహ—సరే యిక్కడ మీపాండిత్యము పరిదర్శింప నక్కఱ లేదు. సూర్యునిమీఁద దుమ్మెగర వేయు వానివలె మన మెఱుకమాలి మొఱింగిన నేమి కొఱ ?

సీ॥ పరిపరిథమంబునఁ ♦ బరదేశయాత్రకు
దారితీసిన మహా ♦ దారు లెవరొ

ముకుం—బహుఘోరకృత్యమౌ ♦ సహగమనంబును
నిలుపు చేయించిన ♦ నిపుణు లెవరొ

మోహ—మన యనాధస్త్రీల ♦ ఘనదుఃఖములఁ బాపఁ
గంకణ మూను వి ♦ ఖ్యాతు లెవరొ

ముకుం—ఐకమత్యంబున ♦ కడ్డంకులౌ జాతి
మతముల మాయించు ♦ మహితు లెవరొ

మోహ—తే॥ మఱియు మన నాగరకతకు ♦ మార్గదర్శి
కులయి కడు వాసికెక్కిన ♦ యలఘు లెవరొ
యట్టి బ్రాహ్మ మతస్థుల ♦ యధికత మది
నెన్న నేరక తిట్టిన ♦ నేమి ఫలము ?

శ్రీని—కర్తవ్యాంశము విడిచిపెట్టి మనకేటికీయనవసరప్రసంగము ?

శాస్త్రి—అనవసర మేమి ? అందఱకుఁ గావలసినదే విదేశగమనము గూర్చి కొంత చర్చ జరిగినది కదా ! నల్వురు పెద్దలు వచ్చుదాక బ్రహ్మ మతము గూర్చి విమర్శింతము. మోహాన ముకుందుల మూలమున మనకు వారి మతము కాదుకాదు బ్రహ్మ మతము యొక్క మహాత్మ్యము కొంత విదితమైనదికదా ! మనము కూడ జన్నిదములు త్రెంచుకొని యీ మతములోఁ గలసిన బాగుండునని తోఁచుచున్నది.

మత్త॥ ఇష్టమైన జనంబుతో భుజి ♦ యింపనో రమియింపనో
కష్టమైన యనాదికర్మముఁ ♦ గట్టిపెట్టగ వచ్చుఁ బో
నష్టమించుక లేదు లాభ మ ♦ నంతమై కనుపట్టెడుస్
సృష్టిలో నిటువంటి సన్మత ♦ మెచ్చటైనను గంటిమే ॥

వేంక—జందెము లుంచుకొని మనము చేయుచున్న నిర్వాహక మేమి ? జందెములతోను బొట్టులతోనే మతమున్నదా ? అవి లేకున్న వారు సత్ప్రవర్తకులు కాఁజాలరా ! ఏటి కీయుడికింపుమాటలు?

పండి—నీచెప్పు జందెము, బొట్టు, జుట్టు మొదలగునవి కేవలబాహ్య చిహ్నములే కావు. వానికి నాంతర్యార్థము కూడఁ గలదు. ఇవి మనజాతిమతములకు నానవాలుగా నుండును. కావున నివి త్యజించుట దోషమే యగును. రక్షకభటులు లోకరక్షకము దుస్తులే ధరించుటకుఁ గారణమేమి? ఇచ్చ వచ్చిన దుస్తులు కైకొని వారు తమపని చేయఁగూడదా ? ప్రతి దేశస్థులకేమి ప్రతిమతస్థుల కేమి వేర్వేఱు వేషభాష లుండును. దానివలన నొండొరుల సులభముగా గుర్తించుచుందురు. కావున శిఖాయజ్ఞోపవీతపుండ్రధారణము ద్విజులకు విధాయకమే. అవి విసర్జించిన వారు

సమయచ్ఛేదము చేసినపాతకు లగుదురు. అనగాఁ బతితు లగుదురు.

మోహ—ఇవిలేనిదొరలకు నేమేనిలోప మున్నదా ?

పండి—దొరలమాట తురకలమాట కాదు. నేఁ జెప్పుచున్నది ద్విజాతులమాట. అందు మన బ్రాహ్మణులమాట.

ముకుం—గుక్క విడకుండ నింతయోపికతో సమాధానము చెప్పుచున్నారు కదా ? పండితవర్యా ! జాతివలన గల ప్రయోజన మేమి ?

వేంక—ప్రయోజన మెఱుంగవా ? మీజాతి మాజాతి గొప్పదని వాదించుకొంచు దొమ్ములాడుటకును, దదుపరి విదేశస్థులచే వెలితిగాఁ జూడబడుటకుఁ గాను.

పండి—జాతులవలననా? మనము చుల్కనగాఁ జూడఁబడుట. మనమైకమత్యాభావముననని తెలిసికొనవలయును. ఒకవేళ జాతులవలననే యైకమత్యాభావము గల్గుచున్నదని వాదింతురేమో ?

మోహ—అందులకు సందేహమా ?

పండి—ఈ జాతిభేదములు మనలోనే కావు. మనలఁ బాలించు తెల్లదొరలలో నెన్నిజాతులు నెన్నిమతములు నున్నవో యెఱుంగుదురా ? వారిలోఁగల ప్రభుజాతివారును దదితరులును సంబంధబాంధవ్యములు చేసికొనరనుమా టటుండ సరిగా భోజనప్రతిభోజనము లున్నవేమో పరిశీలింపుడు. మనలో నొక పది మతములు మాత్ర మున్నవి కాని వారిలోనన్ననో నూటడబ్బదియొక్కమతోపమతములు గలవు. కాని వారు మన వారివలె జాతిమతబేధములతోనే మగ్రగక దేశాభిమానపూరితులై తేజరిల్లుచున్నారు. దేశాభిమానమనగా రాజద్రోహముగా భావించుకొను మన దేశములో నీనాటికి నచ్చట నచ్చట

దృశ్యమగు నేమాత్రపు టైకమత్యమునకు జాతిమతములే యం కురములుగా నున్నవని లీవార్న రు దొరగారు సెలవిచ్చియున్నా రు. మన స్వాతంత్ర్యమునకు నిరోధకములుగా నున్నవి జాతి మతములే యని క్రీస్తు మతస్థులు చెప్పు మాటలకు భ్రమిం పవలదు. అయినను మనలో జాత్యుపజాతులు మతాంతరమ తములు బహుళముగా నుంటఁజేసి యొక్కింతవైషమ్యము లకు నేఁడు హేతుభూత మగుచున్నదన్నమాట వాస్తవమే ! అవి నవీనార్యమతస్థులవలెనొక్క మాటే తగ్గించుకొంటకుఁ బ్రయత్నించుట యసమంజసము కాని క్రమముగా వీలైనంత వఱకు నుపజాతులను దగ్గించుటయే యుక్తము.

ఉ॥ ఆరయ జాతిబేధ ముడు ♦ గంట నశించినదాక వృద్ధి గా
నేరమటంచుఁ జెప్పి యవి ♦ నీతు లుపేక్ష యొనర్తు రన్నిఁటన్
నీరధినిన్ దరంగములు ♦ నిల్చినఁగాని మునుంగమంచు న
త్తీరమునందు వేచి పలు ♦ దిక్కులుచూచెడి మూర్ఖులో యనన్॥

శ్లో॥ ఘటంభిత్వాం పటంభిత్వా
కృత్వావదా గార్ధభస్వరమ్
యేనకేనాపి హాయానా
ప్రసిద్ధః పురుషో భవేత్ ॥

అనునట్లు జాతమతము లేమిచేసినవి ? మనము ప్రతికార్య వి షయములో స్వార్థముత్యదించి శ్రద్ధాభక్తులు వహించి ధర్మపథ చ్యుతులము కాకుండఁ బ్రవర్తించెదమేని సకలలోపములు చ క్కఁబడును. ఇంతియేకాని జాతిమతములనువానిం బెద్దచేయు నార్యులను దిరస్కరించుట యవివేకమని యెఱుంగునది.

మోహ.—అది నార్యులలో నేభేదము లేదు. కాని మాధ్యమికులు తెచ్చి పెట్టిన తంత్రాంగము.

పండి—పోనీ. అవి కల్పించిన మన్వాదులు మాధ్యమికులే యనుకొన్న
వారు మాత్రము సాధారణులా?

ముకుం—ఆద్య లెట్టివారలైనను నాగరకతాదులందు నాధునికులతో
సరివత్తురని మేము నమ్మజాలము.

పండి—ప్రకృతి శాస్త్రములందును యంత్రనిర్మాణములందును నాధు
నికులు బహుకృషిచేయుచున్నవా రన్నమాట వాస్తవమే కాని
యింత మాత్రమ్మునఁ బూర్వికులను ధీ విశేషమ్మున వీ రతిక్ర
మించిరని చెప్ప వచ్చునా?

సీ॥ గ్రహణాదు లేవేళ ♦ గల్గునో కనిపెట్టి
పంచాంగసృష్టి గా ♦ వించినారు
ప్రకృతితత్త్వంబు లి ♦ ఱ్వది యైదుగ గ్రహించి
వరసాంఖ్య మతమును ♦ నెఱపినారు
దేవాలయాదులు ♦ దివ్యమ్ముగ రచించి
శిల్పకళలను బో ♦ షించినారు
రసవాదములు పెక్కు ♦ రహిఁ నేర్చి వైద్యాది
శాస్త్రప్రచారంబు ♦ సల్పినార
తే॥ వెండి వేదాంతవిద్యల ♦ విజ్ఞులగుచు
నిహపరంబులు సాధించి ♦ యెసఁగినారు
కనఁగ నటువంటి యాద్యుల ♦ కంటె నెందు
నధికులని చెప్పవచ్చునే? ♦ యాధునికుల॥

శాస్త్రి—అధికులనియే కాదు సమానులనియుఁ జెప్పరాదు.

శా॥ రాగద్వేషవిదూరులై మహితులై ♦ రాగ్యక్రియాదక్షులై
యోగాభ్యాస విశిష్టులై శ్రుతిరహ ♦ స్యోదంతసంవేద్యులై
మాగధ్వంసి విరించి కేశవపద ♦ ధ్యానైక పారీణులై
ప్రాగల్భ్యంబున నుండిరంచు వినమే? ♦ ప్రాచీను లుర్వీస్థలిన్॥

దీక్షి—తే॥ యోగ మభ్యాస మొనరింప ♦ నట్టివారు
నఖిల మంత్రములు గ్రహింప ♦ నట్టివారు
యాగముల నిష్ఠమె సల్ప ♦ నట్టివారు
వంద కొకఁడైన లేడంచు ♦ వారియందు.

ఉ॥ వారు రచించుగ్రంథముల ♦ న టివి వ్రాయకయున్న మానె త
త్సారమునేన్ గ్రహించెడి ర ♦ సజ్ఞులు ప్రాజ్ఞులు నేఁటికాల మం
దారయ నూటికొక్కరుఁడు ♦ నైనఁగలాడఁటె ? యెందుఁజూచినన్
వారల సాటివారు గను ♦ పట్టరు పుట్టరు పుట్టఁబోరిఁకన్.

పండి—ఈ కాలము లో వేదో యొక యపూర్వకార్యము నిర్వహించినం
గాని పేరు ప్రతిష్ఠలు రావను నుద్దేశముతో మంచి సెబ్బరల
నరయక తమకుఁ దోచిన రీతిగా సంఘసంస్కారము నేమి భాషా
సంస్కారము నేమి చేయుచు వృథా క్షోభ పెట్టుచున్నారు.

చ॥ తరచక వేదశాస్త్రములు ♦ ధర్మవిరుద్ధములై నకృత్యముల్
వెరవనిసల్పుచుందురు వి♦వేకవిహీనతఁ గొంద ఱగ్రజుల్
చిరతరవిప్రకర్మముఁ ద్య♦జించుటకా కతినిశ్చయస్థులై
సురయును మాంసభక్షమును ♦ శూద్రులయిండ్ల భుజింపఁజొచ్చిరే.

శాస్త్రి—
మ॥ ఎవరోకొందఱు వంగదేశజులు వే♦దైకప్రమాణంబులౌ
శివరామానుజమధ్వయోగిమతముల్ ♦ శ్రేష్ఠంబుగావంచుఁ జె
ప్పి విరోధించి మతంబులొండు లెగఁ గ♦ల్పింపగ నీదేశమం
దవివేకాత్ములు కొంద ఱామతములం ♦ దాస్థన్ బ్రవేశించిరే.

దీక్షి—
మ॥ సమరగ్రామణులైన మ్లేచ్ఛనృపులీ ♦ సర్వంసహాచక్రమున్
దమదైనట్టి మహమ్మదీయ మతమున్ ♦ స్థాపింప వేయేండ్లకా

లము హింసించిరి కాదె వేదమతముల్ ♦ మూర్ఖోండెనే వీరలే
డ మతంబుల్ మరి ద్రిప్పఁజేడ యిపిచూ♦డన్ దంభయత్నంబులన్.

ముకుం——మాపక్షము వారందఱు రాకపోవుటం గనిపెట్టి పండితులును వానికి చక్రరక్షకులై శాస్త్రియు దీక్షితులు చెలరేగుచున్నారు. ఇట్టి సమయములో మా మామయు సుబ్బారాయుడు నున్నచో నెంతలేసి వింతులు విడ్డూరములు పుట్టి యుండును.

శాస్త్రి——ఇదేమి సాంఘికవిషయచర్చ కాని రాజకీయాంశచర్చ కాదు కదా ? ఇట్టిచో నిం దెవ్వరియభిప్రాయము వారు వెల్లడించు కొంటలో నొక్కరిభయ మేమున్నది ? ఇంతకు నేటిపాడుసంస్కారముఁ బాటించుశిష్టు లుందురే ?

సీ॥ ఒకఁడు మున్బ్రొందిన ♦ సకియ నింకొక్కఁడు
కట్టుకొనుటయె సం ♦ స్కారమంట
దీక్షి——జందెముల్ దెగద్రెంచి ♦ జాతివారలతోడఁ
గలసి కుడ్చుటయె సం♦స్కారమంట
శాస్త్రి——పురుషులు తమతోడఁ ♦ బూఁబోఁడులను గూడ
సభకుఁ దెచ్చుటయె సం ♦ స్కారమంట
దీక్షి——పెద్దల గికురించి ♦ తద్దినాదివిధులు
సల్పకుండుటయె సం ♦ స్కారమంట
శాస్త్రి——తే॥మఱియు శిఖమూర్చుకొంట సం ♦ స్కారమంట
దీక్షి—— మద్యమాసంబుకొంట సం ♦ స్కారమంట
శాస్త్రి—— సంఘసంస్కార మీరీతి ♦ సాగుచున్న
దహాహా ! కలికాల మహిమ నే ♦ మనఁగవచ్చు.

ముకుం——(కోపముతో లేచి హుంకరించి) పోనీయని మే మూఱకొన్నఁ గొలందిని మీ యెగురుఁబా టెక్కువగుచున్నది. బాపురే.

ప్రచ్ఛన్నబ్రాహ్మమతస్థులమగు ప్రార్థనసామాజికులమని మమ్ము గుర్తింపలేదా ?

కం॥ కోపము రానేకుండదు
కోపము మరి వచ్చెనేని ♦ కోటీశులనేన్
రాపాడఁ జేసి విడుతుము
మాపంతము లెఱుఁగరొక్కొ ♦ మందప్రజ్ఞుల్.

పంఠి—ఏల ముకుందం ! ఇంత తొందర పడుచున్నావు ?

మోహ.—ఈ బుద్ధి మొదటిలోఁ దమకును దమవారికి నున్న బాగుండె డిది. దగ్గరకుఁ జేరఁబిల్చి "దాసరీ ! నీకన్ను లొట్ట" అన్నట్లు మా యెదుటనే మావారిని నిందించునీచుల నేమన్న ననవలసినదే ?

పంఠి—లోగడ స్వాములవారిని దూఱి రాలు విసిరినది తమ సామాజికుల పరితాపమే కదా ? ఎవర వీవు వారికిఁ గనబడకుంట స్వభావమే.

శ్రీని—విదేశగమనముఁగూర్చి మాటలాడుటకు వచ్చిన మన కీతగువులాటయేమిటికి? ఇందులో నెవ్వరును బ్రహ్మోలు కాలేదుకదా! వారి విషయము పరిసంగించుకొన్నప్పు డీఘూర్ణణమేటికి ?

పంఠి—తే॥ పన్ను లెక్కుడు చెల్లించు ♦ బాధకంటెఁ
దఱచుగావచ్చు కఱువు తొందరలకంటెఁ
గల్లరాప్లేగు సమకూర్చు ♦ గాసికంటెఁ
బరిజకు సంస్కార మెక్కుడు ♦ వంతదెచ్చె.

శాస్త్రి—

మ॥ భయమున్ భక్తియుఁ దారతమ్యమును వి ♦ శ్వాసంబు లేనట్టి దు
ర్నయులౌ వీరి నపూర్వనాగరకులన్ ♦ రావించుటంజేసి యి

ట్టి యనర్థం బొడఁగూడెఁ బండితులకౌ ♦ ష్ఠికి నిల్చుభాగ్యంబు నే
టియనజ్ఞాళికి లభ్యమానె ? నెస నె ♦ ట్టింపందగున్ వీరినిన్.

ముకుం——(లేచి హుంకరించి)

మత్త॥ చాలుఁజాలురె ! నోరుమూయుము ♦ శాస్త్రినామక మిమ్మిటుల్
దూలఁబల్కెదు ముందుచూడక ♦ లోటులేదిట మాకు నీ
శీలసంపద తెల్లమయ్యె వి ♦ శిష్టభాగ్యులతో నిసీ
కాలుదువ్వుచుఁ గంటకుండయి ♦ కయ్యమున్ బొడగింతువే.

శ్రీని——ఓహో !పాకము ముదిరినది. ఇంక నీనాటికి సభచాలించుటే స
మంజసము.

వేంక——(దిగ్గున లేచి) ముకుందా ! మోహావేశం లేచిరండి. ఇది మన స్థల
ముగాదు. స్థానబలమున జేసి వా రిట్లమువచ్చినట్లు పేలుచున్నా
రు. మనసమయము రాదా !

(అని వారిని రెండుచేతులతోఁ దీసికొని నిష్క్రమించును.)

పండి——నేను మొదట జెప్పలేదా ?

కం॥ తలబిరుసుదనము ముక్కలి
గల నవనాగరులతోడఁ ♦ గయ్యము మనకున్
సలుపన్ లాభముగలదే
నిలుపుటయే మంచిది సభ ♦ నేటికి నింకన్.

(అందఱు లేచి నిష్క్రమించును.)

ఇది తృతీయాంకము.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

## చతుర్థాంకము.

(జోగమ్మ సీతమ్మతోఁ బ్రవేశించును.)

జో—అమ్మో! అమ్మా! నామూలమున నెంతమందికి నంత సంప్రాప్తించెనే! నే నేమి నిప్పులు పూజచేసికొని పుట్టితినో కదే!

ఉ॥ పట్టపరీక్షఁ దేలి పిద ♦ పన్ మనపట్టణసీమ నిల్చి చే
పట్టి వకీలువృత్తి నెఱి ♦ వందలువేలు గడించి సొమ్ములన్
బెట్టి మదీయభర్త సుఖ ♦ పెట్టునటంచుఁ గణించియుంటి నా
కిట్టియవస్థ పట్టునని ♦ నేఁ గలనైనఁ దలంపనైతినే?

సీత—తే॥ గీ॥ ఎన్నినాళ్ళాయె జోగమ్మ ♦ యీవుపుట్టి
యెన్నినాళ్ళాయె నీవత్త ♦ యింటికేగి
యింతలోఁ గాపరంబూడె ♦ నే మొనర్తు
దెలియ నిల మన బ్రతుకులు ♦ తెల్లవాఱె.

నేను వలదు వలదని మొత్తుకొనుచుండఁగా మీ బాబయ్యగారు వారి తల్లిపేరు నీకుఁ బెట్టినారు. ఆ దేముహూర్తమున నామకరణము చేసిరో కాని నీకును నాపెరువలెనే యాపేరు సార్థకమైనది. ఓ నాకన్నతల్లీ! నాకన్నుల ముంగల జోగివై నీవు తిరుగుచుండఁగా నెట్లోర్తును? నాముద్దులకూనా! నావెనుక నా యంతదాననైతి వనుకొంటినే (అని వెక్కి వెక్కి యేడ్చును)

జోగ—నాయనమ్మకు నేమిలోపైనదే! నల్వురిబిడ్డల తల్లియై నల్వదవ యేటఁగదా పసుపుకుంకమునకుఁ దూరమైనది. ఆమె నదృష్టవంతురాలనియే చెప్పవచ్చును. నాపాపము బ్రద్దలై నన్నీగతికిదించినప్పుడు పాప మామెపే రేమిచేసినది? ఇది పెరవారు విన్న నపకీర్తి ముచ్చట.

క॥ పుట్టిన నొక మగకూనయు
గిట్టిన నాఁడంత నేను ♦ ఖేదింపఁజుమీ
బుట్టుదురు ముందుకంచును
నెట్టఁదలపోసియుంటి ♦ నేడిట్లయ్యెన్.

తే॥ పిల్లవాఁడైన నేను జీ ♦ వించియున్న
నొక్కతీరున నుండెడి ♦ దక్కట కట!
ఎట్లు వేగుదునో యింక ♦ నిలనుఁ జూడ
మెందు నావంటి ఘనఘోర ♦ దృష్టవతుల.

క॥ తలపోయఁ బసుపుకుంకము
వెలితికి వెండియుఁ దిలకము ♦ వెలితికిఁగానీ
తలఁకదుఁ దలఁ గొరుకుదురని
తలఁ దరగుటకంటె హెచ్చు ♦ తలఁ గొరుకుటపో.

సీ॥ ఒకపూటభోజన ♦ మూహింప నామీఁద
నుపవాసముల తఱు ♦ చుండవలయు
బ్రొద్దుటలేచిన ♦ మొదలుగాఁ బనిపాట్లు
తెంపులేకుండఁ గా ♦ వింపవలయుఁ
దలయంటుకొంటయు ♦ దలదువ్వుకొంటయు
నెలకొక్కతఱి లెక్క ♦ నెరపవలయు
మడికట్టుకొనువేళ ♦ మడిలేనివేళనా
తానుపంచలు మాత్రి ♦ దాల్పవలయు

తే॥ తల్లిదండ్రులకేకాక ♦ తద్గృహమున
మెలఁగువారికెల్ల నొదిగి ♦ మెలఁగవలయు
నిట్టి విధవ బ్రతుకుకంటె ♦ నెల్లగతుల
సహగమనమె మాబోంట్లకుఁ ♦ జాలనయము.

సీ॥ అపుడు లేచెడివారి ♦ కగుపడినను దప్పె
యుదయాదినే లేవ ♦ కున్నఁదప్పె
పిలుచువారలతోడఁ ♦ బలుకరించినఁదప్పె
యొప్పుగా నూఁకొన ♦ కున్నఁదప్పె
శుభకార్యములనర్థిఁ ♦ జూడఁబోయినదప్పె
యొకమూలఁ బడియుండ్చు ♦ చున్నఁదప్పె
యెరికే నెదురుగాఁ ♦ దారసిల్లినఁదప్పె
యొడలొంచి తిరుగక ♦ యున్నఁదప్పె

తే॥ ఇంటఁ గట్టిగ మాటాడు ♦ చుంటఁదప్పె
వెండి యందఱియెదుట న ♦ వ్విననుఁదప్పె
యిట్టిదప్పు లెన్నేన్గల్గు ♦ నట్టి విధవ
మనువుకంటె స్త్రీకి సహగ ♦ మనమె మేలు.

సీత—అమ్మరో! నీ విట్లంగలార్చుచున్న నాకడుపు దహించుకొని పో
వుచున్నది.

జోగ—తథాస్తు నీకడు పగునేను దహించుకొని పోవలసినదే? లేకున్న
నీమొద్దు బ్రతికి యేమిప్రయోజనము? కొఱివివలె మాయింటఁ
దిరుగుచు మాకు దరుగని దుఃఖము దెచ్చిపెట్టు నీదయ్యము స
చ్చుట మేలుకాదే?

సీత—ఇట్టి వెడమాట లాడుచు దురపిల్లినచో మాకు మఱింత యగ్గల
పుశోకము గూర్చినదాన వగుదువు. ఇక్లెంతసేపు వగిచిన నేమి

లాభము ? ఇట్టి వ్రాత యనుభవించుచున్నవా రెందఱు లేరు ? నీకేమి కూటికి లోటా ! గుడ్డకులోటా ! మేమందఱ ముండగా నీచేతఁ బనిపాట్లు చేయింతుమే ! ప్రొద్దుట లేచినది మొదలుగాఁ బొట్టకూటికై మనముందఱ దేవురుపడుచున్నవారి నెందఱినో చూచుచున్నాముకదా ? వారిని జూచియైన నీవోర్చుకొని యుండరాదే ? ఇంతకు నెవ్వ రేమిచేయఁగలరు ?

జోగ—గీ॥ కడుపు తీపిచే నొకవేళఁ ♦ గారవమునఁ
జూచినను దల్లిదండ్రులు ♦ నూతురేమొ ?
తక్కు వారేమిటికి ? దయ ♦ దలతు రంచు
వదిన మఱదండ్రి మాట చె ♦ ప్పంగ వలనె ?

క॥ జనకులు సల్లగ నుండిన
దనుక నొక విధమున సాగుఁ ♦ దదనంతరమం
దున దాసి ముండకంటెను
గనిష్ఠములగుఁ దల చెడ్డ ♦ కాంతల బ్రతుకుల్.

తే॥ తల్లి! యిఁకమీద జీవింప ♦ నొల్లనేను
జూడ నుయ్యియో గొయ్యియో ♦ చూచుకొందు
నాకొఱకు జాలిఁ బడకమ్మ ♦ నీ కడుపునఁ
గలుగలేదనుకొమ్మ జో ♦ గమ్మపట్టి.

సీత—ఇస్సిరో వచ్చినంతవెఱ్ఱి వెళ్ళబుచ్చుచున్నావు. నీజాడ నే నెక్కడను జూడలేదే! ఆపత్తు లేమి కాపురముచేయునా ?

జోగ—ఆఁ యట్లే యింక మా బ్రతుకులకు నాపత్తులతోనే కాపురముచేయ—

సీత—ఆత్మహత్య చేసికొంట యెట్టిదోషమో నీవెఱుంగవా యేమి ?

జోగ—నాది యాత్మహత్య యెట్లగును? అక్షరంబైన యాత్మకు జనన మరణంబులు కాని మఱేయవస్థగాని యున్న వే?

సీత—స్వఘాతమరణంబువలనఁ బుట్టుగతు లుండవు సుమీ?

జోగ—పుట్టుగతు లుండకుంటయే లెస్స. పుట్టువే లేకున్న నీయిక్కట్లు లును లేకుండునుగదా! ఇంతకుఁ బతితోఁ బోవునది సహగమన మగుఁగాని యాత్మహత్య యెట్లగు? ఇది మన సనాతనాచా రమే కా!

సీత—సతులమగు మనకు స్వాతంత్ర్యము లేదని తెలిసికొనుము నీయిష్టా నుగుణముగా నీవు వచ్చిన నది సహగమనం మనిపించుకొనునా? దానికిఁ బెద్దల యనుజ్ఞ దీసికొని శాస్త్రోక్తముగాఁ జితి పేర్చు కొని చిచ్చుఱుకుదేని యప్పుడగుగదా? నీ వనుకొన్న సహగమన మును దానివలన గల్గు శాశ్వతస్వర్గసౌఖ్యమును. ప్రస్తుత మాపద్ధతి కొందఱిప్రేరణమూలమునఁ దొరతనమువారు నిల్పు చేసియున్నారు. కావున నీయుద్యమము నరకలోకప్రాప్తికి సహకారియగుట దక్కనింతయు లాభంబు లేదు.

క॥ మును నీచేసినకర్మ
మ్మునఁ గియ్యది ప్రతిఫలంబు ♦ ముమ్మాటికి నీ
ని ననుభవింపక తీరదు
ఘనులైనయినఁ గట్టికుడుపు ♦ కర్మము తనయా.

ఈదినము శేషమ్మ వచ్చినఁ గొంత బాగుండెడిది. ఊబుసుపో కుండఁ జేసి మనవిచారనాగరి మఱచుచున్నది. (అని తెరవంక చూచి) ఎవరో వచ్చుచున్నసన్న గానవచ్చుచున్నది. ఇదిగో నది మన శేషమ్మయే.

[శేషమ్మ ప్రవేశించి వారివద్దఁ గూర్చుండును.]

శేష—(సీతమ్మవంకఁజూచి) ఏమి దొడ్డమ్మా! నీవు కూడ నశ్రద్ధ వ్యపడి విచారించిన జోగక్కను జూచువా రెవ్వరు? మొన్నఁ బరామర్శకు వచ్చిన నాటికి నేటికి నక్కయ్య యొక్కలాగుననే కన్నీరు మున్నీరుగా విలపించుచున్నదే?

సీత—నే నెంతని చెప్పుదును? ఏమిచెప్పినను దాని ధోరణియే దానిది. పోనీ నీవేమేని చెప్పి యోదార్చుము.

శేష—(జోగమ్మను జూచి)

క॥ అక్కరో! నీ విక్కరణిం
బొక్కిన లాభంబు గలదె! ♦ పోయినమగఁ డిం
కెక్కడ వచ్చును? విడువుము
మక్కువ; యది విడుచువారు ♦ మనుదురు సుఖులై.

క॥ నదిని బడు రెండు కట్టెలు
నది వేగము ననుసరించి ♦ నడిచెడి వేళన్
వదలక కూడున్ వీడున్
బదపదమున దాన నీకు ♦ వగవఁగ నేలా.

జోగ—శేషమ్మా! నీ సూక్తులు నాకించుక దుఃఖోపశమనంబు గావించినవి కాని యీశోకగండ్లకడలినుండి యెట్లు గడతేరుదునో యెఱుంగఁజాలకున్నాను.

శేష—ఈ నా డింటిలో మఱునాఁడు మంటిలో నుండు నీతనువు విషయమిం త చింతింపనేల? నైష్ఠిక గాలవై లోకోత్తరమైనబ్రహ్మచర్యవ్రతమునఁ జరింతువేని నీజన్మము సార్థకమగును. ఈ యవస్థయు నొకమేలు కొఱకే వచ్చియుండునేమో. ఇట్టింటిరని యన్యథా విచారింపకుము. ఇప్పటి నవనాగరికుల బోధలు పాటించి యిహపరంబులు చెడఁగొట్టుకొని యధోగతి పాలై పోకు

ము. పుట్టినింటికిని మెట్టినింటికిని గీర్తిరా సనాతనధర్మ ముపా సింపుము. నేను జిన్నదాన నైన నింతదూరము చెప్పుటకు నీ యందు నాకుంగలస్నేహభావమే యని యెఱుంగుము.

సీత—"గీ॥ అంకెలెఱింగి మాట ♦ లాడ నేర్చినపుడు
పిన్న పెద్దతనము ♦ లెన్న నేల ?
పిన్న చేతి దివ్వె ♦ పెద్దగా వెలుగదా."

అను వేమనసూక్తి నీయందు సార్థక మగుచున్నది. ఆసుందరమ్మ సహాధ్యాయిని వయ్యును నీకు దానిగౌరవంబు లబ్బలేదు.

శేష—(తెరవంక(జూచి) అదిగో సుందరమే కాబోలు మాటలో వచ్చు చున్నది. నాగుణములకు నాబుద్ధికిని మీరే మెచ్చుకొనవలె. అందఱివలె నేనేమి చదువుకొన్నాను ?

సీత—చదువుకొన్న మాత్రాన గొత్తగా బుద్ధి గల్గునే ? స్వతస్సిద్ధముగా నొంటఁ బుట్టవలెనుగాని.

సుంద—(ప్రవేశించి తనలో) ఈ దగడీబిచ్చ మిచ్చుటకే విచ్చేసినదే ? స రిసరి యింక నావచ్చినపని చక్కపడినట్టే యున్నది. అయినను స మయము చిక్కినదోఁ బ్రసంగము కదిలించి చూతునుగాక.

(అని వారిసమీపమునఁ గూర్చుండును.)

శేష—(సుందరమ్మవంకఁ జూచి) వదినా? యీ దినమేమి వేంకటేశము పంతులురాలేదా ? లేకే దేనిపనివడి నిన్ను నింతత్వరలో విడి చి పెట్టెనా ?

సుంద—ఔను. మాయమ్మ వేటొకపనిమీదఁ బంతులను బంపినది. నీవేమి వచ్చుట మానివేసినావు ? ఇంటిలోఁ దోచకుంట వలన నిచ్చటికి గొంకమాఱు వచ్చినాను.

శేష—మా పెద్దన్న యీ దినముండి పొమ్మన్నాఁడు. మనమూనాము పరామర్శించిన తరువాత మరల జోగమ్మను జూడలేదని చెప్పి నీకు ముందుగాఁ బదినిముసములై వచ్చియుంటిని.

[సేవకుండు ప్రవేశించి] సీతమ్మగారూ! మిమ్మొకసారి బాబుగారు రమ్మని సెలవిచ్చినారు.

సీత—శేషమ్మ సుందరమ్మలారా! నా వచ్చు పర్యంతము జోగమ్మను గనిపెట్టు చుండుఁడు. నే నొకగడియలోఁ దిరిగి వచ్చుచున్నాను.

(అని సేవకునితో నిష్క్రమించు)

సుంద—పాపము జోగమ్మవదినకుఁ జాలఁ గష్టము సంభవించినది.

శేష—ఔను. విధివశముచే వచ్చినదాని కెవ రేమిచేయఁగలము?

సుంద—తే॥ విధివశముచే సువాసినుల్ ♦ విధవలైనఁ
గ్రిమ్మఱ వివాహముల్ వారు ♦ గనుపు గొనఁగఁ
జెల్లునని పరాశరముని ♦ సెప్పెఁ గాదె!
యేటికీవంత జోగమ్మ ♦ యింక మనకు.

జోగ—కం॥ నీ వొక బాలవితంతువు
గావున నెటు చేసికొన్న ♦ క్ష్మాస్థలిఁ జెల్లున్
నావంటి దిట్టపోకల
కేవగఁ బాల్పడిన నవ్వ ♦ రే ద్విజకులజుల్.

సుంద—మొన్నటివఱకు నాకు నీవు చేసిన బోధలు నీవే మఱచి పోయినావా! అద్దిరా! యేమి యీ యింతలోనే నీ మతి మాఱి పోయినదే!

జోగ—మంచిలోనికి మాఱుట మంచిదే కదే! నాభర్త బోధలు మా నాయన యుపన్యాసములు పాటించి నీ వక్షతయోనివగుటఁ జేసి నీకప్పటిలో నట్లు హెచ్చరించి యుంటిని. కాని నన్నిపుడు

గట్టిగా నడిగినచో బాలవితంతువులకుఁ గూడఁ బునర్వివాహ విధి కర్తవ్యతిపక్షమేయని చెప్పుదును. ఇది కాక శిష్టాచార మునకు సనాతనధర్మమునకుఁ దప్పి వర్తించుటకు నామన సొప్ప రికింపదు. నిజముగాఁ బరాశరమహర్షి యాజ్ఞ యొసంగినచో మన పూర్వులేల యాచరణలోనికిఁ దీసికొనరాలేదు.

సుంద—పూర్వులు పునర్వివాహముల నామోదించి యాచరించియే యున్నారు. కాని యీ మధ్యకాలమునఁ గొందఱు పరిముఖు లు బయలుదేఱి నిషేధించినారు. ఇంతమాత్రమున స్త్రీపున ర్వివాహము లాగిపోవునా ?

శేష—వదినా ! పూర్వ మిట్టివివాహములు జరుగుచున్న దానికి దృ ష్టాంతముఁ జూపఁగలవా ?

సుంద—దమయంతీపునస్స్వయవరము చాటించుటలేదా ? ఇంతకన్న నిదర్శన మేమున్నది ?

శేష—మంచి నిదర్శనమే చూపినావు. స్వయంవరమిషచే నలుని రా వించుటకుఁ జేసిన తంత్రము కాని—

సుంద—కానీ గీనీ యేమిటి ! అదియొక వ్యాజమే యనుకొన్నను న యోధ్యరా జెట్లు నలునిరాజధానికి వేంచేసెను ?

శేష—భీమరాజు కూతురు దమయంతి పన్నిన యీ పన్నాగము గూ ర్చి యేమి వితర్కించెనో భారత మొకమాటయు తెలకింపము. పు నరుద్వాహము పూర్వాచార మైనచో నల్లుడగు కంసుఁడు మృతినొందిన పిమ్మట జరాసంధు డేల తనపుత్రికలవై ధవ్య ము గూర్చి విలపించి కృష్ణుతోఁ దలపడును?

సుంద—ఇది లేదని వాదింతువేని పునర్భువు మున్నగుసంజ్ఞ లేల విజ్ఞా నేశ్వరీయములోఁ జేర్పఁబడెను ?

జోగ—సుందరం! నీవు విజ్ఞానేశ్వరీయము మెప్పుడు తిలకించినావే? అమ్మ క్కా! యది సంస్కృతగ్రంథమేమో?

శేష—అక్కయ్యా! ఉపన్యాసములలో వినివినపించని విషయము లెల్ల నిబ్బరముగాఁ దానెఱింగినట్లు చెప్పుట సుందరమ్మ కభ్యాసము. అంతేకాని సంస్కృత మెఱుంగని దానికి విజ్ఞానేశ్వరము బోధ పడునటే?

సుంద—సరే! మీమాట యేల కాదనవలె? మనలో నిప్పటికిని కొన్ని దాక్షిణాత్యులలో నీయాచారము సాగుచునే యున్నది.

శేష—దారిలోని కింక వచ్చినావు.

తే॥ విధవ పెండ్లింట్లు తొలినుండి ♦ వెలయుచుండ
వచ్చు కొందఱిలందును; నేడు ♦ వారిలోనఁ
గులజు లగువార లది విచ్చి ♦ కొనుచునుండఁ
బెద్ద చేయఁగనౌనె? స ♦ ద్విజుల కెందు.

ఈయాచారము మనలో నేయుగమందైనను లేదు. దీనిని నిషేధవి వాహము క్రింద ధర్మజ్ఞులు చేర్చియున్నారు.

సుంద—వీరేశలింగముగారి యుపన్యాసములు వినలేదా? చదువలేదా?

జోగ—వారి యుపన్యాసములు తిలకించినాము. వానికం బ్రతియగు బ్రహ్మయ్యగారి వ్యాసములు పరికించినాము.

సుంద—ఓహో! ఆ బ్రహ్మయ్యవ్యాసములు సరే నా బ్రతుకు సరే! గొప్పవారిని దప్పులు పట్టుటవలన లోకులు తన్నుగూడ గొప్ప వానిగా భావింతురని భ్రమసి యేమేమో విమర్శనలు చేయు ట యుపన్యాసము లిచ్చుట యిటీవల నారంభించినారు. ఆతని వ్రాతలకుఁ గోతలకు మీరు మోసపోవలెనా?

జోగ—మే మనవలసిన మాటలు నీవే యనుచున్నావు. మా మాట

కేమిగాని నీవుమాత్రము బ్రహ్మయ్యగారి వ్రాతలకు మోసపో కుండ( బ్రవర్తింపుము.

శేష— వారి యుభయులకు గల తారతమ్యములఁ గని పెట్టుట మన బోంట్లకుఁ దగనిపనియని చెప్పిన నన్ను మన్నింతువుగాక. మన ము తగినంత చదువుకొన్న వారమైనప్పుడుగదా! యిట్టి చర్చలకుఁ దిగుట. లేనిచో నిది యధికప్రసంగ మనిపించుకొనదా! ఇంతకు బ్రహ్మయ్యగారు చేసిన మహాపరాధమేదో తెలియఁజా లకున్నాను. ఇట్లంటినని నేనేమో యీ బ్రహ్మయ్యగారిని బూ సికొని వచ్చుచున్నానని భ్రమింపకుము; ఆయన నాకేమి మేనత్త కొడుకయి వీరేశలింగముగారు కాకపోలేదు. కాని నిజము నిల్కడమీఁద బయల్పడును.

సుంద— వీరేశలింగముగారి నృత్తివిధానముతో మన కేమిపని? ఆయన చేపట్టిన యుద్యమము ఘనమైనదానాకదా! యనునట్టియంశము మనకుఁ గావలసి యున్నది.

శేష— మేము చెప్పుచున్నది యిదే!

సుంద— శేషమ్మా! నీయీచమత్కారపుమాటలం గట్టిపెట్టుము. ఇం చుకసేపు నిదానించినట్లు నభినయించి) జోగమ్మవదినా! యిటు వంటి సమయములో నడుగ రానిదే యయినప్పటికిని కోపగింపవే ని నిన్నొకటి యడిగి నాసందేహము దీర్చుకొనఁ దలచియున్నాను.

జోగ— అట్లే యడుగుము. మనలో మనము కోపగించుకొనవలసినం త యవసరమేముండునే?

సుంద— ఎన్నఁడు లేని యీవైరాగ్యము నీకెట్లు పుట్టినది? ఇది నైజము గా సంకురించినదని నమ్మఁజాలను. నీవేమి వయసు చెల్లినదా నవా? కావు. పిల్లలా లేరు. నీకింత విరక్తి పుట్టుటకు నాకబ్బు రముగా నున్నది. నీవేమో పునర్వివాహము గావించుకొని మా

బోంట్లకు మార్గదర్శకురాలుగా నుండునని కొండంత యాశతో నుంటిని. ప్రస్తుతదుఃఖాతిశయముచేత నీవిట్లు శేషమ్మతో పాటు ఛాందసపు మాటలు చెప్పుచున్నావే కాని రామదాసుభార్యవైన నీకొక్కరు మంచి సెబ్బరులు చెప్పవలెనా? నీవు నీలో తెలియనిదని లజ్జించి వెనకకు నిప్పటిలోఁ దగ్గుచున్నను మీబాబయ్యయు నంతకంటె మీయన్నయ్యయు నూరకుందురా? తక్కినవారిపరిసక్తి మన కేమి ?

కం॥ కొందఱు హర్షించుటయును
కొందఱు గర్హించుచుండు ♦ గొాద నేపనికే
నందఱ మెప్పింప మనల
నందఱఁ బుట్టించు బ్రహ్మ ♦ కైనను దరమే ?

ఎవరి సదుపాయములను వారు చూచుకొని స్వేచ్ఛగా జనులుండవలసినదే కాని వీ రేమియనుకొందురో వా రేమియనుకొందురో యని వెనుతీసిన నేకార్యమేని చేయఁగలమా ? ఇంతకు నీ వేమి వయసుచెల్లినదానవా కావు పిల్లలా లేరు ? ఇట్టిచో నెందుకని నీకీవిరక్తి ?

జోగ—— “ శ్లో॥ పితారక్షతి కౌమారే భర్తారక్షతి యౌవనే
పుత్రోరక్షతి వార్ధక్యే నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి॥ ”

అను శ్లోకార్థముబట్టి స్త్రీజన్మమెత్తిన మనకు స్వేచ్ఛ యనునది యెక్కడనైన యున్నదా ? స్వేచ్ఛగా విహరించిన సుందరులను స్వైరిణులనియు సామాన్యలనియు లోకము గణింపదే ? ధర్మజ్ఞులసమ్మతి లేనిదే——

సుంద——“ భర్తారక్షతి యౌవనే పుత్రోరక్షతి వార్ధక్యే ” అను వా

క్యముల బట్టియే మనము వివాహ మాడవలసియున్నది. ఎట్లం దువేని మనము యౌవన వయస్కులాండ్రము గాబట్టి భర్త నొకనిఁ జేపట్టవలసియున్నది. వార్ధక్యములోఁ బుత్రరక్షణము క్రింద మనముండవలసినవారము కాబట్టి దానింబట్టి చూచినను మనము పరిణయమును గావించుకొంటయే సమంజసము.

శేష—బలే! బాగుగా నర్థముతీసినావే? కౌమార యౌవన వార్ధక్యావస్థలందు పితృభర్తృపుత్రులు క్రమముగా స్త్రీలను రక్షించవలసినదనియాశ్లోకము విధించుచున్నది. ఇందెవ్వరేని లోపించినప్పుడు వారిస్థానమున సన్నిహితబంధువులు రక్షించవలసినదని ధర్మశాస్త్రములో వ్రాసియున్నది. దేవన్యాయానుష్ఠానము లోపించిన యీకలిలో భర్తలను బోగొట్టుకొన్న నారీమణులు జనకుల సదనములకుఁ దిరుగఁ జేరవలసినదని స్మృతికారులు విధించియే యున్నారు.

సుంద—ఈఛాందస శ్లోకములు మన శోకమునకై కల్పింపఁబడినట్లు నాకుఁ దోచుచున్నది. ఇంతేకాని స్త్రీలకు స్వేచ్ఛలేదను టేటి మాట? పురుషులేమి బొష్టునమాణిక్యము బెట్టుకొని పుట్టినారా యేమి?

శేష—ఔ నక్కే. పురుషులు భరించెడివారు. స్త్రీలు భరింపఁబడెడు వారు. కావునఁ బురుషులకు స్వేచ్ఛ స్వభావసిద్ధము.

సుంద—ఇటువంటిమాటలు చెప్పుకొని తృప్తిఁ బొందుటవలననే మనము వంటింట్లలోఁబడి బానిసలకము ననుభవించుచున్నాము. ఇంకను మనవారికి బుద్ధిరాలేదు. ఒకమారు దొరసానుల వైభవము గన్నెత్తి చూచిన నీమాటలు చెప్పకుండెడివారు కదా?

తే॥ పూర్వమునుండి గలదు పూ ♦ బోషులకును
స్వేచ్ఛ కాని యీననుమ నా ♦ మ్లేచ్ఛపాల

నైకమహిమఁ గొన్నాళ్ళది ♦ యంతరించె
నిదియెఱుంగక వాదింతు ♦ రేమిచెప్పుదు ?

శేష—వదినా! నీయభిప్రాయముబట్టి దొరసానులేమో సుఖపడుచున్నారనియు మనస్త్రీలుమాత్ర స్వేచ్ఛలేమి సంకటపడుచున్నారనియు స్పష్టపడుచున్నది. ఇది వట్టిభ్రాంతి. మనవారు మనలను బుష్పవతులుగాఁ జూచుకొనుచున్నారు. మనకై మన పిల్లలకై కాదే మగవారు పడరానిపాట్లు పడి నలుగుచున్నారు. ఇట్లు పురుషులు భృత్యులవలె గాసిపడుటవలననే మన మెండలో వానలోఁ దిరుగకుండ హాయిగా భవనములలో మెసలుచున్నాము. జోగక్కయ్య చదివినశ్లోకముబట్టియే మనకుఁ గల సౌఖ్యసంపద గ్రహింపవచ్చును. మనలను మనమగవారు సర్వావస్థలయందు భరింపవలసినవారై యున్నారు. ఇంక నీ చెప్పు దొరసానుల యవస్థ నాలింపుము. భర్త లేనప్పుడు తమ్మొదాము పోషించుకొనవలసియున్నది. పురుషులవలెనే కొన్నికొన్ని సమయములలో బహుళకష్టము లందుచుందురు. కావున స్వేచ్ఛయన్నదే యెన్నటికిని సుఖకరము కాదు. అందు మనస్త్రీలకు బొత్తిగా సుఖదాయకము కానేరదు. ఎట్లందువేమో విను. పెద్దల పోషవర్గములోనుండి చదువుకొనుచున్న సమయములో నున్న సౌఖ్యము పురుషులకుఁ బెద్దవారైనచో నుండునేమో కనుంగొనుము.

సుంద—పంజరములోని చిలుకలవంటి సౌఖ్యమే మనము చెందుచున్నది. (కొంతసేపు ఆగి) ఎక్కడకుఁ బోనక్కఱలేదు. మన భారతఖండములోని మళయాళదేశము నొకసారిఁ జూచివచ్చిన మీసందేహము లన్నియు దీఱిపోవును.

జోగ—స్వైరిణీవృత్తియే సంసారులకు సమంజసమని మనము గణింతు మేని మళయాళమువఱకుఁ బోవలెనా? మనయూరిలో భోగవు సానులు లేరా?

శేష—సతీమణుల కెన్నటికిని స్వేచ్ఛనవలంభింపవలసినది కాదు. సాను లవలె సంచరింపఁదలచికొన్న వారికిఁ జెప్పజాలముకాని

క॥ శ్రీరామాయణమున సీ
తా రావణ వాదనంబు ♦ దగఁ జూచితివే
నీరీతి నుచ్చరింతువె?
తేరగ వాదింతు వన్ని ♦ తెలిసిన భంగిన్.

సుంద—ఏమని చెప్పియున్నది?

జోగ—తనకు రావణుని దగ్ధము చేయునంత శక్తి గల్గియు స్వాతంత్ర్య ము లేమి ననగా భర్త్రాజ్ఞ లేమి నుపేక్షింపవలసివచ్చినది. అని సీతాదేవి రావణునితోఁ జెప్పి వానిని ధిక్కరింపలేదా?

సుంద—ఆవాక్యములు కవిసమయోచితములుగాని ప్రమాణములా?

శేష—బాపురే యవి సమయోచితములా? మన నవనాగరికుల మా టలు మాత్రము ప్రమాణములా?

సుంద—మాటకు ముందుగా నవనాగరికులని సంస్కారప్రియులను నిరసింతువు. ఇస్సిరో! ఇదేమో చతురతయని యనుకొనుచున్నా వు. ఈకాలములోఁ బురుషులలో నూటికిఁ దొంబదిమంది యిం తో కొంతో నవనాగరికపద్ధతుల నవలంబించుచునే యున్నారు. ఇప్పటి మనప్రసంగముల నేమేని పత్రికలలోఁ బ్రకటింతు వేమో! సంస్కారులు గర్హింతురు సుమా!

జోగ—సంస్కారులెన్నడు గర్హింపరు. సగము తెలిసి తెలియని కుహనా సంస్కారులు నిరసించిన నిరసింతురుగాక.

శేష—ముందుకునామాట మాంచుకొనవచ్చును. కాని సంస్కారపదము చెవిలోఁ బడెనేని సీతమ్మదొడ్డమ్మ యిప్పుడె చెలరేగును?

[అంత సీతమ్మ ప్రవేశించును.]

సీత—పాపము మిమ్ముఁ జాలసే పుంచివేసినాను.

శేష—ఇంటికిఁబోయిమాత్రము మే మేమిచేయునలె? సుందరమ్మ రాకవలన సుఖముపోవుచున్నది.

సీత—సుందరం! ఏవిషయముగూర్చి ముచ్చటించుకొంచున్నారే?

సుంద—ఏమిలేదత్తయ్యా! మన శేషమ్మ మాటలకేమిటిలే. తానొక మాటకారి ననుకొని యేమో మాటాడుచుండును. నాకు సెలవిప్పించుము. పోయివచ్చెదను.

సీత—ఏమిది నేను రాఁగానే లేచుచున్నావు. మఱొక్కింతసేపు జాగుచేసివచ్చినను బాగుండెడిదేమో?

సుంద—సరి సరి బాగున్నది. మీరాకకు నాపోకకు సంబంధమేమున్నది? ఈ దినము మాయింటిలో మీటింగు కాదు సభ యొక్కటి మాయమ్మగారు చేయుచున్నారు. నేను ముందుగాఁబోయి యందులకై తగినయేర్పాటులు చేయవలసియున్నది.

శేష—ఔను మాయింటికిఁగూడఁ జీటి వచ్చినది.

సుంద—అందులో మీసంతకాలు కనుపించలేదు. మీకు రానిష్టము లేక పెట్టియుండరు కాబోలు!

శేష—నిజముచెప్పిన నిష్ఠూరము చేయుదువేమో! మొన్నను మీతో సభకు వెళ్ళినందులకే మాయన్నయ్య సోమనాథము చాలఁ జివాట్లు పెట్టినాడు. ఈదినము మీరంపిన చీటిని జూడఁగానే చాలఁ జీదరించుకొని యది తెచ్చినవాని నోనాడి వెడలఁగొట్టినాడు.

సుంద—కొట్టుటొక్కటి తరువాయి చేసినాముకాబోలు? మీయన్నయ్య
యేమిచదువుకొన్నమూర్ఖుఁడువోలెఁ గనుపట్టుచున్నాఁడే?
సీత—అతఁడా మనమూ సుందరం! చెప్పుము. ఆడంగులకు సభలేమిటే?
విధవావివాహచర్చకేగా?—ఇందాక మాయాయనతో నాకు
నీచర్చయేతగిలి చాలసేపు వాదించి వచ్చినాను.
సుంద—(వెలవెలపోయి) నాచర్చయేమిటి?
సీత—నీచర్చగాదు నాచర్చగాదు. విధవచర్చ.
శేష—(నవ్వుచు) దొడ్డమ్మా! ఇంతవఱకు నిక్కడఁబడినచర్చయు నదే
కాని సుందరమ్మగారింట సభ విదేశగమనవిషయమై యుండు
నని యూహింతు.
సుంద—(కోపముతో) ఏదయిననేమి? మీరు రాదలచుకొననప్పుడు.
ఆఁడువారికి సభలన్న మీకు బూతుకదా!
శేష—(చిఱునవ్వుతో) ఆఁడువారిపదము మీయమ్మ వెంకుబాయమ్మ
సార్థకము చేయఁదలచుకొన్నదేమోకాని యాట పాట రాని మా
బోటివారు వెళ్ళి యేమిచేయవలె?
సీత—భళీ! శేషమ్మా! నీసమయస్ఫూర్తిని మెచ్చుకోకతీరదు. నీసద
సద్వివేకసంభాషణము వినినఁగొలంది వినవలెననియే యున్నది.
సుంద—మీలో మీరు మెచ్చుకొంట చాలసరసముగానున్నది. మీ
యందఱకు జవాబుచెప్పశక్తి నాకడలేదు. శేషమ్మ క్రిందుమీ
దుఁ జూడకుండ నెంతపెద్దవారినైనను జుల్కనచేసి మాటాడుట
దానికి నైజమయిపోయినది. తగినట్టుచెప్పువారున్నఁగదా! ఈ
నైజాలు—
సీత—మొదటిలో మీప్రవర్తనబాగున్నదే? మీయమ్మకు వచ్చినన్ని
యేండ్లెవ్వరికి వచ్చినవి? గుట్టుమట్టుగానుండక సభలుచేయుట
పైపెచ్చు రానివారిని గేళిగొట్టుట యుక్తముగానున్నదా?

చ॥ సతుల కదేటికే సభలు ♦ సానులవోలెను గీతనృత్యముల్
క్షితిఁ బచరింప నేమిటికొ! ♦ సిగ్గును మొగ్గును వీటఁబుచ్చి దు
ర్మతులయి పాడుగాదగునె? ♦ మానితధర్మము స్త్రీలజాతికిన్
బతుల నతంబుగొల్చుటని ♦ ప్రాజ్ఞులు చెప్పుచునుందు రెల్లెడన్.

శేష—

చ॥ నెఱవుగ నాల్గువిద్యలను ♦ నేర్చినవారె యుపన్యసింపఁగా
వెఱచెద రిట్టివో మనకు ♦ జేలఁబకేటికనో! వృథాసభల్
నెఱపుట మానహాని మొగి ♦ నీల్గుట పూర్వపుసాధ్వు లిట్లు పెం
పఱఁ బలుపోకలం దిగిరె? ♦ వ్యర్థముచేయఁగనేల జన్మముల్.

సుంద—ప్రస్తుతవిద్యాధికులందఱును గాంతలను నెల్లసభలకు రప్పిం
చుటయు వారిచే సభలు చేయించుటయు దేశోపకారమని చా
టుచుండలేదో! లేక మీరు వారికంటె దొడ్డవారో!

శేష—అందఱికిఁ దెచ్చిపెట్టకము. కొందఱిప్రబుద్ధులకే యిట్టివిపరీత
బుద్ధులు పుట్టుచున్నవి.

చ॥ సతులకు స్వేచ్ఛనిచ్చి వ్యభి ♦ చారము వృద్ధిని జేయఁజూచిరో
మతిచెడి వీరు క్రైస్తవుల ♦ మాడ్కి సనాతనధర్మపద్ధతుల్
క్షితిని నగోచరంబుగను ♦ జేయఁదలంచిరొ! కట్ట! వీరి కి
ట్టి తగనిబుద్ధి నేరక ఘ ♦ టించిన దైవము దూఱఁగావలెన్.

సుంద—ఈదిన మిక్కడికి గడ్డికఱచివచ్చినాను. వచ్చినందులకు గొప్ప
బహుమానము జరిగినది. (అని లేచి వెళ్లిపో సమకట్టును)

శేష—ఏమిటోసీ! అంతకోపగించుకొని వెళ్ళుచున్నావు. నిన్నేమన్నా
రము. "పుత్రపుత్రమతి జిహ్వాజిహ్వారుచి" అనునట్లు ప్రతిసంగ
తిలో నందఱికొక్కటే యభిప్రాయముండదు. కాబట్టి యెవ్వరి

కేదో చినట్లు వారు వాదించినాము. ఈమాత్రముదానికి మొగ
ము చిట్లించుకొంట బాగు లేదుసుమా.

సుంద—(జవాబుచెప్పక యటనుండి తరలిపోవును.)

సీత—పోనీ వెళ్లనీ! దాని కేదోపనియున్నదంట. శేషమ్మా! పొద్దుట
లేచి మీాయక్క గుక్కడునీళ్ళు త్రాగలేదు. నీవు కూర్చుండి
మాటాడుచున్న నేదేని మెంగిలి పడునేమో?

(తెరలో)

ఏమమ్మా? మీామాటలే మీావికాని నాసంగతిఁ జూడకున్నారు.
సుమారు మూడుగంట లయినది. లేతురా? లేక నన్ను దిని వెళ్ల
మందురా?

సీత—జోగమ్మా! అదిగో. మన వంటవుట్టి తొందరపెట్టుచున్నాడు.
నిన్నరాత్రికూడ సరిగా భోజనము చేసినావుకావు. లేవమ్మా
లే. (అని చేయిఁబట్టుకొని లేవఁదీసి) శేషమ్మా? నీవుకూడ
మడిగట్టుకో. కొంచెము ఫలాహారము చేయుదుగాని. నీమాా
లమునసైనఁ గొంచెము తినునేమో చూతము.

(అని యిద్దరను దీసికొని నిష్క్రమించును.)

ఇది చతుర్థాంకము.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

## పంచమాంకము.

[వేంకటేశము ప్రవేశించును.]

వేంకట.—(తనలో) మాకాసలనాఁటివారిలోఁ బెండ్లియన్న మాటలతోఁగాని మాటలతోఁ గాదుకదా? ఇంక మాశాఖలోని కన్య లభించుట స్వప్నవార్త. ఆజన్మముగా నిట్లుండి చెడిపోవుటకంటె సుబ్బరాయనికిఁ దక్కకుండ సుందరమ్మను వలలో వేసికొంటయే కర్తవ్యము. నరసింగరాయని యభిప్రాయమేమి వెంకుబాయమ్మ యభిప్రాయమేమి సుబ్బరాయని కీవలెననియే యున్నది. కాని నా యదృష్టవశంబున సుందరమ్మకుమాత్రము వాని మీఁద వలపు లేనట్లు తెలిసికొంటిని. ఇదిటుండఁ గలసివచ్చిన సంబంధములు గూడఁ గాళ్లఁ దన్నుకొని సుబ్బయ్య సుందరమ్మకోసమే కాచికొని యున్నాడు. నాతోఁ జేసిన రెండుమూఁడుసా సంభాషణములోను దానేమో కాపురముచేయనిసుందరమ్మను జేసికొనవలెనంట. నే నేమో కాపరముచేసికొన్న జోగమ్మను జేపట్టవలెనంట. ఆహా! యేమీా యీా లోకమర్యాద. తమ కారోగ్యము తమ కైశ్వర్యమును వారే కాని యెదుటవారి విషయము విచారింపరు గదా? ఇదెల్ల స్వార్థపరాయణత్వప్రభావమే. ఒకరికిఁ జెప్పుటకే గురువులు కాని తా మాచరించుటకు మాత్రము కారు.

"దిగు దిగు మనువారు కాని దిగువారేరీ" అను సమస్య నాకిప్పటిలో స్ఫురణకు వచ్చుచున్నది. వ్యభిచారదోష మంతగాఁ బాటింపని ఖండాంతరులకు క్షతయోనికావివాహములు చెల్లినవేకాని నీతిసింధువులగు హిందువు లేమని యవి యంగీకరింతురు? అందులో నగ్రవర్ణములోఁ బుట్టినవా రెట్టికర్మాచరతి పెండ్లిండ్లకు లోఁబడుటకంటె మానుకొంటయే సర్వోత్తమము.

ఉ॥ "వ్రాసెను నూటికెక్కుడుగ ♦ గ్రంథములన్ స్వజనోపకారియై
వేసె వితంతు పెండ్లికిని ♦ విస్తృతమున్ మహాంధ్రసీమలో
జేసె నదెట్టివారికిని ♦ జేయఁగరాని విశేషకృత్యముల్
భాసురకీర్తివంతు లగు ♦ పంతులతో సరివార లుందురే"

అని సుబ్బయాదులు వీరేశలింగముగారిని వేనోళ్లఁ బ్రశంసింతురే కాని వినాయకుని జేయఁబోఁగాఁ గోతియైనట్టు లాయన తొందరపాటువలననే వితంతూద్వాహోద్యమమునకు నిశ్చయముగా భంగము సంభవించినదని నాయభిప్రాయము. ఏదెట్లయినను సుందరమ్మను స్వాధీనపఱచుకొంటయే సమంజసము. ఆస్తితో పాటు దానిని లేవదీయవలెనన్నఁ దప్పక జందెములు ద్రెంచుకొని బ్రహ్మసామాజికుండఁ గావలసియున్నది. ఇస్సిరో! బ్రాసు పెండ్లిచట్టము నొందఱు మూఢమతావలంబకుల రాద్ధాంతసిద్ధాంతములచే నిప్పటిలో వెన్కఁబడినదికాని యది దొరతనమువా రంగీకరించిన వో మాకొంట్లకుఁ జాల సదుపాయముగా నుండెడిదిగదా! ఇప్పటివలె నెప్పటికని ప్రచ్ఛన్న బ్రాహ్మమతస్థుండనుగా నుండియే నాకార్యము కొనసాగించుకోవలె నని యుపేక్షించుచున్నానుగాని బహిరంగముగా హిందూమతమునుండి విడిచిపోవలెనని నా కంతయాతురము లేదు. ఏలయనఁగాఁ బండిత

శివనాథశాస్త్రి సెలవిచ్చునట్లు బ్రాహ్మసమాజముమీఁదఁగారణాంతరములచే లోకులకిదివఱకే చాలకోఁతబుట్టినది. పోనీ యార్యసమాజములోఁ జేరుకొందమన్న నీకృలమీఁదఁ దొల్లింటి మొగలాయిప్రభువులెట్టిగుఱి గల్గియుండిరో యట్లే యీసామాజికుల మీఁద దొరతనమువా రొకచిరికన్ను వేసియున్నట్లు వినికిరి. ఈకారణములవలన నాకేమియుఁ బాలుపోకుండనున్నది. (అని యొక్కింత యాలోచించినట్లు నటించి) జోరా! యేమి నామందబుద్ధి! ముందుగా సుందరమ్మ డెందమెట్లున్నదో పరీక్షింపకయే నాకది స్వాధీనమైనట్లే యింతదూరము వృథా మతిమాలి చింతించుచున్నాను. (తిరుగ నొక్కింతసేపాగి) సరి సరి నామతి సంతకు బోయినట్లే యున్నది. పంతులగారీదినమే సాయంకాలము $5\frac{1}{2}$ గంటలకు వేంచేయుచున్నారనియు నాయన నుత్సవముతో నూరేగించి యింటికిఁ దీసికొనిరావలసియున్నదనియు సరసింగరావేమి వెంకుబాయమ్మయేమి మరిమరి చెప్పినారుకదా! చేయఁదలఁచుకొన్న పద్యములా పూర్తి చేయలేదు. చేసియుంచిన మంగళహారతిపాటయా సుందరమ్మచే నింకను వల్లింపించుటే లేదు. ఎప్పుడీ పనులన్నియు ముగించుకొని యుత్సవమునకై పోఁగల్గుదునో తెలియదు. ఇక్కడకే సుందరమ్మ చనుదెంచిన పక్షమున నాకన్నిటికిని సదుపాయముగా నుండెడిది. ఆమోహనవల్లిని జంకులేక మనసారఁ గౌఁగిలించుకొనుభాగ్య మెన్నటికి సంప్రాప్తించునోకదా!

[అంతట సుందరమ్మ ప్రవేశించును]

**వేంక**—ఓహో! ... ! ఏమోపనిమీఁద వచ్చినట్లున్నది. మంగళహారతిపాట నేర్చుకొంటకేనా యీరాక?

సుంద—చిత్తము. అందుకోసరమే మాయమ్మపంపఁగా వచ్చినాను. మఱియు వేగముగాఁ దెమిలిచికొని మీరు మాయన్నయ్యతోఁ గలసి నల్వురిని బిల్వవలసియున్నదని చెప్పమన్నది.

వేంక—ఆఁ-అట్లేకానిత్తము. ఇంకవ్యవధిలేదు. కాఁబట్టి నీమట్టుకు నీవే యీకాగితములోనున్న పాట స్వరయుక్తముగావల్లించుకొనుము.

సుంద—సరే యట్లేవల్లింతునులెండు. (అని కాగితముచూచి యొకమాఱు చదువుకొనినట్లు నటించుచు) పంతులుగారూ! మొన్న శ్రీనివాసముపంతులగారియింటవద్ద జరిగిన సభలో నేమితేలినది?

వేంక—జనార్దనపండితు లెట్లో కష్టముమీఁద విదేశగమన మంగీకరించినాఁడు.

సుంద—మఱేమిప్రాయశ్చిత్తాలఘోష లేదుకదా!

వేంక—అదిమాత్రము నున్న. ఆపండితులమాటయన్న మన యూరిలో నల్గురకు గుఱి. అందులో మీనాయన కాతఁడన్నఁ బక్కబెదురు. లేనిచో సంఘమును మెడ్డివేసి నడ్డికట్టి నిల్చిన నెవ్వరేమి చేయఁగలరు?

సుంద—ప్రాయశ్చిత్తవిధాం మేదో తెలియఁజేసిరా?

వేంక—అది మీగురువులువచ్చి నిర్ణయించవలెనంట.

సుంద—సరి సరి "కాచ్చుతక్కువ గాబరా యెక్కువ" అన్నట్లు నిన్నటిసభవట్టిదంపుగలాగు కనుపించుచున్నదే. ఈనిర్ణయ మొకరు చెప్పటకేమున్నది? మాలో గురువు లూరకవచ్చినప్పుడే యొడలెల్లఁ దెగఁ గాల్చివేయుచుందురు. ఇంక నిట్టిసమయములలో నెట్లుండునో!

వేంక—ఓహో! పంచముద్దరల సాంప్రదాయము మీదేనా? మీది రామానుజమతమును మంచిదనిపించుచున్నది. నరసింహారావు నిర్ణయించుకొన్నట్లు గురువులు వచ్చులోఁగా నాల్గువిందులు

గానిచ్చిన బాగుండెడిది. కాని యిద్దానికి మీతండ్రిగారియొప్పు దల యెట్లుండునో?

సుంద—ఒప్పుదలకు గిప్పుదల కేమున్నది? అట్లు కావించుటే మగతనము. విధవప్రాయశ్చిత్తములు చేసికొన్నమాత్రాన నేమి మహాపవిత్రు లయిపోవుదురా? ఇస్సిరో! నీమకు వెళ్లని మనవారిలో నెందఱు ప్రాగుముచ్చులు గుండాభాయులు లేరు. వారందఱు నెవరు ప్రాయశ్చిత్తములు చేయుచున్నారు? ఏదెట్లుజరగను న్నను దప్పకుండ మీరు మాపక్షమున నుండవలసినది సుండీ.

వేంక—ఈమాట నీవు చెప్పవలెనా? ఇన్నాళ్లు మీజీతముతినుచు సమయమువచ్చినప్పుడు సాయము చేయకుందునా? మీవారికి నావిషయ మెట్లున్నదో కాని మీయిల్లన్న నాకుఁ జాలనభిమానము.

సుంద—ఇంకేమేని సభానిర్ణయములు జరిగినవా?

వేంక—నిర్ణయము లేమిగాని మనభాగ్యవశమున బాలవితంతువులకు వివాహము గొంద అంగీకరించినారు.

సుంద—జోగమ్మవివాహముమాట యేమయినది? నట్టువకీనట్టేనా?

వేంక—శేషమ్మ యేమో వి.. పులు పెట్టుచున్నదని నీవు చెప్పినమాట దప్ప నేనేమివిశేషము విన లేదు కాని మన మోహాన మెట్లయిన నొప్పించితీరును.

సుంద—జోగమ్మకూడఁ బెండ్లి చేసికొన్న బాగుండును.

వేంక—ఎవరిని—సుబ్బయ్యనా?

సుంద—ఎవ్వరినో యొకరిని చేసికొనవలెనన్న భర్త తే దొరకరాయేమి?

వేంక—పోనీ దానిమాటకేమికాని నీమా టేమినిశ్చయమైనదో చెప్పుము—సుబ్బరాయ—

సుంద—మామామ నరసింగరావు బలవంతపెట్టుచున్నవాఁడే కాని లోఁగడ మీరాగు చెప్పినమాటలబట్టియేమి, లోకులవలనవిన్న మాట

లబట్టియేమి, నాకెంతమాత్రము సుబ్బయ్యాను దిబ్బయ్యాను జేసి కొనవలెననిలేదు. ఇంతకు నిప్పటిలో నాకేమితొందర ?

వేంక—నీకుఁ దొందరలేకున్న సరా ? మీతల్లిదండ్రుల కుండదా ? వారి మాటయటుండ నాకును జాలఁదొందరగానే యున్నది. (యని నవ్వుచు) నీవేమేసి యనుకొందువేమోయని సంకోచించు చుంటినిగాని—

సుంద—మీరేమన్న నొచ్చుకొనుదాననుగాను. నాకడనా సంకోచము లు. ఏదో సెలవిండు.

వేంక—లోఁగడ నేనడిగిన గురుదక్షిణకిరింద—(ఆగును)

సుంద—హంసపాదులెందుకు ? మీ రేదికోరిన నది యర్పించుటకు సిద్ధముగా నున్నాను.

వేంక—ఇది నిశ్చయమేనా ? చేతిలోఁ జేయవైచి చెప్పుము.

సుంద—ముమ్మాటికి నిశ్చయమే. (అని చేతిలోఁజేవైచును)

వేంక—(సుందరమ్మచెయ్యి ముద్దుపెట్టుకొని) గురుదక్షిణకిరింద నీతను వర్పించుటె నాయభీష్టము

(అని కౌఁగిలించుకొనఁబోవును)

సుంద—(సిగ్గభినయించుచు వెనుకకుజరగును)

వేంక—

చ॥ సరసిని గానఁ జెప్పితినిఁ ♦ జల్లకువచ్చియు మంతదాఁచనే ?
తరుణుల నాఁడినూపులకుఁ ♦ దద్దయు నిల్చినదెప్పుఁడేడి ? యిం
దిరవిభుఁ డంగనాకృతిని ♦ దేకువఁ దాల్చిన నంగజారియా
హారుఁడు భ్రమింపఁడే యిఁకఁ ద ♦ దన్యులకూట వచింపనేటికో!

క॥ చెప్పిన నేమందువో యని
చెప్పక యున్నాళ్ళు వేచి ♦ చిడుమడిపడితిన్

దెప్పర మగుమరుకోలల
కప్పన చేయక నను దయ ♦ నరయుము తరుణీ.

తే॥ విజయుఁ డెట్లుపవనమున ♦ వేచియుండె
నలసుభద్రకై యతివేష ♦ మవధరించి
యట్లె యున్నాఁడ నీ కుపా♦ధ్యాయుఁడనయి
నీకృపకుఁ గాచికొనియుంటి ♦ నీరజాక్షి.

క॥ చనువు స్వతంత్రతకై కొని
మనవి యొనర్చితిని నన్ను ♦ మన్నించియు నా
మన సీడేర్చను నీమదిఁ
గనిపెట్టుచు మెలఁగుచుండుఁ ♦ గమనీయముఖీ.

సుంద—(తలవాల్చి బొట్టనవ్రేలు నేలరాయుచు)

క॥ తలిదండ్రులుండ నేనెటు
వలెఁ బ్రత్యుత్తరమిత్తు ♦ వారలమన సే
వలనున మెలఁగుచునున్నదో!
తెలిసికొనియు వెనుకనుండి ♦ తెల్పుదు నార్యా.

వేంక—తే॥ వయసు మీఱినదానవు ♦ ప్రాజ్ఞురాల
వై ననీకేల జనకుల ♦ యనుమతిఁ గొన
వినమె తొల్లి దుష్యంతుని ♦ వేఁడికోలు
పాటిచేయుశాకుంతలా ♦ పరమనియతి.

క॥ ఒప్పించెదొ చెప్పించెదొ
యెవ్వగిదినయిన జనకుల ♦ నిష్టపఱచి నట
దప్పక రహిఁ జేపట్టుము
తప్పిద మిందేమిగలదు? ♦ తరుణీ చెపుమా.

కం॥ ఇంతకు నిట్టివిషయముల
నింతిరొ; యితరుల నడుగఁగ ♦ నేటికి? మనకే

యింత యనురాగముండిన
కంతుండై తగఁ బెండ్లి చేయఁ ♦ గలఁడు లతాంగీ.

(అని కౌఁగిలింప డాయును)

సుంద—(తెరవంకఁజూచి వెన్కకు వసులుకొనుచు) మీకొఱకెవ్వరో వచ్చుచున్నట్లున్నది.

వేంక—మీయన్నయ్య ముకుందము కాఁడుకదా?

[అంత ముకుందము ప్రవేశించును]

ముకుం—ఏమయ్యా! ఇంక నిక్కడనే మసలుచున్నావా? నీవేమో వత్తువని చెప్పి మాయింటికడ నెంతసేపో వేచి వసంపడి వచ్చినాను. నీపద్యములా యచ్చున కిచ్చినజాడలేదు. ఆహ్వానపత్రికలా నల్వురి కింక నందఁజేయ లేదుగదా? (కొంత తాగి) అన్నట్లు నీచేసిన మంగళహారతిపాట మాసుందరమ్మకుఁజెప్పి వల్లింపించినావా?

వేంక—అదే ప్రయత్నములో నుంటవలననే వేగిరము తెమిలి రాఁజాలకుంటిని. సుందరం! కన్నడామీఁద నాపాటచక్కగా నడచును. నాహార్మోనియము పెట్టె లోసనున్నది. అది యడిగిపుచ్చుకొని దానిమీఁద సాధకము చేసికొనుచుండుము. ఇదే మీయన్నయ్యతోఁబోయి తిరిగి త్వరలో వత్తును.

(అని ముకుందముతోఁ గలసిపోవును)

సుంద—(తనలో) వేంకటేశముగారికి నామీఁదఁగలమోహము నేనిదివఱకే యెఱుంగుదును. కాని యెటునుండి యెటువచ్చునో నామనస్సు వెల్లడిపఱచకుంటయే సమంజసము. ఆమాటటుండ

ఉ॥ పిన్నటినాఁటనుండి పలు ♦ విద్దెలు నేరిపి పెద్దదానిగా
నన్నొనరించి యెంతయును ♦ నాకనురక్తుఁడు నౌటగా కొరిన్
దన్నువరింపు మంచు మము ♦ తో బ్రతిమాలినవానియాశలన్
మిన్నక సున్నచుట్టి యెరు ♦ వీఁడని నెట్టఁగఁ బెండ్లియాడుదున్?

తే॥ కులజుఁ డుద్యోగి కాడని ♦ తలఁచి యితని
దల్లిదండ్రులు పెండ్లాడఁ ♦ దగదటంచుఁ
బెలుచ నొకవేళ నిర్బంధ ♦ పెట్టిన సరె
వేంకటేశవల్లభుపాణి ♦ విడువనోఁప.

తే॥ కవనమందును గడసరి ♦ గానమందు
జాణ యని వాసికెక్కిన ♦ సరసుమాని
యౌవనము గొంత చెల్లిన ♦ యట్టివిధుషు
సుబ్బరాయని జేపట్ట ♦ సుఖముగలదె ?

ఇంతకు స్వయంవరవివాహములు పెద్దచేయుచున్నమావా రేల నన్ను నిర్బంధింతురు ? మఱియు నింగ్లాండునకుఁ బోయివచ్చిన మా నాయనగారు నాప్రయత్నము ధిక్కరింతురని తోఁచదు కాని యింతలో నొకవేళ వేంకటేశముగారు వేగిరించిన నెట్లునివారింపఁగలనో యెఱుంగఁజాలకున్నాను. ఈనామాట లెవ్వరేని పొంచియుండి వినరుగదా !

(అని యిటునటు తెరవంకఁజూచును)

[అంత వేంకటేశము ప్రవేశము]

సుంద— ఓహో! ఏమింత త్వరలోనే తిరిగి వచ్చినారు ?

వేంక—నిన్నిక్కడనుంచి విడువలేక విడువలేక వెళ్లినాను. పద్యములచ్చునకిచ్చి వచ్చినాను. ఒకగంటయాగి తదుపరి సల్వారింబిల్చుటకుఁ బోవ నిశ్చయించుకొన్నాము.

సుంద—ఇప్పుడప్పుడే రెండుగంటలు కొట్టినారు. నేను మస్తాబుచేసికొని రైలుస్టేషనునకు వేళఁదప్పకుండఁ బోవలెనుగదా ! ఇంక సెలవు దయచేయుఁడు.

వేంక—సుందరం ! ఎందుకే తొందర. ఎక్కడను నీకొకగడియసేపు కాలు నిల్వదుగదా ! నీకోసరము నాపనికూడ విడిచిపెట్టుకొని

నేనువచ్చినదానికై నను విచారింపక నన్నేమో విడిచిపెట్టి వెళ్ల నుంకించుచున్నావు. నీకిది న్యాయముగా లేదుసుమీ. మఱొక్క పావుగంటసే పాగి వెళ్ళవచ్చునులే ?

సుంద—ఇక్కడనుండి యేమిగుడ్డులు పెట్టవలెను ?

వేంక—(నవ్వుచు) మనమిప్పుడు గ్రుడ్డులు పెట్టవలెఁ గ్రమముగా బిడ్డలఁ గనవలె.

సుంద—చాలులెండి మీచమత్కారముమాటలు.

వేంక—(చిఱునవ్వుతో) నావా నీవా లేకున్న గుడ్డులమాట యేలతే వలెనే ? "పగలకును బుట్టినిల్లు వేపారిపిల్ల" అను లోకోక్తి నీయెడల సార్థకమగుచున్నది. మాటలమార్దవంబునకేమి పాట లశ్రావ్యమునకేమి మీ మధ్యకాంతలదే పెట్టినదిపేరు. అంతి యెకాక

మదనవిలసితము.

నిగనిగలాడెడి మేనుల్ ♦ నీటులుగొల్పెడి మోముల్
జిగిబిగికల్గెడి చెక్కుల్ ♦ చేరలకెచ్చగు కన్నుల్
వగలరిహించెడి తేనల్ ♦ వన్నెలగుల్కెడి పల్కుల్
సొగసుమిఠారుల కెందుఁ ♦ జూడఁగ నిక్కపుసొమ్ముల్.

అనునీపద్యమునకు మెఱుంగువెట్టు నీసౌందర్యమూలమున నీకుఁ బెట్టిన పేరు నిజముగా సార్థక మగుచున్నదనుటకు సందియము లేదు.

క॥ సుందరి ! యెవ్వగు లేరిటఁ
బొందుగ నీపొందొసంగి ♦ ప్రోవుము నను ; నీ
యందము చందము గని ని
ల్వందరమే యిన్నినాళ్లఁ ♦ బడలితి నెట్లో.

తే॥ నాగకన్య యులూచి మా ♦ నరునిఁ బేర్మిఁ
గోరి వరియించి కోరిక ♦ లీరికెత్త

మదనసామ్రాజ్య మేలిన ♦ మాడ్కి నీవు
గొనుము సంసారసుఖము లు ♦ గూడి నన్ను.

(అని కౌఁగిలించుకొని ముద్దుపెట్టుకొనును)

సుం—(సిగ్గభినయించి వెనుకకుజరిగి)

తే॥ కలదు సమయంబు దేనికేని ♦ గాన నింత
వేగిరించుట యుచితంబె ♦ పెద్దవారి
కెఱుఁగఁజేసి పిమ్మట మన ♦ మెట్టులైన
మెలఁగవచ్చుఁ గావున నాగ ♦ వలయు నిపుడు.

(తెరలో)

(నాల్గుగంటలు మ్రోగును)

ఆ. జార్జి చక్రవర్తి ♦ సందర్శనార్థంబు
సీమ కేగి నేఁడు ♦ క్షేమముగను
దిరిగివచ్చుచున్న ♦ తిమ్మాజిపంతుల
గారిఁ జూడరండు ♦ పౌరులార.

సుంద—మాటలసందడిలోఁబడి ప్రొద్దు తెలియకున్నాము. అప్పుడే నాల్గుగంటలు మ్రోగుచున్నవి. పౌరులనెవ్వరో ప్రేరేపించుచు రైలుస్టేషనునకుఁ బిల్చుకొని పోవుచున్నారు.

మ॥ ఇదిగో నేనుఁగులాట గుఱ్ఱములతో ♦ నేతెంచెడిన్ జూడుఁ డ
ల్లదిగో సైకిళులుబండ్లు నాపిఱుఁదనే ♦ యత్యంతవేగమ్ముగాఁ
జమరన్ బోయెడి కోచిబండ్లు మఱియా ♦ చక్కిన్ జనుల్ గుంపుగా
బదురుల్ నెట్టుచుఁ బోవుచుంటిరిగదే ! ♦ పల్యాణలన్ గేరుచున్.

ఇంక నిచ్చటమసలుటమాని మనము నైశముగాఁబోవలె. పోదమురండు.

(సుందరమ్మయు నా వెంబడి వేంకటేశము నిష్క్రమింతురు)

(ఇది ప్రవేశము.)

[అంత జనార్దనపండితులు, జానికరామశాస్త్రిలు ప్రవేశింతురు]

పండి—తిమ్మాజీరావుపంతు లీదినమే కాఁబోలూరికివచ్చినది.

శాస్త్రి—అట్లే యనుకొనుచున్నారు.

పండి—ఆతఁడు వచ్చినమీఁదట సుందరమ్మకు రెండవపెండ్లి కాఁగలదు.

శాస్త్రి—మీ రక్షతయోనివివాహపక్షమువారు కాఁబట్టి సుందరమ్మమాట కొప్పుదలయై యుండవచ్చును కాని తదుపరిఁ బరిణయంబు గాఁదలఁచుకొన్న జోగమ్మవిషయ మేమియాలోచించినారు.

పండి—ఆ—జోగమ్మ పెండ్లిచేసికొనునా?

శాస్త్రి—రఘునాథరావుగారి యభిప్రాయము మాత్రము స్పష్టముగా లేదుకాని యాయనపుత్రుఁడేమో సుబ్బారాయుని కిప్పించఁ బ్రయత్నము చేయుచున్నాఁడఁట.

పండి—మీయన్నకూఁతురు శేషమ్మ చెప్పుటలో సుందరమ్మ యేమో మంత్రాంగము చేయుచున్నదని వింటినే కాని—

శాస్త్రి—వారియింటిలోనిమంత్రాంగము తంత్రాంగము దానికేమి తెలియును? మేము చెప్పుచున్నాముకామా? బాలవిధవల కనుజ్ఞ యిచ్చితిమేని ప్రౌఢవిధవలకు నెవ్వరియనుజ్ఞ యవసరముండదు.

పండి—ఏమి నీయభిప్రాయము? నేనుమాత్రము బాలవిధవలకు సులువుగా నామోదించినాఁడనా యేమి? నల్వురిసమ్మతిఁ దీసికొనవలసిన దనియే నాయభిప్రాయము. పోనిండు శాస్త్రముబట్టి దేశకాలములబట్టి మన మనుజ్ఞయిచ్చుట యుక్తమో లేదో మీ మనసులో చక్కఁగా నాలోచింపుఁడు.

శాస్త్రి—మాయాలోచనతోనే లోకమున్నదా యేమి? మీరందఱు త్రొక్కినదారినే మేమును ద్రొక్కవలసివచ్చును. జోగమ్మ సంగతి మా సోమనాథమును గనుంగొన్న విశదమగును.

పండి—సోమనాథ మున్నట్లు మొన్నటిసభకు రాలేదేమి?

శాస్త్రి—కారణమేమో యెఱుంగను. కాని యీనాఁడు సభయని తెలిసియుండలేదేమో.

పండి—వాఁడు మనకొక వార్తాపత్రిక వంటివాఁడు. ఇప్పటిలో వచ్చిన బాగుండెడిది.

శాస్త్రి—ఇదిగో (అని తెరవంకఁ జేఁజూపి) వాఁడే కాఁబోలు వచ్చుచున్నది.

[అంత సోమనాథము ప్రవేశించును.]

పండి—మాటలలోనే వచ్చినావు. నీకు శతమానము పూర్తిగాఁ గలదు.

సోమ—ఉన్న నాల్గుదినములకే యిన్ని పాట్లుకదా! ఈకలికాలములో నాల్గుకాలములు బ్రతికియున్న మరి వేఱే చెప్పనక్కఱలేదు.

పండి—ఈమాటల కేమికాని జోగమ్మ వివాహమునుమాట నీవేమేని విన్నావా?

సోమ—మోహనరావేమో తనచెల్లెలగు జోగమ్మను సుబ్బారావున కియ్యవలెనని ప్రయత్నము చేయుచున్నాఁడు. కాని సుబ్బారావు సుందరమ్మమీఁదఁ గన్ను వేసియున్నాఁడు.

పండి—వేంకటేశమేమో సుందరమ్మను గట్టుకొనవలెనని చూచుచున్నాఁడట.

శాస్త్రి—"తాతా పెండ్లి చేసికొంటావా. అంటే యిచ్చేదాత లెవరయ్యా" యన్నట్లు వానిమొగము వేంకటేశమునకుఁ జూచిచూచి యెవ్వరిత్తురయ్యా?

సోమ—ఔను. సుందరమ్మ వేంకటేశములయనుబంధమునుగూర్చి కొంచెము తిగా నేనును వినుచున్నాను. కాని నరసింహరాయమూలమున వేంకటేశమువల పీడేరునని తోఁచదు.

పండి—వారిరువురిలో నొకరి కొకరికిఁ బొత్తు హత్తియున్నప్పుడు నరసింగరాయఁ డేమిచేయఁగలఁడు? తేపు తిమ్మాజిరావుపంతు లేమిచేయఁగలఁడు?

శా|స్త్రి—ఏదేట్లున్నను సుందరమ్మ వివాహము తప్పదు. తదుపరి జోగమ్మమాట తేలును. ఆమెను బెండ్లిచేసికొనవలసినదని యెవరో జాబులుకూడ వ్రాయుచున్నారఁట.

పండి—జోగమ్మకు వివాహము జరగనేరదు. దానితల్లి సీతమ్మ కంఠములోఁ బ్రాణమున్నంతవఱకు వారియింటిలో నిట్టివ్యాపారములు సాగవని నాయభిప్రాయము.

శా|స్త్రి—మోహనము రెండవరామమోహనులు. కాఁబట్టి మీమాటలయందు నాకు నమ్మకముచాలదు.

సోమ—తల్లిచెవులు దెగ్గించిన వానికిఁ బినతల్లిచెవులు బీరపువ్వు లన్నట్లు చెలియలను బోధించుటలో నేమివిశేషమున్నది? ఈనడుమ మోహనముకుందములుకలసి వేంకటేశముకొఱకు దీక్షితులకూఁతురుగారమ్మకుఁ జేసినబోధలు విన్న మీరు చాలవెఱఁగుపడియుందురు. ఇందులకై రెండువందలు ఖర్చుచేసినారు. ఒకవేయి పెండ్లి చేసికొన్నపిమ్మట ముట్టఁజెప్పుటకుఁగూడ సిద్ధమయినారు. కాని దీక్షితులు కొంచెములో మేల్కొన్నాఁడు. లేనిచో నీపాటికి గారమ్మ యేరాజమహేంద్రవరమునకో గుంటూరునకో యెగుమతి కావలసినదే.

శా|స్త్రి—

చ|| తురకలు కొంతమంది యతిధూర్తసాధుకులాంగ నాలినే
కరణిని లేవ నెత్తుదురొ గౌరవధుర్యులపంచ నున్నసుం
దరులు వితంతులై నతతిఁ దారపుకాం డ్రిటు వారినప్లై సం
స్కరణముపేర లాగుదురు శాస్త్రవిరోధులుకొంద ఱెంతయేఁ.

మ|| సరిగానుం దివియుండలే కకట సంస్కారంబు పేరన్ ఖలుల్
భరతోర్వీన్ మృగధర్మమైన విధవోద్వాహంబు నిల్పందొడం

గిరి స్మార్తుల్ ఘను లోర్తురే? యగునె? సంక్షోభభావమ్ముల్ దీనిమా
ర్వారశాల్కాదినికృష్టధర్మచయముల్ వారింపరాదే తగన్.

పండి—వివేకానందస్వామి మున్నగువారు చెప్పినట్లు మనవిధవలకం టె నీ చెవలమ్మలకే తొందర యెక్కువ. ఎవరో కొందఱు చెడుచున్నారని చెప్పి వీరందఱకుఁ బుస్తెముడి తగిలింపఁ జూచుచున్నారు.

సోమ—సరే! యీమాటలుచాలించి యీపత్రిక చిత్తగింపుఁడు.

(అని పండితులకుఁ బత్రిక యందిచ్చును)

పండి—(పత్రిక విప్పిచూచి) ఔరా! యీవ్రాఁతలదూకుడు చూచిన వేంకటేశమహాప్రభావమువలెనే యున్నది. ఏమీ వీనికివచ్చిన చెడ్డకాలము! పాపము సభగాంచిన శ్రీనివాసరావుపంతులుగారి నేమనినిరసించినాఁడో చూచినారా! ఇంక మనమాట లెక్కలేదు. ఆయనసకలకర్తనియైనా భయములేకపోయినది. ఏమీ దౌర్జన్యము?

శాస్త్రి—వ్రాసినవానికి వివేకము లేకున్నమానె. ఇట్టివ్రాఁత లచ్చువేయుచున్న పత్రికాధిపతులకైన రవంతవివేక ముండవలదా? ఈమధ్య మన సుబ్బరాయఁడు కూడఁ బచ్చికిరస్తానివలె నేమో వ్రాసినాఁడఁట.

సోమ—ఇప్పటి పత్రికాధిపతులలో ముప్పాతికమంది కావ్యాసములు బాగుగానే కనుపట్టుచున్నవి. కావుననే వీని స్వీకరించుచున్నారు.

పండి—ఇదివినుఁడు నాకుఁ జక్రిరక్షకులుగా శాస్త్రిదీక్షితులుగార్లున్నారనియు మనయెల్లఱకు నీయూరిలో శ్రీనివాసరావు పంతులుగారు వ్రాపుగానున్నారనియు నింకేమేమో నోటి కుచ్చరింపరాని దుర్భాషలు వ్రాసినాఁడు.

శాస్త్రి—ఈదొమ్మరిపత్రికలలో నేమివ్రాసికొన్న నెవ్వరడుగుదురు?

కలక్టరుగారిని చేరిరేపించి వేంకటేశసుబ్బరాయులమీఁద నభియోగము తెప్పించి వారికోగము కుదిరింపవలె.

సోమ—చెప్పుట మఱచినాను. మొన్న సంజవేళ చెఱువుదారిబట్టి పోవుచున్న దీక్షితులుగారిని వేంకటేశముఖ్యులు రాలతోఁ బూజించినారు. పాప మీయన కాలుమీఁద గట్టిదెబ్బ తగిలినది.

శాస్త్రి—అట్లయినఁ దీక్షితులుచేఁ దప్పకుండ నభియోగము తెప్పించి వేంకటేశముపోగ రడంచవలసినదే.

పండి—ఇటువంటి స్వల్పవిషయములలో మానధనులు కచేరీలు కోర్టు లెక్కరాదనియే నన్నడిగినఁజెప్పుదును. ఎక్కినచోఁ బేడబెల్లమేకమయి చేసినవాని మర్యాద మంటచెడును, చూచుచున్నాము కామా ? రాజమహేంద్రవరమందు జరగుచున్న మానసష్టపుదావాలసొగసు. ఏమాత్రపుచిన్న కేసునకైన నెలలతరుఁబడి డేకును, వానికోసరము పనిపాటలు మానుకొని కచేరీలవద్దఁబడి కాఁపులు కాచుకొని యుండవలసివచ్చును,

సోమ—ఇటువంటి తరుణములోఁగూడ మన మూరకున్న వారు చక్కబడుటెట్లు ?

పండి—కట్టెవంక పోయి తీర్చివేయునట్లు వారికర్మమే వారిం జక్కపెట్టును.

శాస్త్రి—మన మూరకున్నట్లు కలక్టరుగా రేలయూరకుందురు? వ్రాసిన గాడిదమీఁద నచ్చువేసినదున్న పోతుమీఁదఁ గేసుతీసికొనివత్తురనియే నాయభిప్రాయము.

సోమ—ఒకసారి కోర్టున కెక్కించినఁగాని వారు చక్కఁబడరు. నే నేమో గౌరమ్మ పునర్వివాహమునకు భంగము కల్పించినాడనని భ్రమిసి నన్నక్కడక్కడ వేంకటేశము వెక్కిరించుచు వేళాకోళము లాడుచున్నాడు, మొన్న మామామ తగినట్లు బుద్ధిచెప్పినాఁడు

కాని వానిపొంకము పూర్తిగాఁదగ్గలేదు. ( తెరవంకఁజూచి ) ఉత్తరములకట్ట పట్టుకొని యీవచ్చుచున్న యిద్దరిలో వేంకటేశము లేఁడుకదా ?

శాస్త్రి—వేంకటేశమున్న మనకేమిభయము ? రానీ వానిపొగ రణఁచి వేయుదము.

(అంత వేంకటేశముతో ముకుందము ప్రవేశించి శాస్త్రిపండితులకుఁ జెరియొకపత్రికయిచ్చి తిరుగుమొగము పెట్టుదురు)

పండి—ఏమి టీయడ్డావడి ? రాగానే వెళ్లవలెనా? ఒకగడియకూర్చు—

వేంక—కూర్చుండుటకు నవకాశము లేదు. ఊరిలోనింకఁ బెక్కుఅను నాహ్వానము చేయవలసియున్నది. తమ రీసాయంకాలము రైలుస్టేషనునకు రావలసినదని మాప్రార్థన.

ముకుం—ఎన్నిపనులున్న నవశ్యము రాకతీరదుసుఁడి.

శాస్త్రి—దీక్షితులనుగూడఁ బిల్చినారా ?

సోమ—ఆయనగుమ్మము నెక్కుటకు గుండెనిబ్బర ముండవలదా ?

ముకుం—ఏమి టీమాట ?

పండి—మీ వేంకటేశమునే యడుగుము. అతఁడు నీకుఁ జెప్పఁగలఁడు.

సోమ—ఎవని అంకు వాఁడు బయలుపెట్టుకొనునా ? వేంకటేశ మేమొగము పెట్టుకొని యిందఱి ముందరఁ జెప్పును.

శాస్త్రి—పిల్లి కన్నులుమూసికొని త్రాగిన జగమంతటికిఁ జీఁకటి యగునా ?

వేంక—(వెలవెల పోయినట్లు నటించుచు) ఏమిటో మీమాటలు మాకగమ్యగోచరముగానున్నవి. ఇక్కడకువచ్చి మిమ్ముఁ బిల్చినందులకా యేమి యీగోష్ఠు, చాలుఁ జాలు రావోయీ ముకుందం ! వెళ్లిపోవుదము.

**ముకుం**—ఏమిటో యీసంగతిఁ గనుంగొనియే పోదము. మనకువచ్చిన భయమేమి?

**పండి**—వేంకటేశం! నీచర్య యేమి బాగులేదుసుమా! మొన్న మీరు దీక్షితులను రాలతోఁగొట్టినది పోలీసువారివఱకు వెళ్ళినది. దాని కేమి యీపత్రికవ్రాసినప్రబుద్ధు లెవరు?

**వేంక**—మీరడిగినప్రశ్నలకు జవాబు చెప్పుటకు రాలేదు. ఇంతకు నన్ను నడుగవలసినపని యేమున్నది? ఊరిలో నేమిజరిగినను నేనేనా మీకంటె కింతచుల్కనగాఁ గనిపించుచున్నాను.

**శాస్త్రి**—ఇట్లడిగిన నేల చెప్పదురు? అడుగవలసినరీతిగా నడుగవలెను గాని—

**ముకుం**—ఆలాగే యడుగవచ్చును లెండు.

**వేంక**—అంతటిమగవా రెవ్వ రున్నారో చూతముగాక.

**పండి**—(కోపముతో గద్దించి) మావిషయము నీవు వ్రాసినవ్రాఁతలకుఁ గాని కూసినకూఁతలకుఁగాని నిన్ను నడుగఁదలఁచుకొనలేదు కాని కలక్టరు శ్రీనివాసరావుపంతులగారిని మాతోపాటు చేర్చి నిందించుచున్నావు. వారు నిన్నూరక వదలిపెట్టరు సుమా!

**వేంక**—వారు కేసుచేసినప్పుడు చూచుకొనవచ్చును. మీకేమి మాతట్టు సాక్ష్యము జెప్పనక్కఱ లేదు.

**శాస్త్రి**—ఉండవలసినదని బ్రతిమాలుకొన్నను మీపక్షము సాక్ష్య మేతగుమనుష్యు లుండబోరు. ఎందుల కీవిఱుగుఁబాటు?

ఉ. ఎంచఁగ సంస్కృతాంధ్రముల ♦ నించు కెఱుంగవు మందబుద్ధులన్
వంచనచేసి వారికడ ♦ భట్టుకవిత్వము చెప్పుకొంచు గ
ర్వించెద వేమిలాభము? వి ♦ వేకము గల్గి మెలంగరాదె! యీ
కొంచెపుబుద్ధి నిన్నుఁ జెడఁ ♦ గొట్టునుగా కొకబాగుచేయునే.

పండి—

ఉ. పెద్దలతోవిరోధపడి ♦ పెంపువహించెదో కీర్తికాంచెదో
గద్దఱికాఁడవై యెదిరి ♦ గానక కాఱులుకూయుదేల? నీ
పెద్దఱికంబు సాగ దెట ♦ విద్దెయుబుద్ధియు నేర్చి చక్కఁగా
నొద్దికమీఱ సప్పుకొను ♦ ముత్తములెల్లరు మెత్తు రంతటన్.

వేంక—"ఒకరికి బుద్ధిచెప్పుటకు ♦ నొప్పులుకుప్పలు కారె యెల్లరున్" అను సీసమస్య యాత్మస్తుతిపరనిందాప్రియతము లగుతమరు పూర్తిచేసినవెనుకఁ గలసికొని మాటాడుదము. ముకుందం! రా పోదము.

(అని చేయిపట్టుకొని తీసికొని తరలును)

సోమ—అబ్బో! వీరి పొగరుఁబోతుతన మేమని చెప్పుదు?

శా. జాతిభ్రష్టులు పతితబాహ్యు లగుచున్ ♦ చండాలసంస్కారులన్
ప్రీతిన్ జేరియు మాటలాడఁదగునే? ♦ విద్వాంసులా వారికిన్
మీతాల్మిన్ మదిసైఁచనోపను జూఁడి ♦ మీరెంత వీఁడెంత హా!
మీతో నా! యెదిరించి పల్కుటలు దు ♦ ర్మేధావబోధంబునన్.

శాస్త్రి—ఏమీ యీకాలపువిస్తారము?

సీ. వర్ణాశ్రమాచార ♦ పద్ధతు లడుగంటు
బ్రాహ్మణద్వేషంబు ♦ ప్రబలఁదొడఁగె
వేదపాఠమ్ములు ♦ వీధుల వినరావు
గురుశిష్యమర్యాద ♦ కుంగిపోయె
విగ్రహారాధన ♦ లగ్రజుల్ విడిచిరి
పాషండధర్మముల్ ♦ వఱలఁజొచ్చెఁ
గులటలగతి స్వేచ్ఛ ♦ కులసతు లాశింత్రు
వ్యభిచారదోషంబు ♦ పదటఁగలిసె

తే. మిత్రవంచన వర్ధిల్లె ♦ మిన్నుముట్టఁగ
హీనకులులకు నధికార ♦ వృత్తు లబ్బె
న్యాయమార్గమ్ము బుధులైన ♦ నడవరైరి
యౌర! కలికాలమహిమ మే ♦ మనఁగవచ్చు.

సీ. గోసాధుగురుహింస ♦ గొంకక సల్పెడి
కుతంత్రకర్ములుండు ♦ ఘోరయుగము
కనినమాతల నమ్మి ♦ కొని జీవనము చేయు
కుటిలభూసురులుండు ♦ ఘోరయుగము
వరుసలు వావులు ♦ వర్జించి మెలఁగెడి
గురుపాపరతులుండు ♦ ఘోరయుగము
బలిమిని జెలిమిని ♦ ప్రజసొమ్ము హరియించు
కుత్సితప్రభులుండు ♦ ఘోరయుగము

తే. వెండి సతులనుదార్చి జో ♦ వించునట్టి
కూళచారిత్రులుండెడి ♦ ఘోరయుగము
నిట్టియుగమున నఁ బుట్టుట ♦ కెట్టిఘోర
పాపమును జేసియుంటిమో ♦ ప్రాక్తనమున.

సోమ—

సీ. క్షతయోనులకుఁ గూడ ♦ బతులనుదార్చెడి
వారలే సంఘసం ♦ స్కారులంట
మాలమాదిగలతో ♦ మతిచెడి గుడిచెడి
వారలే సంఘసం ♦ స్కారులంట
జైనబౌద్ధాదులను ♦ వారకగోరెడి
వారలే సంఘసం ♦ స్కారులంట
స్త్రీల కతిస్వేచ్ఛ ♦ చెడుబుద్ధి నిమ్మన్న
వారలే సంఘసం ♦ స్కారులంట

తే. ఔర! యిటువంటివారు స ♦ భాంగణములఁ
బెద్దలైనారు శ్రుతిశాస్త్ర ♦ వేత్తలెల్ల
మూలఁబడుట సద్ధర్మముల్ ♦ మూలఁబడియె
నహహా! కలికాలమహిమ నే ♦ మనఁగవచ్చు.

పండి—"కలౌ పంచసహస్రాణి జాయతే వర్ణసంకరః" అను పురాణోక్తిఁ బాటించి మనము భయపడ నవసరము లేదు.

శా. ధర్మగ్లాని యదెప్పుడెప్పుడగునో ♦ తత్కాలమం దీశుఁడే
ధర్మస్థాపన చేయఁబుట్టు ననుగీ ♦ తాసూక్తి నాలింపవా?
ధర్మధ్వంసకులైన యుర్విజనులన్ ♦ దండించి తద్వంశముల్
నిర్మూలంబును జేయకుండునె? జగ ♦ న్నిర్మాత కృష్ణుం డొగిన్.

శాస్త్రి—ఎప్పుడో యట్లు జరుగునని చెప్పి యిప్పు డెట్లూరకుండనగును?
సోమ—కలికాలంబున ధర్మంబులు వర్ధిల్లునే?
పండి—మీ కేటికీసంశయము? కతిపయవర్షములలోనే కానున్నది. దీనికి నిదర్శనం బేమందు రేమో చూడుఁడు, నవీనముగా మన భారతులలో వస్తువిచారజ్ఞాన మంకురించినది. లోకములో గొప్పమార్పులు గల్గనున్న తఱిఁ గొంతమంది దైవీసంపత్తుగలవారై తేజరిల్లుదురు. ఇటీవలవలెగాక ప్రస్తుతము ద్విజులు వ్రాత్యులై చెడిపోక మహానాసంస్కారులను వారిచర్యలను నిర్భయముగా నిరాఘాటముగా నిరసించుచున్నారు. భగవద్గీతలను వేదములను ధిక్కరించిన నాస్తికాధములు సహిత మిప్పుడిప్పుడు తద్గ్రంథముల నుద్గ్రంథములగా భావించుచున్నారు. కర్మముల నుల్లఘించినలౌకికశిఖామణులు చూడఁజూడఁ గ్రమముగాఁ గర్మపరులై విరాజిల్లుచున్నారు. ఇంక నిట్టివిశేషంబు లనేకంబు నిదానించి నిరీక్షించిన దృగ్గోచరంబగు. ఇదెంతకలికాలమైనను

ధర్మము లప్పుడప్పుడు దైవాంశసంభూతులచే నుద్ధరింపఁబడును గాని యొక్క పర్యాయమే లోపించునని యూహించుట యసంభవము.

శాస్త్రి—మీపలుకుల నాలించినమా కొకవింత హెచ్చరిక వొడమినది. సనాతనధర్మంబులు క్రమ్మఱ నుద్ధరింపఁబడునని మీవాక్కులవలన విస్పష్టపడుచున్నది.

సోమ—మీ కట్టియెఱుక యెట్లుసంప్రాప్తించెనో కరం బచ్చెరువగుచున్నది.

పండి—నాయెఱుకసంగతియేమి కాని మనము మాటలసందడిలోఁబడి కాలము గుఱ్తింపకున్నాము.

కవిరాజవిరాజితము.

జగతికిబంధుఁడు జక్రికిఁ • జక్షువుఁ • జంద్రకళాపరిపోషకుఁడై
నిగమగురుండును • నిర్జరపూజ్యుఁడు • నిస్తులవిస్తృతతేజసుఁడై
గగనచరుండును • గాలకరుండును • గంధరసృష్టివిరించనుఁడై
పొగడఁతఁగాంచుఁద•మోహరుఁడర్కుఁడు•ప్రొద్దుదొలంగెఁ జూచితిరే !

కావున మనము ప్రస్తుతము కాలోచితక్రియలు గావించుకొనవలసియున్నది. రండు పోదము. (అని వారితో రెండడుగులు నడచి) అన్న చెప్పమఱచితిని. రేపుదయము మాయింటికి మీరు వచ్చితిరేని తిమ్మాజిరావుపంతులుకు నొకమాఱు మనమొగము గనఁబఱచి మొక్కు చెల్లించుకొనవత్తము. ఈరాత్రిఁ బో నిశ్చయించుకొనలేదు.

శాస్త్రి—చిత్తము. అట్లే తొందరయేమి ? రేపు పోవచ్చును.

(అని యందఱు నిష్క్రమింతురు.)

ఇది పంచమాంకము.

శ్రీమతే వేంకటేశ్వరాయనమః

# సంస్కారదర్పణము.

## షష్ఠాంకము.

(మహాల్కుదారు తిమ్మాజిరావుపంతులు నరసింగరాయనింటఁ బ్రవేశించును.)

తిమ్మా—రాయలూ! నిన్నరాత్రి మనపౌరులతోపాటు నీవుచేసి చూపినగౌరవమునకు నిన్నత్యంతము కొనియాడవలసియున్నది. కాని యెవ్వరేని మీరుజరిగించినయుత్సాహాడంబరమునకు నుడికి యీర్ష్యాళువులై మనయెడలఁ గార్పణ్యము వహింతురేమోయని సంకోచించుచున్నాను.

నర—కార్పణ్యమూనుకొని మనల నెవ్వ రేమిచేయఁగలరు? రేపు సుబ్బరాయఁడు మీ కొకవిందు జరిగింపనున్నాఁడు.

తిమ్మా—ఈవిందులవలన మఱింత మొదటికేమోసము. అథవా యొకవేళ జరిగించినను రఘునాథరావులాంటి తగుమనుష్యులు పూనుకొన్న నొకలాగుండెడిది. అన్నట్లు నిన్న నాయన వచ్చినట్లే లేదు. ఊరిలో లేడా యేమి?

నర—పాప మీమధ్యమున నాయనయల్లుఁడు రామదాసు గతించినాఁడు. దానిమూలమున రైలుస్టేషనుకు ఈరాత్రియు రాఁజాలనని చెప్పినాఁడు.

తిమ్మా—పాప మెంతపని జరిగినది. నేను స్వయముగాఁ బరామర్శించి నఁగాని యిచ్చుటకు రానోపఁడుకాఁబోలు. గట్టిచిక్కే వచ్చినది. ఆయన నేఁటిసభకుఁ జనుదెంచి మనకు సహాకారిగా నుందునే మో యని కొండంతయాశతో నుంటిని.

నర—ఆవిషయము మీరు విచారింపనక్కఱలేదు. నే నిదివఱకే యాయ నరాకకై తగినయేర్పాటులు చేసినాను. మీవియ్యంకునితోఁ గలసి యాయన మూఁడువంతు లిప్పుడే రావచ్చును. ఈదినము సభ జరుగునని కూడఁ జెప్పినాడను.

[అంత రఘునాథరావు శ్రీనివాసరావుపంతులుగార్లు ప్రవేశింతురు]

తిమ్మా—(ఎదురుగాఁ బోయి వారి నుచితాసనములపైఁ గూర్చుండఁజేయును.)

(రఘునాథరావు నుద్దేశించి) అయ్యా! తమకుఁ దగనికష్టము తటస్థించిన దని యిప్పుడే తెలిసికొని విచారించుచున్నాను.

రఘు—పుట్టినదాది యొక్కరీతిగా నేకొందఱపుణ్యాత్ములకుఁ దక్క నందఱకు జరిగనేరదుకదా!

శ్రీని—సంసారములోఁ జొచ్చిన పిమ్మటఁ గష్టమురాకుండ నష్టమురా కుండ నుండునా?

తిమ్మా—పాపము జోగమ్మ మాసుందరమ్మతో సమానవయస్కురాల నియే తలంతును.

నర—అట్లుకాని రఘునాథరావుగారు జోగమ్మ బాలవితంతువు కాని హేతువున నాతరుణికిఁ బరిణయవిషయములో విముఖులుగా నున్నారఁట.

తిమ్మా—విముఖులౌటకేమి సభిముఖులౌటకు నేది యెంతకాలమైనది? మొన్ననేగా యీవిపత్తు ఘటిల్లినది?

శ్రీని—బాలవితంతువులకు మాత్రము మనము నల్వూరిపండితులన స్మృతిఁ దీసికొనకుండఁ జేయఁగలమా ?

తిమ్మా—పండితులన్న జ్ఞాపకము వచ్చినది. జనార్దనపండితులు ము న్నగువారికి వర్తమానము వెళ్ళినదా?

నర—నిన్న నాహ్వానపత్రికలు పంపించినాను. ఈదినము తప్పకుండ రావలసినదని ముకుందమును సాగనంపినాను.

శ్రీని—పండితులు దీక్షితులు లోనగు పెద్దలనల్వూరిని రావలసినదని హెచ్చరించి వచ్చినాను. నామాటమీఁద నిప్పుడే తప్పకుండ వారు రావచ్చును. కాని కుఱ్ఱసజ్జు పెట్టుకొని సభగావించినయె డల వారు వచ్చినదారినే వెంటనే పోవుదుమని చెప్పినారు. ఏ తద్వర్తమానము రాయలకుఁ గూడఁ దెలియఁజేసినాను.

తిమ్మా—అట్లే కానిత్తము. పాతికేండ్లకు మించనివానిని రాకుండ నే ర్పాటు చేయుట యన్నిటికి మంచిదే ! ఇక్కడనే యెక్కడనో ముకుందము మాటలు వినిపించుచున్నవి. నల్వూరకు వర్తమాన ము తెల్పి వచ్చియుండును.

నర—ఓరి ముకుందా !

[ముకుందము ప్రవేశించును]

నర—సుబ్బరాయఁ డింకను రాలేదేమి ?

ముకుం—(నవ్వుచు) ముప్పదేండ్లకు మించనివయస్సువారు సభకు వచ్చి నచో నతఁడు రానని చెప్పుమన్నాఁడు.

తిమ్మా—ఈ పెంకెమాటలకేమిగాని నల్వూరను బిల్చినావా ?

ముకుం—నల్వూరన్నఁ బండితముఖ్యులేనా ! అట్లే చెప్పి యిప్పుడే వచ్చి నాను. పండితులమాట చెప్పలేనుగాని శాస్త్రులు దీక్షితులు వ త్తురని తోఁచదు.

శ్రీని—(తెరవంకఁజూచి) ఇదిగో మువ్వురుత్రిమూర్తులు వచ్చుచున్నారు.

[పండితులు శాస్త్రులు దీక్షితులు ప్రవేశించి యుచితాసనములఁ గూర్చుందురు.]

తిమ్మా—ముకుందా! నేఁటిసభకుఁ బిల్లకాయలు వచ్చుటకు సెలవులేదు. కాఁబట్టి వేంకటేశప్రముఖుల రానీయకుండఁ జూడుము.

నర—బావా! సుబ్బరాయఁ డెందులోఁ జేర్పఁబడినాఁడో నెఱుంగను. అతనిం బిల్పింపవచ్చునా?

శ్రీని—వయసున కేమోకాని వర్తనకుఁ బిల్లలలోఁ జేర్పవలసినవాఁడే. కాని—

రఘు—అతఁడు లేకున్న సందడియే యుండదు. రాసి యతఁ డేమి చిన్నవాఁడు కాదుకదా?

పండి—ఈబాలవానరబలమునకు మొనగాఁ డతఁడే యని విందుము కాని యతనిం దోడ్కొని వచ్చిన భయమేమి? రఘునాథరావుగారున్న సభలో మాత్ర మతఁ డల్లరిచేయ నుంకింపఁడని నానమ్మకము.

ముకుం—ఈఛాందసరాక్షసుల నొంచుటకు నాబోటివానరబల మావశ్యకమే. పోనిండు మమ్ము రానియ్యకున్న సుబ్బరావుని రానిత్తుమన్నందులకు మీకు మీపెద్దలకుఁ బదివేలనమస్కారములు.

తిమ్మా—(కోపముతో) ఎక్కడ నెట్లు మాటలాడవలెనో యింకను నెఱుంగకున్నావు. నీ విఁక నిక్కడనుండి వేగిరము దయచేయవచ్చును.

నర—(ముకుందము నుద్దేశించి) మఱొకమాఱు సుబ్బరావును బిల్చుకొనివచ్చిన బాగుండును.

ముకుం—అట్లే పిల్చుకొని వత్తును.

(అని నిష్క్రమించును)

[సుబ్బరావు ప్రవేశించును.]

నర—ఓహో! వచ్చినావు సరే. నీకోసము ముకుందమును బంపినాము.

సుబ్బ—సభారంభ మయినదా యేమి?

రఘు—ఇప్పుడే యారంభింపవలెనని యనుకొనుచున్నాము.

తిమ్మా—నేఁటిదినము సభకు సధ్యక్షులుగా రఘునాథరావుగారి నుండవలసినదని ప్రార్థించుచున్నాను.

శ్రీని—నేను సభవారిపక్షమున సమ్మతించుచున్నాను.

తిమ్మా—అన్నలారా! మీరందఱు దయగల్గి విచ్చేసినందులకు నెంతయు నానందించుచున్నాను. మీయందఱ దయావిశేషమున నే సురక్షితముగా నే యింటికిఁ జేరుకొంటిని. ఎప్పటివలె నన్ను మీలోవానిగాఁ జేర్చుకొని మన్నింతురని నమ్ముచున్నాను. ముందుగా నాసంగతి పరిష్కరించి తదుపరి వితంతూద్వాహాదిసంస్కారప్రక్రియలఁగూర్చి చర్చింతురుగాక.

నర—అట్లే జరిగింతము.

రఘు—మీరు నాకుఁగావించినయీగౌరవమునకుఁ దగుదునని నమ్మఁజాలను. అయినను మీయందఱియిష్టమునకు వ్యతిరేకముగా వర్తించుట యుక్తముకాదని యిందుల కంగీకరించుచున్నాను. ముందుగా మనపండితులుగారు విదేశగమనముగూర్చి ప్రసంగించినతరువాత నెవరియభిప్రాయములు వారు చెప్పవచ్చును.

శ్రీని—అందఱ కీయేర్పాటు సమ్మతమే.

పండి—సభ్యులారా! నన్నొకపెద్దచేసి ముందు చెప్పుమన్నందులకు సమ్మతమేకాని నాచెప్పెడిసంగతులు నాంతముగా వినకుండ విమర్శింప మొదలుపెట్టవలదని మీకెల్లరకు నమస్కరించుచున్నాను. లోగడసభలో నే నాయభిప్రాయము వ్యక్తపఱచియే యు

న్నాఁడనుగదా? దేశకాలస్థితిగతుల గమనించి పంతులగారిని బంక్తిలోఁ గలియనిచ్చుటకు నా కెట్టియభ్యంతరము లేదు. దీనికి వారిస్వాములవారిసమ్మతి దీసికొనుట మంచిది.

నగ—స్వాములవారిమాట యిప్పుడెందుకు? మనమందఱము నేకీభవించితిమేని మాగురువు లేమిచేయఁగలరు? అంతగా వారు మమ్ము బహిష్కరింపఁజూచిన చోఁ మీస్మార్తులలోఁ గలసిపోవుటకు సిద్ధముగా నున్నాము. శాస్త్రీ! మీయభిప్రాయ మేమి?

శ్రీని—స్మార్తులలోఁ గలియుటకు మాత్ర మేమి మనచేతిలోనిపని యా? ఇందులకును శంకరపీఠస్థులసమ్మతి పుచ్చుకొనవలసియే యున్నది. లేనిచో వృథా రసాభాస మగును.

శాస్త్రి—పీఠస్థులసమ్మతి లేనిదే శిష్టులు కలసికొందురని తోఁపదు. పంతులగారితో నొకవేళ నేకపంక్తిని గాకున్నను నొక్కగదిలో భుజించుటకు మాలోఁ గొందఱు సమ్మతింతురేమో కాని మరికొందఱితో మాత్రము భుజింతురని నాకుఁ దోఁచదు.

సుబ్బ—మఱికొందఱనగా నెవ్వరు?

శాస్త్రి—ఎవ్వరో మీమనసునకు విశదపడలేదా?

గీ. అన్నివిధముల త్రాగుడు ♦ లభ్యసించు
ప్రముఖులేకాక మాంసభ♦క్ష్యములఁ గొనెడి
సుప్రబుద్ధులు వర్ధిల్లఁ ♦ జొచ్చినారు
వారిదుర్వృత్తి వారింప ♦ వలదె? మనకు.

రఘు—మాధ్వస్వాము లొకవేళ విశేషప్రాయశ్చిత్త మేమేని విధించినచోఁ బంతులుగారు కాఁజాలరు గదా! అప్పటిమాట యేమోచెప్పుడు?

దీక్షి—అప్పటిమాట యప్పుడు చూచుకొనవచ్చును.

పండి—చూచుకొంట కేమున్నది? అంతగావచ్చినప్పుడు మనస్వాముల వారిచేతనైన స్వల్పప్రాయశ్చిత్తము జేయించి పంతులుగారిని జేర్చుకొనవచ్చును.

సుబ్బ—అప్పటివఱకు మేమెవ్వర మూఁగుటకు నిశ్చయించుకొనలేదు.

దీక్షి—ఆఁగకున్న వారితో పాటు మీరును—

శాస్త్రి—తొందరపడినందులకు వారికంటె ద్విగుణముగా—

శ్రీని—ఈమాట లన్నియు ననవసరము. పండితులు వాకుృచ్చిన ట్లు క్రమముగా స్వాములవారియనుమతి పుచ్చుకొని వర్తించు టయే సమంజసము.

రఘు—పండితవర్యా! ఇఁక నీసంగతి గట్టిపెట్టి వ్యక్తురాంగ్రవివాహము ల గూర్చియు వితంతూద్వాహములఁగూర్చియు మీరు సంగ్ర హముగా నుపన్యసింపఁగోరుచున్నాను.

పండి—ఇంతవఱకు శాస్త్రవిచారములగూర్చి నాచర్చించునది యంత యు నాంధ్రపత్రికలలోఁ బడియుంటవలన నెల్లరకు నది విశద మైయుండును.

శ్రీని—ఆంధ్రపత్రికలలోనే కాదు. హిందూపత్రికలోఁ గూడ నెవ్వ రో నాఁటిసభావిశేషములు ప్రకటించియే యున్నారు.

పండి—' అధికస్యమధికంఫల ' మ్మనునట్లు మఱిపదిమంది తిలకించియుం దురు. సరే దానికేమి? ప్రస్తుతము పరిణయప్రక్రియఁగూర్చి విచారింతము.

సీ॥ విశ్వస్థలకునెల్లఁ • బెండ్లిగావించుటే
యుక్తమంచును గొంద • ఱుగ్గడింతురు
బాలవిధవల కుద్వాహంబుఁ జేయుటే
యుక్తమంచును గొంద • ఱుగ్గడింతురు

స్వైరిణులకు నర్థిఁ ♦ బరిణయం బెనువుఁ జే
యుక్తమంచును గొంద ♦ ఱుగ్గడింతు
వ్యక్తరాండ్రకును వి♦వాహంబు జరుపుటే
యుక్తమంచును గొంద ♦ ఱుగ్గడింతు

తే॥ గీ॥ పైవిధులయందు నెయ్యది ♦ బ్రాహ్మణాది
కర్మఠులకెల్లఁ జూడ న♦క్కఱనవచ్చు
దానిఁ జేపట్టుటే యొప్పి♦దంబు మనకు
ధీరవరులార! ద్విజకుల ♦ తిలకులార!

ఉ॥ పరిస్తుతభూరిమహాత్ముల ని♦వారణచేయగ నెంచి యెల్ల వి
శ్వస్తుల కుద్వాహమ్ములను ♦ సల్పఁగఁ గొందఱు వెండి బాలవి
శ్వస్తలకే వివాహములు ♦ సల్పఁగఁ గొందఱు నుద్యమించిరే!
శాస్త్రము రెంటియందు నది ♦ సమ్మతిఁజేయును చూడగానగున్.

విధవావివాహముఁగూర్చి బాలుశాస్త్రిమున్నగు మహామహు లనేకులు ఖండనగ్రంథములు వ్రాసియేయున్నారు. "ఇయంనారీ" త్యాది శ్రుతులననుసరిగా సమన్వయించుకొనలేక విధవావివాహము కృతయుగాదులనుండి దిగఁబడుచున్నదని కొందఱు భ్రమింతురే కాని విద్యారణ్యులవారిభాష్యము తిప్పిచూచినవారికి సంశయవిచ్ఛేదము కాఁగలదు. మఱియును

శ్లో॥ యదేకస్మిన్ యూపేద్వేరశనే పరివ్యయతి
తస్మాదేకోద్వేజాయేవిందతే
యన్నైకాగ్ంరశనాం ద్వయోర్యూపయోః
పరివ్యయతితస్మాన్నైకాద్వౌపతీవిందతే॥

అని యజుస్సంహితలోఁ జెప్పఁబడినప్రకారము యోజించితిమేని యొక

యూపమునకు రెండుత్రాళ్ళు కట్టవచ్చును గాన నొక్క డిద్ద ఱుభార్యలను బొందవచ్చును; ఒకత్రాటి ననేకయూపము లకుఁ గట్టుటలేదు. కాఁబట్టి యొక్కతె పెక్కుఱభర్తలను బొందఁగూడదని తేలుచున్నది. కొందఱేకకాలమున మాత్రమే స్త్రీ యనేకభర్తలను బొందరాదనియు భిన్నకాలములలో నెన్ని క్కొరిలెక్కఁ బొందవచ్చుననియుఁ గుయుక్తి తీయుచున్నా రేకాని యది యుక్తముకాదు.

శ్లో॥ ఊఢాయాః పునరుద్వాహం జ్యేష్ఠాంశంగోవధంతిధా
కలౌపంచ నకుర్వీత భ్రాతృజాయాం కమండలుమ్॥

అని యాదిత్యపురాణశ్లోకము స్పష్టముగా నూఢలకు నసఁగా వివాహి తలకుఁ బునర్వివాహము లేదని కంఠోక్తిగా దెల్పుచున్నదికదా!

శ్లో॥ మృతేభర్తరియానారీ బ్రహ్మచర్యేవ్యవస్థితా
సామృతాలభతేస్వర్గం యధాతే బ్రహ్మచారిణః॥

మృతభర్తృక బ్రహ్మచర్యవ్రతముఁ బాలించిన స్వర్గము లభించుననియు,

శ్లో॥ అజ్ఞాతశ్చద్విజోయస్తు విధవాముద్వహేద్యది
పరిత్యజ్యచతాంచైవ ప్రాయశ్చిత్తం సమాచరేత్॥

ద్విజుఁడగువాఁడు విధవను దెలియక యజ్ఞానముచేత బొందిన ట్లయిన వెంటనే దాని విడిచి ప్రాయశ్చిత్తము చేసికొనవలసినదని చెప్పి యుండఁగా విధవావివాహము పూర్వాచారమనుట శాస్త్రీయ మనుట యతిసాహసము. కాని కలిలో బాలవిధవలకుమాత్రము వివాహము సామాన్యపక్షముగాఁ గొంద ఱంగీకరించినారు.

నర—అర్జునుఁ డులూచి నెట్లు పరిగ్రహించెను? ఇది ద్వాపరయుగములో జరిగినదేకదా? ఇది పూర్వాచారమా లేక నవీనాచారమా?

పండి——ఉలూచిని విజయుఁడు వివాహము చేసికొనలేదు. భారతమందలి

శ్లో॥ "ఏవమేష సముత్పన్నః పరక్షేత్రేర్జునాత్మజః"

అని తెల్పఁబడియున్నదానినిబట్టి యర్జునుఁ డులూచిని వివాహముఁ జేసికొనలేదని స్పష్టపడుచున్నది. నియోగవిధిచే నులూచియందు నిలావంతుని బుట్టించెనని యెఱుంగునది. అదికాక వితంతువులు భర్తపోయినతక్షణమే జనకులసదనముఁ జేరుకొనవలసినదని శాస్త్రము గట్టిగా నియమించియున్నది. ఆపద్ధర్మముగా నొకవేళ గ్రహింతమన్నను మనువు పెక్కుతావుల విధవావివాహము మృగధర్మమని చెప్పి నిరాకరించినాఁడు.

తిమ్మా——శ్లో॥ నష్టే మృతే ప్రవ్రజితే క్లీబేచపతితేపతౌ
పంచస్వాపత్సునారీణాం పతిరన్యోవిధీయతే॥

అని నారదపరాశరస్మృతులందు నిరూపింపఁబడినదికదా? దీనివిషయము మేమిచెప్పెదురు?

పండి——ఆశ్లోకార్థ మక్షతయోనికావివాహములకు ననుజ్ఞయిచ్చుచున్నట్లు తేలుచున్నది. కాని యిదివఱకు వ్యాఖ్యానముచేసినవారిలో నొకరు యుగాంతరవిషయమనియు నింకొకరు పరివేదినీపరమనియు నభిప్రాయము పడియున్నారు. అదికాక తొల్లింటి భాష్యకర్త లెవ్వరు నామోదింపకుంటవలన నక్షతయోనులకైన మనవారు వివాహము చేయ సాహసింపకున్నారు. అయినను

శ్లో॥ ఉద్వాహితాపియాకన్యా నసంప్రాప్తాచమైథునా
పునస్సంస్కార మర్హేత యథాకన్యా తథైవసా॥

అని నారదుఁడును,

శ్లో॥ పాణిగ్రాహేమృతే కన్యా కేవలం మంత్రసంస్కృతా
సా చేదక్షతయోనిస్స్యా త్పునస్సంస్కార మర్హతి॥

అని వసిష్ఠుడును మరియు శాతాతపకాత్యాయనులు దయతలఁచి యక్షతయోనులవిషయ మనుజ్ఞ యిచ్చియున్నమాట వాస్తవమే కాని భాష్యకారత్రయములో నొక్కఁడైనను నీవిషయ మెత్తుకొనకుంట విచారణీయము.

సుబ్బ—మీరేమో పదిమాఱులు భాష్యకారులని యుగ్గడించుచున్నారు. ఇంకేమో మొదటిలో విద్యారణ్యులను నొక్కఛాందసుని గూడ స్మరించినారు. వీనివిద్య యరణ్యములపాలౌటవలననే వీని కీపేరు పెట్టఁబడినదికాఁబోలు !

శాస్త్రి—మన తెలివితేట లిట్లుంటవలననే సంఘసంస్కార మిట్లు దగ్ధమగుచున్నది. అదికాక హూణవిద్యాధురంధరు లగువారిలోఁ బలువురు నాస్తికులై యున్నారు.

ఉ॥ నమ్మరు వేదశాస్త్రములు ♦ నమ్మరు దివ్యపురాణకోశముల్
నమ్మరు యోగసిద్ధియును ♦ నమ్మరు విష్ణుపరాత్పరత్వముం
నమ్మరు మంత్రశక్తియును ♦ నమ్మరు జన్మపరంపరత్వ మీ
సమ్మతిలేనివారికడ ♦ సల్పఁగనేటికి ? శాస్త్రచర్చలన్.

నర—అన్ని నమ్ముచున్న యోయగ్రగణ్యులారా ! నాయీప్రశ్నకు సమాధానము చెప్పుఁడు. మీశంకరులభాష్యము ను భాస్కరుఁడును వారియుభయులభాష్యములను యాదవుఁడును వారిమువ్వురిభాష్యములను రామానుజులును ఖండించి వేఱ్వేఱుభాష్యములు రచింపలేదా ? ఇట్లొకరిమతము వేఱొకరు నిరసించుట పురాణసంప్రదాయమేకదా ? అట్టిచో విద్యారణ్యులగొప్పయేమి? మావిద్యాసాగరరామమోహనరాయులతక్కువేమి ?

శాస్త్రి—కం॥ భువి శంకరరామానుజు
లవతారపురుషులు కారె? యట్టిఘనులతో
వివశత సరిజేయఁగ మన
కవునా! యీరామమోహనాదివిమతులన్.

సుబ్బ—(క్రోపముతో లేచి)

తే॥ సకలవిద్యలు నేర్చిన ♦ సరసుఁ డెవఁడు
సహగమనకృతి మాన్పించు ♦ సదయుఁ డెవఁడు
అట్టిరామమోహనరాయ ♦ యతులగరిమ
యెఱ్ఱిగివారలు శాస్త్రిల ♦ కేమియెఱుక?

రఘు—శాస్త్రీ! సుబ్బయ్యా! మీరిట్లు వృథా చెలరేగుట వలదు. ఎవ్వరిని నొప్పించకుండ నెంతసేపువాదించుకొన్నను నిబ్బంది లేదు కాని యిట్లు దూలనాడుకొంట బాగుండదు. సభలో సంభాషించుపద్ధతి తెలియకున్న నోరూరకుంట యుత్తమము.

పండి—వీరికేమాత్రము విద్యారణ్యులనుబిరుద మందినమాధవాచార్యుల సంతచుల్కనగాఁ బల్కఁదగునే?

తే॥ విజయనగరరాజ్యంబు స్థాపించెనెవఁడు
పరఁగఁ బూర్వమీమాంసకు ♦ భాష్యమెవఁడు
వ్రాసె నట్టివిద్యారణ్యుఁ ♦ బ్రాజ్ఞతముని
జులుకనగఁ జూచువారలు ♦ గలరె ధరణి.

శాస్త్రి—క॥ క్రమగతి సమబుద్ధిని భా
ష్యము రచియించె నిలమాధవార్యులు కానన్
దమిని శిరసావహించిరి
త్రిమతస్థులు దాని ధిక్కరింపగనగునే.

పండితులేమో యక్షతయోనికలవిషయమై పక్షపాతము చూపుచున్నారు కాని మాస్మార్తులు మాధవాచార్యమతంబునకు భిన్నముగా వర్తింపరు.

దీక్షి—నన్నడిగినచోఁ జేయుట కిచ్ఛగించినప్పుడు సంసారసుఖములచవియెఱింగినక్షతయోనులకే చేయవలెను.

సుబ్బ—బళే. దీక్షితులు నిష్పక్షపాతబుద్ధితో సెలవిచ్చినారు.

శాస్త్రి—దీక్షితులయభిప్రాయముబట్టి బాలవితంతువులకు సైతము సమ్మతింపరాదనియే.

తిమ్మా—కావలసినదనికోరినవారందఱకుఁ బెండ్లి చేయింపవలసినదే. ఇంద్రియనిగ్రహ మేమి సుసాధ్యమా?

శ్లో॥ విశ్వామిత్రపరాశరప్రభృతయో వాతాంబుపర్ణాశనా
స్తేపిస్త్రీముఖపంకజంసులలితందృష్ట్వైవమోహంగతాః
శాల్యాన్నంసఘృతంపయోదధియుతంభుంజంతియేమానవాః
తేషామింద్రియనిగ్రహోయదిభవేద్వింధ్యః ప్లవేత్సాగరే॥

అందులో నధికకామాతురు లగుకాంతలవిషయము చెప్పవలెనా! ఈ కలికాలములో

శ్లో॥ స్త్రీణాం ద్విగుణ ఆహారోబుద్ధిశ్చాపి చతుర్గుణా
సాహసంషడ్గుణంచైవ కామశ్చాష్టగుణోభవేత్॥

అని చెప్పియున్నదికదా! "పరోపకారః పుణ్యాయపాపాయపరపీడనం" అనుసూక్తినైన గమనించి స్త్రీలను నిర్బంధింపక పురుషులకుఁ బలెనే పునఃపరిణయములు చేసికొనుటకు ననుజ్ఞయిచ్చుట న్యాయము.

శ్రీని—భర్తృసంయోగముగలదానికిఁ బునఃపరిణయంబుచేయుట వ్యభిచారముకాదా!

ఉ॥ ఇంతయెకాక భర్త లోక ♦ యించుకకొట్టిన లేక తిట్టినన్
జంతలు మందువెట్టియును ♦ జంపఁగఁ జూతురదేమియన్నఁ ద
త్కాంతుఁడు గాకయున్నఁ బర ♦ కాంతు మహోత్కరిఁ బొందవచ్చునం
చింతయు భీతిమాలి విను ♦ డింతులు సల్పుదు రెట్టిచర్యలేన్.

పండి—పంతులుగారు వ్రాసిచ్చినశ్లోకములుఁ బాటింపవలసినవే. ఐనను మిషనరీదొరసానులెంతమంది పరోపకారార్థముగాఁ బరిణయనములు వర్జించి విద్యాలయములలోనేమి వైద్యాలయములలోనేమి సేవచేయుచు స్త్రీలోకంబునకు నత్యంతహితము చేయుచున్నారు కారు! అంతదూరము వఱకుఁ బోనేల? పూనానగరపూర్వసువాసినులఁబోలెఁ జేతిపనులు మున్నగునవి యభ్యసించి దేశదారిద్ర్యము నివారించుటకుగాను మనవితంతువులు ప్రయత్నింపరాదా? అద్దానికి మనవారు ప్రోత్సాహపఱుపవచ్చునే.

సుబ్బ—మనము మాత్రము యథేచ్ఛగాఁ బదిసార్లయినను బెండ్లిండ్లు చేసికొనవచ్చును గాని స్త్రీలు మాత్రము దుష్కరమైన బ్రహ్మచర్యవ్రతములో దిగబడి జీవితకాలము నఘోరించవలసినదేనా?

దీక్షి—అట్లయినఁ బాపము మీరాయన్నకూఁతునకు నేలపుస్తెగట్టింపక విడిచిపెట్టినారు?

రఘు—దీక్షితులుగారూ! ప్రత్యేకవిషయము లెత్తుకొని ప్రసంగింపరాదు. దాన ద్వేషములు హెచ్చును.

పండి—పునఃపరిణయంబులుగావించుకొనుచున్న పురుషులేమిసుఖపడుచున్నారో నిత్యముఁ జూచుచున్నారము కామా? వారైనను నలువదేండ్లప్రాయముపిమ్మటఁ బరిణయంబులు పరిత్యజించుటే భావ్యంబు. అప్పటికి సంతానము లేనివారు పరార్థములోగా వివాహములు చేసికొంటకు నొకపక్షమున సమ్మతింపవచ్చును. ఇం

తేకాని షష్టిపూర్తి యైనవిధుషులుకూడ నేఁ సిశాలిఁనో కట్టి పెట్టుకొని కలకాలంబు దానినొంటుక గోయుట న్యాయము కాదు. ఇట్టిపెండ్లి గావించుకొనుటలోఁ బుణ్యమున్నదా ? పురుషార్థమున్నదా తిలకింపుడు. తుదకు వృథా యధోగతిపాలౌట కింతయు సందియము లేదు. ఇంక స్వేచ్ఛలేని స్త్రీలసంగతిఁ జెప్పనక్కఱయే లేదుగదా ? ఈనాఁప్పదేండ్లో యొక్కనూఱుపెండ్లిండ్లమునను జరిగియుండనచ్చును. అందొక్కటి రెండే మోకాని కవిరాజుకృష్ణమూర్తిగారు వ్రాసినట్లు తక్కినవన్నియు నేదోవిధముగా భ్రష్టమైనట్లే విందును. వితంతువివాహములు చేసికొన్నవారిలో దాంపత్యసౌఖ్య మనుభవించువా రొక్కరైనను లెక్కకుఁ గానరారు. ఈసంగతి యూకోదండరామునకే యెఱుక.

తే॥ ఒకఁడు దగుఁగొని యొక్క తె ♦ యూరువిడిచె
రచ్చకెక్కించి భర్తను ♦ రాసె నొక తె
మఱియు నొక్క తె నాల్గు నూర్మనువులోలిఁ
జేసికొని నివ్వె కనిపెట్టె ♦ నోసెజగను.

నర—జగము రోసినదని మీరేమో చెప్పుచున్నారు కాని క్రమముగాఁ బెక్కండ్రు పరిణయంబులఁ జేసికొనుచునేయున్నారు.

శాస్త్రి—ఎప్పటికిఁ బెండ్లికానినిర్భాగ్యదామోదరు లెవ్వరో తక్క నీపెండ్లిండ్లకుఁ దగినవారెవ్వరు నిచ్చగించుటలేదు. ఎంతమంది లౌకికులు సభలలో మాత్రము మొదట పెద్దగెంతులు వేసియు దైవము పరీక్షించినాఁడా యనునట్లు తమకు భార్యావియోగము తటస్థించినప్పుడు కేవలకన్యకలనే గట్టుకొనుచుఁ బూర్వాచారమునే పాలించుచున్నారుకదా ? విధవావివాహసంఘవృద్ధి

కావలెనని యుదేదీక్షగాఁ గ్రైస్తవులవోలె బోధింపుచుఁ బ్రియ
త్నించుచున్న సంవత్సరమునకు నేయొకటిరెండు కాకపోవునా ?

పండి—వితంతువులను లేవనెత్తి శరణాలయముపేరఁ దమయిండ్లకు రప్పించుకొంటవలనను, నొక్క బాలవితంతువులకే కాక యోగ్యతాయోగ్యతవిచక్షణము లేక యెల్లవిధవలకుఁ బుస్తెలు గట్టించుటవలనను స్త్రీపునర్వివాహము జగద్గర్హితమై యొత్తిల్లకున్నది. అదికాక మనలో సరిగాఁ గన్నియలకే పరిణయంబు లగుట దుర్లభముగా నున్నప్పుడు విధవలకెల్లఁ బెండ్లిండ్లుచేయుట యెట్లుపొసఁగును ? అమెరికాఖండమువారివలె నొకవేళ గుత్తపెండ్లిండ్లు చేసికొనుటకు మొదలుపెట్టెదమేని స్త్రీపునర్వివాహములంతట నిరాతంకముగా సాగించుకొనవచ్చును.

శ్రీని—బాలవితంతువులకు వారిజనకులే పెండ్లిండ్లుచేయుచు వచ్చిన చాల బాగుండెడిది. కాని విధవా శరణాలయంబులకు శరణుజొచ్చుటకంటె మానవతులకు మరణమే మేలు.

శాస్త్రి—మానవతు లెవ్వరు పోనిచ్చగింతురు ? ఎవ్వరో సామాన్యులే పరులపంచలకుఁ బోఁజూతురు.

తిమ్మా—ఏయుద్యమమైనను బ్రారంభదశలో గొన్నిలోపంబు లుండక మానవు. విధవా వివాహమునకు విత్తనమువేసిన వీరేశలింగముగారు జందెములు ద్రెంపుకొని బ్రహ్మోలగుటవలనను మఱికొన్ని కారణాంతరములవలనను వారియుద్యమమునకు వారే భంగకారులైనారని చెప్పుటకు మిక్కిలి విచారించుచున్నాను. కాని యందుఁగలలోపములనే వితర్కించుకొని తద్విముఖులగుట ప్రాజ్ఞులమతంబు కాదు.

ఉ॥ అక్షతయోనికాపరిణ♦యంబులె సల్పుచు వచ్చుచుండిరే
నీక్షితి మాఱులేక యవి ♦ యిప్పటి కెల్లెడ సాగుచుండెడిన్

బ్రతుకయమొందకుండఁ బతిపాటిగ నీఘనకార్య మెవ్వఁడే
దక్షునియజ్ఞమట్లుల వృథా చెడకుండఁగ నుద్ధరింపఁడే.

శ్రీని—తే॥ నైదికులమీఁదనున్న కార్పణ్యమునను
నలుగురకుఁ బుస్తెగట్టింపఁ దలఁచి యకట
త్వరపడెను గాని మొదటికే వచ్చె నష్టి
యాతురత చన్నె? యిట్టి కార్యములకైన.

పండి—ఈనింద పాపమొక్క వీరేశలింగముగారితలమీఁదనే వేయరాదు. వారికి మార్గదర్శకులైనవిద్యాసాగరాదిప్రముఖులయందిది నఱకే స్థిరపడియున్నది. నారదపరాశరస్మృతులప్రమాణంబు బాటించి కన్యాత్వము పూర్తిగాఁ జెడనిబాలవితంతువులకే మనవారు వివాహములు గావించుచుండిరేని క్రమముగా నీనాటికి వాగ్దత్తకలుగువలెనే యక్షతయోనికావివాహములును నిరాక్షేపణముగా సమయాచారములై సాగుచుండియుండును.

శాస్త్రి—శ్లో॥ సాచేదక్షతయోనిస్స్యాద్గతప్రత్యాగతాపివా
పౌనర్భవేన భర్త్రాసాపునస్సంస్కారమర్హతి॥

ఇత్యాదిశ్లోకములఁ దీసికొని బాలవితంతువులకుఁ బునర్వివాహమొకపక్షమున సమ్మతింపవచ్చునని యెంచువారు సంఘములోఁ బెక్కుఱు లేకపోలేదు. కాని యింతవఱకుజరుగుచున్న సంకరవివాహములలో జరుపఁదలఁచుకొన్న సక్రమవివాహములు కూడ సంక్రమించి పేడబెల్ల మేకమగునేమోయని వారు సంకోచించుచున్నారు. ఇదికాక పీరస్థులధాటికిఁ గూడఁ గొంత లొంగుచున్నట్లున్నది.

సుబ్బ—మనమందఱ మేకమతస్థులమైనచోఁ బీరస్థులు గీరస్థు లేమిచేయుదురు?

రఘు—“ గతానుగతికో లోకో నలోకః పారమార్థికః” అనునట్లు పరమార్థబుద్ధితో నాలోచించి నేఁడు కార్యము లొడఁగూర్చువా రెవ్వరున్నారు ? ఏదో యొకటొంపుదీయుచుఁ గార్యభగ్నముచేయుటందు మనవారు మహాశూరులు. “అక్షతాచక్షతాచైవ పునర్భూస్సంస్కృతాపునః” అను సూక్తిఁ జూచుకొని గుణయుతలగు క్షతాక్షతయోనికలకు వివాహములు గావించుటయే మదభిమతము.

శాస్త్రి—(నవ్వుచు) ఈయభిమత మెప్పుడు మీమదిలో నుద్భవించినదో కాని లోగడ మీవాక్యరత్నము లాకర్ణించినవారికి మీ రక్షతయోనికపక్షలోవారుగా—

రఘు—అధమపక్ష మక్షతయోనులకైనఁ జేయవలసినదని హెచ్చరించియుందునేమో కాని—

నర—సంతానములేనిక్షతయోనులకుఁగూడ ననుజ్ఞ యిచ్చుటే యుక్తము.

దీక్షి—చెలియలుకట్టు తెగనేకూడదు కాని తెగినచో నొకటి ముంచి మఱొకటి ముంచకపోవునా ?

> క॥ ఒక్కరు బాలవితంతుల
> నొక్కరు ప్రౌఢవిధవలను నూహింపఁగ వే
> ఱొక్కరు సైరిణులకు నొగి
> వెక్కసముగఁ బెండ్లిచేయ వెడలుదు రయ్యో.

నర—ఈవాదన యటుండనిచ్చి మన మింకపై వ్యక్తురాండ్రకు వివాహమునుగూర్చి పండితులయభిప్రాయము తెలిసికొందముగాక. ఇది సమ్మతించినను గొంతవఱకు వితంతువులగోడు తగ్గవచ్చునుగదా !

పండి—ఒకపక్షమున బాలవితంతువులకైన సమ్మతింపవచ్చునుగాని వ్యక్తురాండ్రకు నెంతమాత్రము సమ్మతింపరాదు.

రఘు—ఏమిరా! యిట్లానతిచ్చుచున్నారు, పూర్వకాలములో నీయాచారము లేదందురా?

పండి—లేకపోవుటలేదు. కాని ఘోషాపద్ధతి చేపట్టినక్షత్రియులలో మాత్ర ముండెడిది. మనబ్రాహ్మణులలో నీయాచార మెన్నండును లేదు. ఉన్నచో నారదాదులకు బాలవితంతులసంగతియెత్తుకొంటకే యవసరము లేకుండెడిది గదా!

శ్రీని—అదిగాక మనమగువలు తగినచదువరులు కానిదే యీవివాహము లంగీకరించుటకు నాకును సమ్మతికాదు.

తిమ్మ—ఘోషాపద్ధతి మహమ్మదీయులను జూచికదా! మనవార లవలంబించినారు. అంతకుముందు మనయార్యులకు ఘోషా యెక్కడనున్నది.

పండి—ఎవ్వరినిజూచి యెవ్వరు నేర్చుకొన్నారో కాని మనలో ముఖ్యముగా క్షత్రియులలోఁ బూర్వమునుండి యుండెననుటకు నిస్సందేహము.

శ్లో॥ వ్యసనేషునకృచ్ఛ్రేషు వివాహేషుస్వయంవరే
నక్రతౌనవివాహేచదర్శనందుష్యతిస్త్రియాః॥

శ్లో॥ యానశక్యాపురాద్రష్టుంభూతైరాకాశగైరపి
తామద్యసీతాంపశ్యంతిరాజమార్గగతాజనాః॥

అనునీరామాయణశ్లోకములవలన నే మనపూర్వులయాచారంబు గోచరింపవచ్చును. ఇట్టిఘోషాపద్ధతి చేపట్టుదుమేని మనబ్రాహ్మణయోషలకట్లే జరిగింపవచ్చును. కాన యిది యేకొందఱుసామంతులకో చేకొన నవకాశముండును.

సుబ్బ—ఈవిధవఘోషాపద్ధతి నెవ్వరు పెద్దచేయుదురు ?

పండి—అది సమ్మతికానప్పుడు మన యవ్యక్తురాండ్రకుమాత్రి మొప్పుకొంటయే యుక్తము.

నర—అవ్యక్తురాండ్రనగా నైదేండ్లపిల్లలకనియా ?

పండి—కేవలబాలికలని నాయభిప్రాయముకాదు. పదిపండ్రెండేండ్లకు నమముఁ జేయువలసినదని నామతము.

తిమ్మా—

ఉ॥ బొమ్మలపెండ్లివోలె మన • బొట్టెల కక్కట పెండ్లిచేసి యా
పిమ్మటఁ గొన్నినాళ్ళకునె • పెద్దలగా నొనరించి వారి ప్రా
యమ్ము సగమ్ముచేసి పురు•షార్థవిదూరులఁ జేయనేల ? ద్వై
వమ్ము సహాయమౌనె ? మన•వంటి కుబుద్ధుల కెన్నినాళ్ళకేఁ.

ఇట్టిబాల్యవివాహ మనుదురాచారఘోరపిశాచమును మారణహోమంబుచేసి మాపకున్నచో మనభారతీయులకు బాహుబల బుద్ధిబలంబులు నానాఁటికిఁ దీసికట్టై నాశరిల్లకమానవు.

క॥ తాతలకుం గలసత్వము
చూతుమె మన తండ్రులందుఁ • జొప్పడమన దా
నే తత్తనుధారుఢ్యము
సూతులయెడఁ జూడఁగుంట • చోద్యమె చెపుడీ !

పురుషులమాట యటుండ మన తరుణులమాట తలఁపనేరాదు. పది పదిరెండేండ్లకే కాపురమునకుఁ బోయి పదంపడి ముప్పదేండ్లకే పదికాన్పులుగాంచి ముదుసళ్లై మూఁడుచున్నారు. ఈమన తరమందు ముఖ్యముగా కాంతలు పొట్టికాకరులవోలె గిడసరిల్లుట చూచుచున్నాము కామా ?

సుబ్బ—పండితు లేరిఫారమ్మునకు సహకారులై నారో చెప్పకాని ప్రతి విషయ మేదో యొకటొంపు పెట్టుచునే యుందురు.

శ్రీని—సరిగాఁ జెప్పిన నట్లేయుండును.

తే॥ చిఱుతకన్నెల పెండ్లిండ్లు ♦ సెల్లవెట్లొ
పెద్దపనుచుల పెండ్లిండ్లు ♦ పృథివినట్లె
కూడ వొకట రండలసంఖ్య ♦ చూడవృద్ధి
యగు నొక్కట జారత్వ ♦ మతిశయిల్లు.

తిమ్మా—గీ॥ స్త్రీలకును విద్య చెప్పింపఁ ♦ జెడుదురంచు
వ్యక్తురాండ్రకుఁ బెండ్లియ ♦ యుక్తమంచు
మొనసివాదించు మనవారి ♦ మూర్ఖులనుచుఁ
దెల్లహారన్న మాటలు ♦ కల్లగావు.

ఉ॥ ధారుణి సష్టవర్షములు ♦ దాఁటనికన్నెకుఁ బుస్తెగట్టి యా
పై రహి ద్వాదశాబ్దములు ♦ పైఁబడునంతనె దానిఁగూడి సం
సారము చేయఁజొచ్చి మను♦మార్గము తప్పటకంటెనున్ దురా
చారము వేఱెయున్నదె వి♦చారము చేయుఁడు శాస్త్రశోధకుల్.

నర—గైక్వారుమహారాజు నిర్ణయించినపద్ధతి ప్రకారము షోడశాబ్దములు వచ్చుదాక స్త్రీలకును వింశదబ్దములు తరలుదాక పురుషులకును బరిణయంబులు గావింపకుంటయే సమంజసము. ఆపద్ధతి మన మవలంబించితిమేని మనమేమి మనభార్యలేమి మనపిల్లలేమి యాయురారోగ్యసంపన్నులమై మనుదుము. కావునఁ దొల్లింటి రజస్వలానంతరస్వయంవరవివాహములు పద్ధచేయుటే భావ్యము. ఈమాత్రపుస్వేచ్ఛ స్త్రీల కొసంగుట దూష్యము కాదు.

శా. స్త్రీ—

ఉ॥ ప్రాకటసత్పథంబగు న ♦ ప్రాచ్యులపద్ధతి ధిక్కరించి ని
ర్భీకత స్త్రీలజాతి కిల ♦ స్వేచ్ఛ నొసంగినజాతివారు ప
ల్పోకలు బోవువారె పువుబోడులపోడుము లేవగించి య
స్తోకవిచారమగ్నులయి ♦ తొట్రిలుచుండుట నేఁడు చూడమే.

ఇట్టియపూర్వపద్ధతి మనము పెద్దచేయుదుమేని "వ్రాయింగు" మున్నగు పాశ్చాత్యపద్ధతులు ప్రబలముకాకమానవు.

తిమ్మా—వ్యక్తురాండ్రు స్వయముగా వివాహములుచేసికొన్నచో వరకన్యాశుల్కములు తప్పిపోవునని కాఁబోలు పాపము వీరు విచారించుచున్నారు. (అని నవ్వి) ఆపద్ధతి యనుకూలదాంపత్యమునకు సహకారియాటఁ జేసి మన మంగీకరించుట యే సమంజసము.

పండి—

సీ॥ పెండ్లిచేసెడిహక్కు ♦ పెద్దలకేయున్న
మనుమార్గపద్ధతుల్ ♦ మంటగలయు
పెండ్లిచేసెడిహక్కు ♦ పెద్దలకేయున్న
వ్యభిచారవృత్తులు ♦ వఱలఁదొడఁగు
పెండ్లిచేసెడిహక్కు ♦ పెద్దలకేయున్న
సాంకర్య మెందును ♦ జరగుచుండు
పెండ్లిచేసెడిహక్కు ♦ పెద్దలకేయున్న
పాడుసంతానమ్ము ♦ ప్రబలఁదొడఁగు

తే॥ కానఁ బాశ్చాత్యులకుఁ బోలె ♦ కానిబుద్ధి
నేరికిని వారె పెండ్లింప్ల ♦ నేరుపఱచు

కొంట ద్విజులై నవారికిఁ ♦ గూడ దెందు
సరసమతులార ! సంఘాభి ♦ సక్తులార.

శాస్త్రి—

సీ॥ దాంపత్యసౌఖ్యంబు ♦ పెంపారఁజేయంగ
వ్యక్తురాండ్రకుఁ బెండ్లి ♦ యుక్తమన్న
వ్యక్తురాండ్రకుఁ బెండ్లి ♦ వారక సాగిన
స్వైరవృత్తులు చాలఁ ♦ బ్రబలఁదొడఁగు
స్వైరవృత్తుల నెట్లు ♦ స్వైరింతుమేని యా
పాశ్చాత్యధర్మముల్ ♦ వఱలఁదొడఁగు
పాశ్చాత్యధర్మముల్ ♦ వ్యాపకంబైన-చో
గార్హస్థ్యపద్ధతుల్ ♦ గంగఁగలయు
తే॥ ఉర్వి వ్యక్తురాండ్రకుఁ బెండ్లి ♦ యొప్ప దెందు
దాన దాంపత్యసౌఖ్యంబు ♦ తగ్గ దెందు
సంఘసంస్కారశబ్దమ్ము ♦ సార్థకముగ
మంచిపద్ధతు లేటికో ♦ మంటఁబెట్ట.

సుబ్బ—బాపురే ! ఈశాస్త్రులు బ్రహ్మయ్యశాస్త్రులకుఁ బ్రతిగాఁ గ
నుపట్టుచున్నాఁడే.

నర—నీవు పొరఁబడినావు. బ్రహ్మయ్యశాస్త్రులకుఁబ్రతి మనపండితులే.

పండి—ఏమి బ్రహ్మయ్యశాస్త్రులుగారు మీకంటె కంతచులకనగా
నున్నారా ? తఱచు మీ రూరక యాయనను దూఱుచుంటయుఁ
గని పెట్టుచున్నాఁడను. ఇద్ది పెద్దమనుష్యులకుఁదగినలక్షణము
కాదు.

ఉ॥ ఆర్యమతప్రచారమునకై బహుయత్నము లాచరించి త
త్కార్యధురీణుఁ డౌచు విమతస్థులవాదితల నుత్తరించి ధీ
వర్యులుమెచ్చ వ్యాసములు వ్రాసినబ్రహ్మయ శాస్త్రిమాత్రుఁడే
యార్యమునంతవాఁడు కుమతాంధతమఃపటలంబుఁ బాపఁగన్.

పండి—సీ॥ అలయార్యమతధర్మములను క్రైస్తవబోధ
కులమాఱ్కిఁ దిట్టెనా? కుటిలబుద్ధిఁ
శాస్త్రి—ప్రహసనంబులు వ్రాసి పరమసాధువుల సత్
ద్విజులనిందించెనా? వికటబుద్ధి
పండి—కుతయోనికలంకోడ స్వైరాంగనలకును
భర్తలం దార్చెనా? ధూర్తబుద్ధి
శాస్త్రి—సంఘంబుపై నల్గి జాతినీతులువీడి
భ్రష్టుఁడై పోయెనా? దుష్టబుద్ధి
పండి—తే॥ మఱియు నభియోగములఁ జిక్కి తఱి ననృతము
లాడి తప్పించుకొనియెనా? యధమబుద్ధి
జెల్లరే! బ్రహ్మయాఖ్యుండు చేసినట్టి
చెనుగులెయ్యవో చెప్పి దూషింపరయ్య
సరసమతులార! ధర్మప్రసక్తులార.

తిమ్మా—విసర్గలను లోపించి యంత్యపదము సంబోధనగా నుచ్చరించి ప్రస్తుతము మీరు చెప్పినతిట్టుపద్యమువలననే మీరు మూషుమూర్తుల బ్రహ్మయ్యను బోలియున్నారనుట నిశ్చయము.
శ్రీని—(నవ్వుచు) బావగారు బాహ్యముతోనే తృప్తిపొందినట్లున్నది.
తిమ్మా—ఎవ్వరెఱుంగరీపద్యభావము? దీని గూఢభావమునకు నానందించుసరసు లిక్కడ తమరొక్కరే కనిపించుచున్నట్లున్నది.
పండి—సరే యీవిరసంబులకేమి? అభిప్రాయభేదములును రాగద్వేషములు మనుజమాత్రులకు సహజగుణంబులేకదా?

క॥ స్వైరిణులకు క్షతయోనుల
కారయఁ బెండ్లిండ్లు సల్పు♦టన్నఁ గడుదురా
చార మశాస్త్రీయ మగుట
ధారుణి నవి సమ్మతింపఁ ♦ దగదు ద్విజులకున్.

తే॥ కాన నతిబాల్యదశయందుఁ ♦ గాక వ్యక్త
రాండ్రు కాకపూర్వమ్మె క♦న్యలకుఁ బెండ్లి
సలుపవలె వెండి తగుశాంతి ♦ సలిపి బాల
విధవలకు వివాహంబు గా♦వింపఁ జెల్లు.

తిమ్మా—ఇట్లయిన వ్యక్తరాండ్రగు బాలవితంతువులకుఁగూడ గతి కల్పింపరా ?

పండి—వ్యక్తావ్యక్తవివక్షిత బాలవితంతువులవిషయములోఁ బాటింపఁ బనిలేదు. కాని తక్కినవారి—

శ్రీని—గట్టిచిక్కే వచ్చినది. బాలవితంతువులలో వ్యక్తరాండ్రకనుజ్ఞ యిచ్చినప్పుడు దానితోడనే తక్కినవ్యక్తరాండ్రకు సమ్మతింపవలసివచ్చును.

పండి—ఇదియొకయాపద్ధర్మముగా గ్రహించునది. ఇంతేకాని వ్యక్తరాండ్రకెల్ల ననుజ్ఞయిచ్చుటవలన బహుళానర్థకము లున్నవి. వివాహములు విళంబములైనచో స్వైరిణులై సంచరింతురు. అదియటుండ వారు యథార్థముగా వ్యభిచరింపకపోయినను గిట్టనివా రెవరేని లేనిపోనియపవాదములు వేయుదురు. దాన నొకప్పుడు పెండ్లిండగుటయే దుష్కరమగును. అయినను నల్వురితో నాలోచింపక రజస్వలానంతరవివాహవిషయమై నే నిదమిత్థంబని యేమియుఁ జెప్పఁజాలను.

సుబ్బ—స్వైరిణులనగా నెవ్వరు ?

పండి—'స్వేచ్ఛావిహారిణీః స్వైరిణీః' అనగా జారిణియని యర్థము.

నర—స్వేచ్ఛగానుండు స్త్రీలెల్లరు జారిణులేనా ?

శాస్త్రి—అందులకు సందేహమా ?

తే॥ ఒకరితోఁ జూడ భాషింతు • రొక్కనరుని
జూతురు విలాససంపద • సొంపుగులుక
మఱియు నొక్కరిఁ దలఁతురు • మనసులోనఁ
గూర్మి ప్రియుఁడెవ్వఁడో ముద్దు•గుమ్మలకును.

అనులోకానుభవసంపన్నుండగు భర్తృహరిపద్యమును వితర్కించి వాదింపుఁడు.

దీక్షి—క॥ వనితలకు స్వయంవరము స
కనుజ్ఞ యిచ్చుటయు వెండి • యాంగ్లేయులవి
ద్య నొసంగుటయు మనకంటెని
మనవేల్పులనని పొడిచికొను • మర్యాదయగుఁగా.

గీ॥ విధవపెండ్లి వలన • వెడలెడు పెనుబాధ
లివుడు కొంతనటకు • నెఱిఁగి లోక
మరయునింకఁ దెలియు•దామె స్త్రీలకు స్వేచ్ఛ
నిడుటవలనఁగల్గు • నిడుమ లకట.

సుబ్బ—ఈదినము పండితులతోపాటు శాస్త్రిదీక్షితులవిజృంభము చాలవిశేషముగానున్నది.

శ్రీని—తమ రిదేనా తగ్గినది ? ఇం దెవ్వరి కెవ్వరుఁ దీసిపోయినవారు లేరు. సంప్రదాయస్థుండగుదీక్షితులు చెప్పునట్లు మన స్త్రీల కేటికి హఱాణభాష చెప్పించుట ? దానిమూఱిహపరసుఖదాయికంబగు సంస్కృతవిద్య నిప్పింపరాదా ? అట్లొప్పించితిమేని మనకులాంగ

నలు తొంటిసాధ్వులవోలె మానవతులై సుగుణసంపదయు ధీవిశేషంబునుగలప్రజఁ బడయఁగలవా రగుదురు. దాన దేశం బచిరకాలములో నున్నతదశకుఁ బ్రాపించి వర్థిల్లగలదు.

ఉత్సా॥ ఎంతదనుక స్త్రీలకర్థి • స్వేచ్ఛ నీయకుందురో
యెంతదనుక వ్యక్తరాండ్ర • కేది పెండ్లి చేతురో
యెంతదనుక జాతిమతము • లెల్ల మాపఁజూతురో
యంతదనుక హిందుదేశ • మతిశయిల్ల దెట్లును.

పండి.—సీ॥ ఏదేశమెన్న న • నాదినుండి వర నా
గరకత్వము వహించి • ఘనతఁ గాంచె
నేదేశమెన్న రా • మాదికవీరనృ
పాలముఖ్యులచేత • నేలఁబడియె
నేదేశమెన్న సం • భృతవైభవంబుచే
నన్యదేశంబుల • నధికరించె
నేదేశమెన్న నా • వేదవిద్యాదుల
మంత్రతంత్రంబుల • మహిమమించె

తే॥ అట్టిమనహిందుసీమ నేఁ • డిట్టిహీన
మైనస్థితికి వచ్చుట కన్ను • లార జూచు
చుండి యిట్లుపేక్షింప మీ • కొప్పునొక్కొ
మానధనులార! దేశాభి • మానులార.

ఆ॥ వె॥ ద్విజుల హెచ్చరించి • పీఠస్థులను మేలు
కొలిపి సంఘలోప • ములను దీర్చి
తగినకట్టుబాట్లు • తడయక నిల్పనొ
సంఘవృద్ధిఁ గోరు • సరసులకును.

(ఇట్లుచెప్పి పండితులు స్వస్థాన మలంకరించును)

రఘు——(లేచి) సభాసదులారా ! ఇన్నాళ్ళకు నడుమ నంతగా నేయంతరాయము లేకుండ సభ సాంతముగా జరిగినందులకు నెంతయు సంతసించుచున్నాను. పండితులు సరసముగా శాస్త్రచర్చ సల్పుటయేకాక నేను జెప్పవలసినయంశములు కొన్ని తానే చెప్పి నాభారము తగ్గించినందులకు నాయనకు నానమస్కృతులు ముందుగా సమర్పించుచున్నాను. పండితులు సూచించునట్లు మనయాంధ్రులలోఁగలయన్నినాడులవార మొక సంఘముగా నేర్పడి ప్రతిసంవత్సర మొక్కొకపట్టణములో సమావేశమై సంఘసంస్కారము చేసికొనఁగడంగుట సమంజసము. ఇందులోఁ గూడ స్వాములవారిపెద్దఱికము పెట్టుకొనియే కథ సాగింపవలెనని పండితులయభిప్రాయము. కాని వారినిజేర్చుకొని కార్యసాధనకుఁగడంగుట కుక్కతోఁకఁ బట్టుకొని గోదావరిలోఁబడి యీఁదుటవంటిదగును.

అదియటుండ మొదటిలో——

"శ్లో॥ అశ్వాలంభం గవాలంభం సన్న్యాసం పలపైతృకం
దేవరాశ్చ సుతోత్పత్తిః కలౌ పంచ వివర్జయేత్॥"

అను నీశ్లోకానుగుణ్యముగా సన్న్యాసముఁ గలివర్జితముగా ధర్మజ్ఞులు వాకుృచ్చియున్నారుకదా ! అట్టిచో సన్న్యాసవేషధారు లగుపీఠస్థులు గృహస్థుల మగుమనమీఁద నధికారము వహించుట విచారించిచూడఁగా నిది మనయొప్పిదల తప్ప వేఱొకటికాదు. అయినను గొందఱియభిప్రాయముప్రకారము కొన్నాళ్ళు పీఠస్థులపెద్దఱికముమీఁదనే జరిగించి చూతము గాక. వా రేమాత్రమేని సంస్కారమునకు సహకారులు కాని నాఁడు వారిని ద్రోసిరాజుచేసి యథేచ్ఛగాఁ గార్యనిర్వహణము

గావించుకొందము. ప్రస్తుతము మనతీర్మానములకు వారే రీతిగా నామోదింతురో యుత్తరములద్వారమునఁ దెలిసికొన వలసియున్నది. ఇందు మనకై పీఠస్థులు ముఖ్యముగా గమనింపవలసినవి.

సీ॥ (1) వాగ్దత్తకలకట్లు ♦ బాలవితంతుల
యుద్వాహములకైన ♦ నొప్పుటొకటి
(2) పదియేండ్లదాఁటని ♦ పసికందులకుఁ బెండ్లి
చేయరాదంచు శా ♦ సించుటొకటి
(3) భరతఖండము దాఁటు ♦ వారికి స్వల్పని
ష్కృతి విముక్తిని దయ ♦ చేయుటొకటి
(4) ఆలయపీఠాధి ♦ కాదాయములతోడ
శాస్త్రవిద్యలు వృద్ధి ♦ సల్పుటొకటి
(5) తే॥ వెండి పండితకోటికి ♦ వేతనంబు
లేర్పఱచి వారిచే బోధ ♦ లెల్లరకును
సరవిఁ గావించుటొక్కటి ♦ జరిగెనేని
సంఘ మభివృద్ధియౌటకు ♦ సంశయంబె ?
మానధనులార ! సంఘాభి ♦ మానులార.

మఱియు మనము పీఠస్థులసాహాయ్యంబున గమనింపవలసినవి.

(6) క॥ నిరసింపఁగవలెఁ గన్యా
వరశుల్కములు మధుమాంస ♦ భక్షణము మఱిన్
(7) నెరపవలె నాడుభేదము
పరికింపక భోజనములు ♦ పరిణయము లొగిన్.
(8) క॥ ద్వైతాద్వైతవిశిష్టా
ద్వైతమ్ములు వేదచోది ♦ తమ్ము లగుటచే

నేతన్మతస్థు లెల్లరు
భాతిగ జరుపంగ నొప్పు ♦ బాంధవ్యంబుల్.

(9) క॥ మరియుఁ బరార్థముఁ దాఁటిన
పురుషులు తలపెట్టరాదు ♦ పునరుద్వాహం

(10) బరయఁగఁ బదియాఱేండ్లున్
దరలిన యువతులకుఁ బెండ్లి ♦ తగదనుటొప్పున్.

ఇందలి (చివరనున్న) 9, 10 తీర్మానములు వివాదాంశములగు టఁజేసి ప్రస్తుతము విడిచిపెట్టనచ్చును. ఈ పైఁజెప్పిన వేశాక సంఘాభివృద్ధికరమగు కార్యము లనఁగా నర్థులకు నర్థంబును విద్యార్థులకు విద్యయు మున్నగు ధర్మకృత్యములు మనము శ్రద్ధాభక్తులతోఁ గావింపవలసియున్నది. ఇట్లు జరిగినంగదా మన దేశము వర్ధిల్లుట కవకాశము గలుగును.

శ్రీని—సభాధ్యక్షులు సంభాషించినరీతిగా మననిర్ణయంబు లెల్లఁ గ్రమముగాఁ బీఠస్థుల కెఱింగించి పదంపడి వారియొద్దనుండి యంగీకారపత్రికలు తెప్పించుపనికై పండితులను నియోగిం పవలసియున్నది.

రఘు—చెప్పమఱచితిని. ఈపనికిఁ బండితులు పూనుకొనవలసినదనియే నాయభిప్రాయము. ఇంకనుండి మనయాంధ్రబ్రాహ్మణసంఘ మునకు నీయన కార్యదర్శిగా నుండవలసినదని తీర్మానించు చున్నాను. ( అందఱు నల్లెయందురు. )

( తెరలో )

ఉ॥ రా జదె ! సత్పథస్థుఁడయి ♦ ప్రాగ్దిశఁబొల్చి కళాప్రదాతయై
భూజగ మేలఁజొచ్చెను, ద ♦ మోహాననంబగు నింక నాశలుఁ

దేశ మొసంగుఁ బ్రాణులకుఁ ♦ దీవ్రత డిగ్గి ప్రశాంతి గల్గెడిఁ
రా జన నిట్టు లున్న గద! ♦ ప్రస్తుతికెక్కెయుఁ గీర్తిఁ గాంచుటల్.

తిమ్మా—ఓహో ! అప్పుడే చంద్రోదయమయినట్లు గోచరించుచున్నది. ఇయ్యది మనసంఘాభ్యుదయంబునకు భావిశకునంబుగాఁ బరిగణింపవచ్చునని పూర్తిగా విశ్వసించుచున్నాను. నేఁటికింక సభ చాలింతము.

(అని యందఱు నిష్క్రమింతురు.)

ఇది షష్ఠాంకము.

శ్రీమతే వేంకటేశాయనమః

# సంస్కారదర్పణము.

## సప్తమాంకము.

### దూషకవిదూషకప్రవేశము.

దూష—ఓయీ ! మనయూళ్లో ముచ్చట్లేమి ?

విదూ—బావా ! ఇదిగో ముచ్చట్లమూట యిప్పుతున్నాను.

దూష—నే నెక్కడిబావనురోయీ ! నీసరసం మండేటట్టే వున్నది. మూటనుచున్నావు. ఎన్నున్నాయి ?

విదూ—యెన్నో కొన్ని ; నీకుఁ గావల్సినవేమో యడుగు ?

దూష—అన్నీ కావాలె.

విదూ—( తెరప్రక్కనుండి యొకమూట దెచ్చి దూషకుని నెత్తిమీఁదఁ బెట్టును.)

దూష—నేనేమి చాకలివాడనుకొన్నావురా. నీహాస్యము తగులబడేటట్టున్నది.

విదూ—నిన్నటివరకు నీవు గార్ధభాలమీదనున్న వేషధారులమీదనున్న సవారిచేయటం చూచిన్ని——అదికాక నీచెమలా చూస్తే సరింగా అట్లా వుంటావు.

దూష—నీకేమి పిచ్చెత్తిందా ? భాగవతమేళం హాస్యగాడివలె యీ యసందర్భప్రలాపాలు యేమిటి ?

విదూ—నీబోటికృష్ణవేషగాడిదగ్గర నాబోటిహాస్యగాడు వుంటేగాని శోభిస్తుందా ?

దూష—ముచ్చటలేమేని చెప్పరా అంటే యీపిచ్చిసాదంతా యేమిటో?

విదూ—మనముచ్చటలు ముందుగా చెప్పినాను. జాతంటే చించుకొని మండిపడి చస్తారు. అదికాక దొంగతనంగా నాయుళ్ళపంచల్లో కుడుస్తూవున్న మీకు చాకలివాడంటే యెందుకోయీ యింతకోపము ?

దూష—జాతీ నీతీ పాటించకుంటే మాత్రం చాకలివాడనౌతానురా? యీకాలంలో నాల్గుపైసలు ఆర్జించుకొనేవాళ్ళదే గొప్పజాతి. "డ్యామిట్" భోజనంకోసం ముష్టియెత్తుకుంటూ పూటకూలి జీతగాండ్రకంటె కనిష్టమయిన బ్రాహ్మలయితేమాత్రం గౌరవింపబడతారా ?

విదూ—అట్లయితే నేను చూస్తూవుంటే నీ జంద్యాలు తెంపుకో.

దూష—ఏమి నాగ్రహచారము! ఆర్యసమాజంవాళ్ళు తురకలకు దూదేకులకు జంద్యాలు వేస్తూవుంటే నన్నేమి తీసివేయమంటావు.

విదూ—బ్రహ్మసమాజంకంటె ఆర్యసమాజం యెక్కువాయేమి ? జాతి పాటించకుండా జంద్యాలుంచుకునే ఆర్యసమాజికులుకంటె నింజంగా చూస్తే బ్రహ్మసమాజికులె మెరుగు. అందులో కొంత లోకవంచనం కన్పడుతుంది.

దూష—లోకవంచనం యేమున్నది ? ఇంతకు యీదినాల్లో ఎవరు మాత్రం మహానైష్ఠికులుగా వున్నారు. ఏకొంతమందో గాని నూటికి తొంబై వాళ్ళు సంధ్యావందనముక్కలే రావు. ఆవచ్చినవాళ్ళలో శ్రద్ధగా వార్చేవాళ్ళే అరుదు.

విదూ—ఔను. నీవుచెప్పినట్లు మనవాళ్లు రైళ్ళలో పూటకూళ్ళలో సంకోచించక బాహాటంగా భోజనం చేస్తూవున్నారు. అదికాక "సోషల్గేర్సింగ్సు" అనుపేర సంకరపుభోజీలు చేస్తూవున్నా

రు. కాని యివి దూష్యములుమీ. శిష్టులు వీటిని నిరాఘాట
ముగా ఖండిస్తూనే యున్నారు.

దూష—నీమొగమునకు నీవుకూడా చెప్పాలె !

విదూ—నేనేమి అతినాగరకుండననుకొంటావా యేమిటి ?

దూష—అతినాగరకులంటే యెవరు ?

విదూ—ఎవరా ! మీబోటి ప్రబుద్ధులే ?

తే॥ గీ॥ విధవలకుఁ బుస్తెగట్టింప ♦ వెడలువారు
వేశ్యలకు వేడ్క బెండ్లిగా ♦ వించువారు
కులవధూటుల సభలకుఁ ♦ బిలుచువారు
జగతి నతినాగరకులన ♦ నెగడినారు.

మరియు

క॥ పంచముల నుద్ధరించెద
మంచును నడియాసఁబూని ♦ మందమతు లిలన్
గొంచక వారలతోడ భు
జించెద రికక్రియలమాత్ర ♦ క్షేమముఁగలదే.

దూష—జోళ్ళషాపుపెట్టి గొడారివాళ్ళ కూటిలో బుగ్గివేసినబుద్ధి
మంతు లగుతమరుకూడా శిష్టకోటిలోనివారా యేమి ?

విదూ—ఆషాపు మామామపెట్టాడుకాని నా సొంతంది కాదు. వాడికి
లోగడ బాకీ పడియుండడంవల్ల విధిలేక యీవెధవపని కొప్పు
కొన్నాను. కాకపోతే దాన్ని నేను ఘనందుచేస్తానాయేమి ?
యిదె నాపద్యం విను.

సీ॥ చెప్పులనమ్మటే ♦ గొప్పవృత్తిగనెంచి
వేదాదివిద్యలు ♦ విడిచినారు

గొడ్ల గోయించుటే ♦ గొప్పవృత్తిగనెంచి
వేదాదివిద్యలు♦ విడిచినారు
కూఁతులనమ్మటే ♦ గొప్పవృత్తిగనెంచి
వేదాదివిద్యలు ♦ విడిచినారు
కొమ్మలఁదార్చుటే ♦ గొప్పవృత్తిగనెంచి
వేదాదివిద్యలు ♦ విడిచినారు

తే॥ ఆత్మకుక్షింభరత్వమే ♦ యజ్ఞులగుచుఁ
బరమపురుషార్థముగనెంచి ♦ భ్రాంతి మునిఁగి
యగ్రజాతులు దిగి రిట్టి ♦ యధమవృత్తు
లందుఁ గలికాల మహిమ నే ♦ మందునోయి.

దూష—ఎవరిచేత చేయించుకొన్నావు? ఈపద్యముచూస్తే మిాబా
వదిలాగుంది.

విదూ—ఈమాత్రముపద్యం అల్లడం రాకపోతే గ్రంథాలు చేస్తూవు
న్నా నెట్లా?

దూష—నీగ్రంథాలునరే నీబ్రతుకునరే! ఇంక నీగొప్పలు కట్టిపెట్టు.

విదూ—భోజరాజునుచూస్తే కవిత్వం వచ్చేటట్టు నీమొగముచూస్తే
యెవరికేని డాబులు కొట్టబుద్ధి.

దూష—ఓరీ భాయీా! (అని వీపుమిాఁదఁ జేయివేసి) నీవున్ను నేనున్ను
వకటికావాలె కాని మనగుట్లు మనమే బైటబెట్టుకుంటే యే
మిబాగుంటుంది? ఊళ్ళో ముచ్చట్లేమో అనుగుతే యీావెధ
వసాదంతా యెందుకు?

విదూ—వెధవసాదంటే జ్ఞాపకమువచ్చింది చెప్తాను విను. సుందరమ్మ
తల్లడం—సుబ్బరావు సుగ్రక్కడం—తిమ్మాజి బొక్కడం (అని
మూటవిప్పి దులిపివేయును.)

దూష—ఏమిటి యీఅకటావికటము మాటలు? వేంకటేశం సుం
దరమ్మను తర్లించాడా యేమిటి?

విదూ—యింకా యెరుగకున్నావా యేమి? ఆవెంకటేశంగాడు చదువు
చెప్తాను అనే మిషమీాద ప్రవేశించి సుందరమ్మను లేవనెత్తుకు
వెళ్ళాడు.

దూష—అయితే సుబ్బయ్యపెండ్లి సిల్చినట్లేనా?

విదూ—రఘునాధరావు దయతలస్తే——

దూష—జోగమ్మ కిష్టంలేదని వింటానే.

విదూ—అన్న మోహానం బోధమీాద కావచ్చును. ఆమాట కేమిగాని
పాపము తిమ్మాజిపంతులకు చాలా అపఖ్యాతి కల్గింది.

దూష—సుందరమ్మ లేచివెళ్ళవలసినంతయిబ్బం దేమి కల్గింది?

విదూ—సుబ్బారావుని చేసుకోవలసిందని పంతులుగారు బలవంతపెట్ట
డం వల్లనే యింతపుట్టుంది. వెళ్ళింది వక్కర్తె వెళ్ళక ఘూసిరాజు
వారిబొట్టివలె పదివేల రొక్కం చిక్కపెట్టుకొని వెళ్ళింది. ఇందు
కోసమే మనవారు విధవపెండ్లిండ్లకును అంతకంటె యువతీవి
వాహాలకు అంటె జంకుతారు. స్వేచ్ఛయిచ్చిన సుందరమ్మచ
ర్య చూచావా! యీవిధవసంస్కారం పుట్టకపూర్వం యేగొ
డవా లేకుండ వుండేది.

తే॥ కుక్కలను జంపుకొలఁదిని • గుక్క లెట్లు
వృద్ధియగుచున్నవో యట్లె • విధవలకును
బెండ్లిజరిగించుకొలఁదిని • బెచ్చుపెరఁగఁ
జొచ్చె నిలముండల జనాభ • యచ్చెరువుగ.

దూష—వేంకటేశము పుణ్యము పులిసింది. స్వయంవరం పెద్దచేస్తూ
వున్నపంతులుగారు సుందరమ్మ కోరుకొన్నవాని కిచ్చివేశా
రు కాదేమి?

విదూ—తమదాకవ స్తేగాని ఎందులోనుండేమంచిచెడ్డలు తెలియవు. ఇట్లాగే వుంటాయి మీా అతినాగరకులు స్త్రీలకుయిచ్చేస్వేచ్ఛ. మొదటిలో వేంకటేశంను ఖయిదుచేయించాలని పంతులుగారు ఆలోచించారు గాని ముకుందం బోధవల్ల ఆపని మానుకొన్నారు. కాని సుబ్బారావు వాడిపై ఎందులకో కేసు చేస్తాడట.

దూష—సరే వాళ్ళేలాగుయేడుస్తే మనకేమి ? పంతులుగారి ఆంటీ సంగతి యేమయినా తెలిసిందా ?

విదూ—ఏమయిందో నాకుకూడా తెలియదు. కాని సుబ్బారావు వగైరా కావించినవిందులవల్ల వ్రాళ్ళో రెండుకక్షలై దొమ్ములాడుకొంటున్నారు. వకతట్టు నరసింహారాయుడున్ను మరొకతట్టు పండితులున్ను మొనగాళ్లై వున్నారు.

దూష—(తెరవంకఁజూచి) అదిగో పండితులు శాస్త్రిల్లుగార్లు ఎక్కడికో మహాఅడావడిగా వెళ్ళుతూవున్నారు.

విదూష—అయితే ఆతమాషయేదో మనముకూడ చూతాము గా.

(అని యిద్దఱు నిష్క్రమింతురు)

ఇది విష్కంభము.

---

[రఘునాథరావు కుమారునితోఁ బ్రవేశించును.]

రఘు—నరసింగరాయనింటిలోజరిగినవిందునకు నీవుకూడఁ బోయినట్లు వినుచున్నాను. అ దెంతవఱకు నిజము ?

మోహ—పత్రికలలోఁబడినవిషయము లబద్ధము లెందుకగును ?

రఘు—అట్లయిన నీవు భోజనము చేసినట్లే గణింపవలసివచ్చును. దానఁ బెక్కుచిక్కులు తటస్థించును. నామాటవిని నల్వురు నడిగినప్పు

డు చేసిన ట్లొప్పుకొనకుము. ఈకాలములోఁ గొంతవఱకు లౌకిక మవలంబింపకున్న వ్యవహారములు సాగనేరవు.

మోహా—నానాలుకఁ గోసివేసినను సరే యసత్యమాటకు నిచ్చగింపను. మీ కిష్టము లేకున్న నన్ను వేఱుపెట్టుఁడు.

రఘు—నీమాధ్యమే నీది కాని మంచిసెబ్బర లరయవలదా? ఇంతవయస్సు వచ్చినది కాని నీజడ్డుతనము విడువకున్నావు. తోపటిచైత్రవైశాఖములలో మీచెలియలు మాచమ్మపెండ్లి సరిగా జరుగనీయవా యేమి?

మోహా—జోగమ్మకుఁ బెండ్లి కానిదే మాచమ్మ కేమితొందర? వ్యక్తురాలైనపిమ్మట మాచమ్మకుఁ బెండ్లి చేసినఁగదా! మీసభాపతిత్వము సార్థకమగును.

రఘు—ఋతయోనులకు నాకిష్టము లేదని యిదివఱకే చెప్పియున్నాను గదా? అదికాక జోగమ్మ కిష్టము లేదనియే మీయమ్మ చెప్పుచున్నది.

మోహా—ఇష్టమున్నదని దానిచేత మీముందర నొప్పించిన సరియా?

రఘు—చేసికొనువారు దొరకవలదా? అదికాక పండితు లిష్టపడనప్పుడు నేనై జోగమ్మకుఁ బెండ్లి చేయఁదలఁచుకొనలేదు.

మోహా—పండితులు గిండితులమాట యెందులకు? చేసికొనువారు దొరకినప్పుడు మీరు చేయుట కొప్పుకొందురా?

రఘు—వేంకటేశమా! నీవు చెప్పఁదలఁచుకొన్న వరుఁడు.

మోహా—వేంకటేశము కాదు. సుబ్బారావు.

రఘు—వానికేమో సుందరమ్మ నిత్తురని విన్నాఁడనే!

మోహా—మీరింకను పెరటిదారిలోనే యున్నారు. సుందరమ్మను లేవనెత్తి వేంకటేశము రంగూనునకు వేంచేసినాఁడఁట.

రఘు—పంతు లూరకున్నారా ?

**మోహ**—పంతులు మించజరిగినదాని కేమిచేయును ?

రఘు—కిడ్నాపుచట్టముక్రింద కేసుచేసిన వేంకటేశము పెంకెతన మడంగిపోవును.

**మోహ**—సుందరమ్మకుఁ బదాఱేండ్లప్రాఁబడియున్న వంట. కాఁబట్టి పంతులుగారు వెనుకదీయుచున్నారు. కాని నిన్నటిదినము మఱొక విశేషము విన్నాను. సుందరమ్మ లేచి వెళ్లినప్పుడు పదివేలప త్రములుకూడఁ బట్టుకొని వెళ్లినదఁట.

రఘు—ఇందుకోసమే మనవారు "బాసు" పెండ్లిచట్టమన్న భయపడినారు. క్రైస్తవులలోఁగాని హిందువులలోఁగాని చేరక మధ్య త్రిశంకునిఁబోలె వ్రేలాడుచుండిన "బ్రహ్మో"లయవస్థకుఁ గనికరించివారిని మరల మనహిందువులలోఁ జేర్చుకొనునిమిత్తమై యీ బాసుచట్టము నామోదింపవచ్చునని యిప్పటిలో హెచ్చరించితినే కాని కర్మముచాల కద ప్రభుస్వీకారముఁబడసియుండినచో మన బిడ్డలే మనపరువు తీసివేసియుందురుగదా ! ఏదయినను నిదానింపక పెద్దచేయరాదు.

**మోహ**—పండితులు మంత్రప్రయోగముచేసి మిమ్ముఁ దనవలలో వేసికొన్నట్లు కనపడుచున్నది. బాపురే ! బాసుచట్టమునుండ నిప్పుడు నిరాకరించుచున్నారే ! దీనికేమిగాని జోగమ్మను సుబ్బారావున కియ్యకున్న నింక నరసింగరాయాదులు మనమర్యాద దక్కనియ్యరుసుఁడీ. ఇప్పటికే మిమ్ము రెండవసుబ్బారావు పంతులుగారని కొందఱనుచుందురు.

రఘు—క॥ నలువురు మెచ్చనిపద్ధతి

నిలనెంతటి మంచిదైన ♦ నే నొల్లఁజుమీ

తులువలు కొందఱు దూఱిన
వెలితియె వీరలకు వెఱచి ♦ వెలిఁబడఁదగునే.

తే॥ గీ॥ మనము మననేర్పుకొలఁది ధ♦ర్మమగుదాని
నలువురకు నచ్చఁజెప్పి య♦వ్వలను గార్య
మాచరింపనోఁ దత్సహా♦యత్వశక్తి
వేగిరించిన నదియైన ♦ విషమమగును.

ఇప్పుడు నీవు నాసమ్మతిలేకుండ పంతులుగారితో విందారగించినందులకే
యెంతయో విచారించుచున్నాను.

మోహ—మీగౌరవము కాపాడవలెననియే యిట్లు జరిగించితిని,

రఘు—(చీదరించుకొని) ఇస్సిరో మంచిగౌరవమే తెచ్చినావు. స్వాము
లవారివద్దనుండి పత్రికలువచ్చి పంతులసంగతి పరిష్కరింపఁబ
డువఱకు నీవు వెలుపలఁ దినుచుండుట మంచిది.

మోహ—తే॥ గీ॥ అయ్య! మీచిత్తమెట్లొ య♦ట్లగునుగాక
యేనుమాత్రి నిష్కృతియాట ♦ కిచ్చగింప
మించజరిగినదానికి ♦ మీర లింత
పట్టుదలఁజేసి నగచుట ♦ పాడిగాదు.

రఘు—చ॥ అనుభవశాలివోలె నెదు♦రాడెదుగాని కుమార! నెత్తిపై
నను బడి కాపురంబు మొగి ♦ నాలుగుకాలములైనదాక నె
వ్వనికిని బుద్ధిరా దెఱుఁగ♦వచ్చును గష్టసుఖంబు లంతటన్
గనుగొన వింటియుండవడి ♦ కాకముపిల్ల యెఱుంగ నేర్చునే?

నీ వేమో మహత్కార్య మాచరించినట్లు సంబరపడుచున్నావుగాని
నిస్సందేహముగ నిందుమూలమునఁ జాలయిడుములు చెందవలసి
వచ్చును. తరువాత నీయిష్టము.

మోహ—అంతగావచ్చినప్పుడు పంతులుతోపాటుగా నిల్చెదములెండి.

రఘు—మీకుఙ్ట్రకాఱునకే యీతొందరపాటు. కాని పంతులుమాత్రము శుద్ధిసంస్కారము కాకుండ నుండలేఁడు. లోగడ ముచ్చటలు మఱచిపోయినావా యేమి? వియ్యంకుఁడు శ్రీనివాసరావుపంతులు ధర్మకీర్తం డు నిలువఁగలఁడా?

మోహ—ఈతనికూఁతుఁగదా! అతఁడు పంపడు. పంపకున్న పంతులే వారింటికిఁబోయి చూచి వచ్చుచుండును. దానికి నాయన యొప్పుకున్నప్పుడు చూచుకొనవచ్చును. ఇంతకు "వియ్యంబందినచోటఁ గయ్య మొగిఁ దా విచ్చేయు వాలాయమై" అను లోకోక్తి యిదివఱకే యున్నదిగదా?

రఘు—మీతోపాటు సుబ్బారావుకూడ నిందు దిగియుండుననుకొందును.

మోహ—శాంతిలేనికపాయ ముండునా? అతనియింటిలోనే మొదటి విందు జరిగినది. ఆకారణమున సుబ్బారావు సుందరమ్మవశీకరణార్థమై యీవిందు కావించినట్లు కొందఱు చాట మొదలిడినారు.

రఘు—నాతోఁ దొందరపడనని చెప్పి—యౌరా! తిమ్మాజిపంతు లెంత పనిచేసినాఁడు! లోకసంగ్రహణార్థ మేదో యింతనిష్కృతి యయినచో బాగుండెడిది.

మోహ—నరసింగరాయాదులప్రోద్బలమువల్లనే పంతులుగారు మెత్తపడినారు.

రఘు—ఏదీ? ఆనరసింగరాయఁడు నీసుబ్బారాయుఁడును నాయెదుటఁ బడనీ—యేమిచేయుదునో చూతువుగాక?

మోహ—(తెరవంకఁజూచి) మాటలోనే వచ్చుచున్నారు.

[నరసింగరావు సుబ్బారావు ప్రవేశించి యుచితాసనములపై నధిష్ఠింతురు.]

రఘు—ఏదోపనివడి వచ్చినట్లున్నది ?

నర—చిత్తము.

రఘు—ఏమివిద్దూరము చెప్పఁదలఁచివచ్చినారో చెప్పఁడు. మఱేమితొం దరలు లేవుగదా ?

నర—తొందరలేమియు మీదయవలన లేవుగాని వేంకటేశముగాఁడు చాల మోసముచేసినాఁడు.

రఘు—ఏమిటి ? సుందరమ్మను లేవనెత్తుకేనా ?

నర—దానితో సరిపోలేదు. సుబ్బారావునద్ద మూఁడువందల అప్పుపుచ్చు కొని రంగూనునకు వేంచేసినాఁడు.

రఘు—ఆనిర్భాగ్యునకు నప్పవరిమ్మన్నారు !

మోహ—ఆరూకలకుఁ దిలోదకము లీయవలసినదే:—

నర—తిలోదకములవఱ కెందుకు ? మీనాయినగారికరుణయున్న నన్నియుఁ జక్కఁబడును.

రఘు—సరే ! యీమాట వెనుకనుండి చూడవచ్చును గాని మీరందఱేమో మీబావగారితో పాటు సాపాటు చేసినారఁట. అది నిజమేనా ?

నర—ఇట్టివి నిజముకాకున్న నబద్ధ మేలగును ?

సుబ్బ— ఆదినము మీ మోహనముకూడ వచ్చినట్లు జ్ఞాపకము.

రఘు—అందుకోసమే మిమ్ము నిట్లడుగవలసివచ్చినది. సభలోనితీర్మానములకు మీయాచరణ సరిగానున్నదనియేనా మీతలంపు ?

నర—ముందో వెనుకో మనమందఱము నాయునతోఁ గలసికొనువారమేకదా ! ఎప్పుడో పీఠస్థులు వత్తురని చెప్పి యంతవఱ కెవరోర్చి యుండఁగలరు ?

రఘు—ఉండుటకు మానుటకు నెన్నినాళ్లయినది. పంతులతోపాటు మీకుఁగూడఁ గుంభతీర్థప్రాప్తి—

మోహ—కుంభతీర్థము శంభుతీర్థముమాట వెనుకనుండి చూచుకొనవచ్చును. ప్రస్తుతాంశము వేకంటేశముపై నభియోగముమాట యేమియాలోచించినారు ?

రఘు—అభియోగమున కేమున్నది ? అది మన చేతిలోనిపని.

మోహ—చేతిలోనిపనియయినజోగమ్మపెండ్లి యింతచేసినాముకదా !

నర—మోహానం ! ఏమితొందరపాటు ? మీనాయనగారికంటె నిశ్చయమైన సంస్కర్తలున్నారా ? వారు తగినసంబంధముకొఱకు నాలోచించుచున్నట్లు తోఁచుచున్నది.

మోహ—ఆలోచించుటకేమున్నది ? ఇష్టముండిన యీయువలెనన్న మన సుబ్బారాయఁడు లేఁడా ?

నర—అన్నట్లు నామనస్సులో నీసంగతి మెలఁగుచునేయున్నది. కాని సమయముచూచి మాటాడవలయునని యనుకొనుచున్నాను.

రఘు—ఇంతవేగముగా జోగమ్మ సంగతి యెత్తుకొనఁదలఁచుకొనలేదు. నాయాడంగులయిష్ట మెట్లుండునో !

మోహ—అమ్మమాట చెప్పలేనుగాని జోగమ్మకుఁ బూర్తిగా నిష్టముండుననియే నా నమ్మకము.

నర—ఔను. అది రామదాసుభార్య. అన్నివిషయములందు సతీలోకమునకు జోగమ్మ మార్గదర్శకురాలుగా నుంటకు సంశయములేదు.

రఘు—దానికిష్టమున్న నా కభ్యంతరము లేదు.

సుబ్బ—మామాట యేమిచెప్పినారు ?

రఘు—నీవ్యాజ్యవిషయములోఁ బనిచేయుటకుఁ గారణాంతరములచే నొక్కింత సంకోచించుచున్నాను. మన చేమకూరి శ్రీరాములుగారిచేత నీకేసు చేయించిన బాగుండును.

నర—ఆయనకు మీరొకయుత్తరము వ్రాసియిచ్చిన బాగుండును ?

రఘు—ఉత్తర మవసరములేదు. నేను బంపించినానని చెప్పినఁ జాలు. అవసరమున్న పక్షమున నేనుగూడఁ గలసి పనిచేయుదునులే. ఈ లోగా జోగమ్మసంగతి కొంతవఱకుఁ గదలించిచూతును.

నర—చిత్తము సెలవు తీసికొనుచున్నాము.

(అని యతఁడు సుబ్బారాయుని దోడ్కొనిపోవును.)

రఘు—ఎవఁడురా ? అక్కడ

(ద్వారపాలకుఁడు ప్రవేశించును)

ద్వా—బాబుగారూ ! ఏమిసెలవు ?

రఘు—ఓరీ ! జోగమ్మ నొక్కమా ఱిక్కడికిఁ దీసికొనిరమ్మని యమ్మగారితోఁ జెప్పుము.

ద్వా—చిత్తము (అని లోనికేఁగును)

[అంత సీతమ్మ జోగమ్మతోఁబ్రవేశించి యుచితాసనము లలంకరింతురు]

రఘు—అమ్మాయీ ! (అని జోగమ్మ తలమీఁదఁ జేయివైచి నిమిరి) నీదుఃఖముపోఁగొట్టుటకై మీాయన్నయ్య యేమో చెప్పఁబోవుచున్నాఁడు. స్వస్థచిత్తవై యాలింపుము.

జోగ—నాదుఃఖము దీర్చుటకు భగవంతునకైన వశమగునని తోఁచదు.

మోహా—ఏటి కింతనిస్పృహతో సంభాషించుచున్నావు ! నీ కేమంత ముప్పువచ్చినది ?

సీత—ఇంతకన్న ముప్పేమున్నది ? దానిపుట్టియే మున్గిపోయినది.

మోహా—ఈ ముప్పునకుఁ దగినప్రతిక్రియ లేనపుడుకదా ! మనము విచారింపవలసియున్నది.

జోగ—దేనికేని బ్రతికియ యుండుమనుగాని యన్నయ్యా! నాతల వ్రాతకుమాత్ర మున్నట్లు తోఁచదు.

రఘు—లేకేమి?

జోగ—నుయ్యియో, గొయ్యియో.

మోహ—ఇస్సిరో! యేటి కీవిరక్తిమాటలు.

జోగ—జోగికి విరక్తిమాటలుకాకున్న ననురక్తిమాట లెట్లువచ్చును?

రఘు—ఈబొల్లిమాటలకేమిగాని నీవు పునర్వివాహము చేసికొనవలసి నదని కోరుచున్నాము.

మోహ—చిన్నపిల్ల దీనికింత చెప్పుటకేమున్నది?

సీత—(మొగముచిట్లించుకొని) అద్దిరా! దానియిష్టము లేకుండ దానికిఁ బుస్తె గట్టింపనుంటిరా?

మోహ—మనకిష్టమున్న దానికప్పుడే యిష్టముండును. బాబయ్యగారూ! ఈచర్చ మన మింతదూరము పొడిగింపఁబని లేదు.

తే॥ గీ॥ స్త్రీలకు స్వభావసిద్ధమౌ ♦ సిగ్గు; దాని
వలన వారి మనోభీష్ట ♦ ములఁ గొంత
దాఁపరికముండునే కాని ♦ ధాత్రి సుఖము
వడుట కాసింపకుండని ♦ ప్రాణి గలదె?

జోగ—బాబయ్యా! ఇట్టిబోధలు చేయుటకు మీరు చాలరనియా యేమి! అన్నయ్యనుగూడఁ దోడ్కొనివచ్చినారు. నాకిప్పుడున్న దుఃఖము శమించుటకు మాఱు మఱింత ద్విగుణీకృత మగుచున్నది. తమబోటివా రిట్టిసనాతన ధర్మవిరుద్ధ మగుమాట లాడఁజెల్లునే?

మోహ—ఇందులో ధర్మవిరుద్ధమేమున్నది! ఇది శాస్త్రీయమనియుఁ బూర్వాచారమనియు, సంస్కర్తలనేకులు సిద్ధాంతము చేసినారు.

సీత—ఈసంస్కర్త్రృపుంగవులకు సరిగా సంస్కృతమేరాదని గట్టిప్రతీతి గలదు. మొదటిలో వీరు బాలవితంతువులకే కావింతుమని వక్కాణించియు నానియమ మొకటిరెండుపెండ్లిండ్లు జరిగింపకమున్నె తప్పిపోయినారు.

ఉ॥ చెప్పినదొక్కటిన్ మఱియుఁ ♦ జేసిన దొక్కటియాటచేఁ గదా
యిప్పటివిప్రవర్యులు మ♦హీనలయమ్మునఁ గర్మబాహ్యులం
చొప్పుగఁ జెప్పి వీరి వెలి♦యుంచి సనాతనధర్మసక్తి వా
రెప్పటికంటె శ్రద్ధను వ♦హించి స్వసంఘము సంస్కరింపరే?

జోగ—బాబయ్యగారూ! బాలవితంతువివాహాకక్షలోఁ జేరినమీ రేల యిట్లపూర్వముగా సంభాషించుచున్నారు. నాకోసమా యేమి? తమనిర్ణయభంగమునకు నొడంబడుచున్నారు. పిల్లకాఱుతోఁ జేరి మీపెద్దఱికము చెడఁగొట్టుకొనకుఁడు. దీన లాభ మావంతయు లేదు సరికదా శాశ్వతముగా మన మపకీర్తిపా లగుదుము.

మోహా—అపకీర్తికేమున్నది?

జోగ—కం॥ ఒక్కరిసొత్తగుతను విం
కొక్కరి కమ్ముటకుఁ జిత్త♦మొర్చునె? మరి చే
నిక్కార్యమునకుఁ గడఁగిన
వెక్కసపడి విప్రులెల్ల ♦ వెలిపెట్టరొకో!

చ॥ మరలను పెండ్లిచేసికొని ♦ మానము దూల నవర్థమైనసం
సరణమునందుఁ జిక్కువడి ♦ చచ్చుటకంటె నతిప్రపంచము
ద్ధరణము సెంద నాయెఱుఁగు ♦ ధర్మములెల్లను బోధసేయుచున్
జరిపెద జీవయాత్ర జని ♦ సార్థకమందఁగ యోగినీక్రియన్.

రఘు—చూచితివా మోహానం! ఏకిప్పటికిఁ బూర్తిగా మనస్సు సమా

ధానమై యుండవచ్చును. మొదటిలో దాని కించుకే నిష్టముండ వలెఁగాని లేనిచో మనతరమా?

**మోహ**—పోనిండు! ఇష్టముండకున్న నల్పోగిముండలవలె నుం డవలసినదే?

సీత—బాబూ! నీ కింతదురుసుఁదనమేల? ఈసమయములోనా దాని మనము నొప్పించుట? నిన్నిట్టివిషయములలో జోక్యము కలుగఁ జేసికొననిచ్చినమీబాబయ్య ననవలె.

మ॥ అధముల్ కొందఱు మేలొనర్తుమని మిథ్యావేషముల్ పూని ధీ
నిధులౌ పెద్దలు సెప్పు ధర్మచయముల్ నిందించి నేఁ డంధులై
విధవోద్వాహము లొనుగాఁగల శ్రుతి ద్వైషైకధర్మమ్ములన్
బృధివిన్ నిల్పుచునున్నవారు కలిపేరేపించెనా! యేమనన్.

రఘు—నాకంతగా నిష్టమేలేదు. కాని జోగమ్మ పడుచుపిల్లయనియుఁ దగినంతజాగరూకతతో నుండఁగలదో లేదో యనియు నాచిత్త మాందోళాయత్తమై యున్కి నిట్లువచ్చి యడిగితినేకాని వేఱొ కటికాదు.

జోగ—బాబయ్యా! ఈయవస్థలో నాకు దుఃఖోపశమనముచేయుదు మనుపేర నేమేమో బోధలుచేయుచున్నారు. ఇయ్యవి నాకు రుచింపకున్నవన్న నన్ను మన్నింతురుగాక. ఇట్లే లోఁగడ నొ కసారి మీయల్లుఁడుగారు జ్వరపీడితులగువేళ తా నొకవేళ ముందుగాఁ జనిపోయినయెడల నన్నుఁ బునర్వివాహము సేసికొ ని సుఖపడవలసినదని మఱిమఱి చెప్పినారు, కాని బ్రహ్మయ్య గారి వ్యాసములు కవిరాజుగారివ్రాఁతలు పరిశీలించినతరువాత ద్వితీయవివాహముపై నాకుఁ జాలరోఁత పుట్టినది. కాఁబట్టి తమ రింక నావిషయమై చింత వదలవలయును.

క॥ చనువు స్వతంత్రతగాని నా
మనసెఱింగించితిని మీకు ♦ మన్నింపఁదగుణ్
నను నార్యధర్మపథమునఁ
జననిచ్చుట పాడిగాదె? ♦ జనకుల కెందుణ్.

మోహ—ఓహో! ఎవరిమంత్రాంగమువలననో జోగమ్మ మతిచెడి పలువరించుచున్నది మనయింటికిఁ దఱచుగావచ్చుచున్న శేష మ్మచే నెవరేని నిట్టిబోధలు చేయించి యుండరుకదా!

సీత—నన్నుఁ బ్రత్యక్షముగా ననలేకయా యేమి? పాప మింటికి నా బలవంతముమీఁద వచ్చుచున్న శేషమ్మ ననుచున్నావు. (తె రవంకఁజూచి) అదె శేషమ్మ వచ్చుచున్నది. ఇంక నీయుపన్యా సము కట్టిపెట్టుము.

మోహ—మీయుపన్యాసములముందర నాయుపన్యాసము లేమి పనికివచ్చును.

రఘు—శ్రుతిమించి రాగమునఁ బడుచున్నది. కనుపారఁగాంచినతల్లి దండ్రుల మగుమాకంటె నీ వేమి యెక్కువవాఁడవా? తెలిసిన వాఁడవా? మామాటయందు గుణతప్పి యెచ్చటబడిన నచ్చ ట విచక్షణములేక భుజించుచు యథేచ్ఛగా వర్తించుచున్న నీకంటె వినయసంపన్న యగుజోగమ్మయే ముమ్మాటికి నయము.

సీత—మోహనం! తల్లిదండ్రులచాటుననున్నని కింతస్వతంత్రత కూడ దుసుమీ! పుట్టకపుట్టక నీ వొక్కఁడవే మగశిశువు పుట్టి నావని చెప్పి నిన్నెంతో యపురూపముగాఁ బెంచి పెద్దవానిగాఁ జేసినందులకు మామాట కొంచెము పాటించి మెలంగుచుంట శ్రేయస్కరంబని యెఱుంగుము.

( అంత శేషమ్మ ప్రవేశించి సీతమ్మ నుద్దేశించి )

శేష—దొడ్డమ్మా! స్వాములవారివద్దనుండి పత్రికలు వచ్చినవంట. అవి పట్టుకొనియే కాంబోలు పండితులు శాస్త్రి దీక్షితులతోఁగలిసి మనయింటివాకిట నిల్చియున్నారు. నేను మీావీధిగుమ్మ మెక్కుచుండఁ దమరాక దొడ్డప్పగారితోఁ జెప్పవలసినదని నన్ను బుత్తెంచినారు.

రఘు—శేషమ్మా ! వారి నిక్కడకు దయచేయుమనుము.

(శేషమ్మ వెలుపలి కరుగును. సీతమ్మ తటాలున లోని కరుగును)

[ఇంతట శేషమ్మ, పండితులు మున్నగువారితోఁ గలసి ప్రవేశించును. ఆవచ్చినవారి నుచితాసనములపై రఘునాథరావు చేసైగచేసి కూర్చుండఁజేయును]

రఘు—పండితశేఖరా ! మీాచేతిలోనిలేఖ చూడగా స్వాములవారి పత్రికవలెఁ జూపట్టుచున్నది. అది—

పండి—అవు నీదినమే వచ్చినది. తమసమ్ముఖమున కది విన్నవింప వచ్చినాము.

రఘు—నే నొక్కఁడ నాలించుటకంటె నిపుడే నలువురను రావించినచో నేకముగా నొక్కమాటే యన్నిసంగతులు పరిష్కారమగును.

శాస్త్రి—అట్లేకానిండు.

రఘు—శాస్త్రీ ! మీారే కొంచెము శ్రమతీసికొని శ్రీనివాస తిమ్మాజీరావుపంతుళ్ళను బిల్చుకొనివచ్చిన బాగుండును. ఈలోగా మాా మోహానము వెళ్ళి సుబ్బారావు నరసింగరాయలను దీసికొని రాఁగలండు.

శాస్త్రి—చిత్తము. ( అని యితఁడొకప్రక్కనుండి మోహాన మింకొక ప్రక్కనుండి నిష్క్రమింతురు. )

రఘు—పండితజీ ! పత్రికధోరణి యెట్లున్నది ? ఛాందసముగా నుండదు కదా !

పండి—మీవలెనె నేనును మొదటిలో సంకోచించి యుంటిని. కాని దైవానుగ్రహమువలనఁ బత్రికలోనివ్రాఁతలు ప్రస్తుతకాలోచితముగానే యున్నవని యెఱింగించుట కెంతయు సంతోషించుచున్నాను.

రఘు—మనమతమునకు నట్లయిన ననుకూలముగా నుండుననియే భావింతును.

పండి—భాగ్యము. అట్లే యుండవచ్చును.

రఘు—ఇట్లయిన మనము చరితార్థులము కాఁగలము. అందులోని సంగతులేవో సంగ్రహముగా సెలవిండు.

పండి—చిత్తము. ఇందలిముఖ్యాంశములు రెండు. అవి యేవన బాలవితంతువివాహముకాని ఋతుమతీవివాహముకాని యిందొకటి యామోదింపవచ్చుననియు ద్విజులగువారు విదేశగమనముచేసి వచ్చేసినపుడు వారిని స్వల్పప్రాయశ్చిత్తముతోఁ గడతేర్పవచ్చుననియు—

రఘు—మీయీమాటలఁ బట్టిచూచినఁ జాల జాగ్రత్తగా వ్రాసినట్లు కనుపించుచున్నది. జోగమ్మకుఁ బునర్వివాహము చేయింపవలసినదని మావాఁడు మోహనం మొండిపట్టు పట్టినాఁడు కాని దైవకృపవలన జోగమ్మయే యిష్టపడలేదు.

పండి—పాపము జోగమ్మ యీవిచారమూలమునఁ జాలఁ జిక్కిపోయినది.

తే॥ వయసునను జిన్నదయ్యును ♦ వర్తనమునఁ
బ్రాజ్ఞురాలని యిందు మీ♦పట్టి జోగ

మసతి తగుశిక్ష వడసెఁ దన్మాతృకృపను
దల్లి గుణము లబ్బవె ? చూడఁ బిల్లలకును.

జోగ—మాయింటిమీఁదఁగలయభిమానమునఁ దమ రిట్లు లగ్గించుచున్నారేకాని మందమతినగు నేనేడ ! పండితప్రశంసకుఁ బాత్రురాలనగుటేడ !

ఉ॥ కాలమహాత్మ్యసంగతిని గానక కొందఱిదుష్టబోధలన్
స్త్రీలును బెక్కుమంది కులశీలములన్ విడి భ్రష్టురాండ్రునై
క్రాలిరికాని దైవకృపఁ బ్రాజ్ఞులరో తమబోంట్లవ్యాసముల్
దాలిమిఁజూచి యీగడియ దాకను నే నెటో నిల్వరించితిన్.

దీక్షి—ఇంతవఱకు నిల్వరించినగుణవతి వగునీ వెల్లకాలము నుచితగతి వర్తింతువని మా నమ్మకము.

శేష—ఇందుకు సందేహము లేదు. భారతవర్షమందు సంభవించినదానికి సార్థకముగా బ్రహ్మచర్యవ్రత మవలంబించి యాధ్యాత్మికజ్ఞానము సంపాదించి తరింపవలసినదని నేనిదే జోగక్కయ్యను హెచ్చరించుచున్నాను.

క॥ అనిబిసెంటమ్మ వివే
కానందస్వామి బ్రహ్మ యాదిప్రముఖుల్
వ్రాసిన వ్రాన్కి సనాతన
మా నార్యుల ధర్మమోలి నభివర్ధిల్లెన్.

దీక్షి—క॥ శేషమ్మచూడఁ జిన్నది
భాషించెడి ధర్మమెఱిఁగి భళి ! యిబ్బంగిన్
భాషించునేర్పుగలదే
యోషారత్నమ్ములందు నొక్కరికైనన్.

[అంత శ్రీనివాస తిమ్మాజిరావు పంతుళ్ళవారును దూషకువిదూషకు లును వారివెంబడి మోహన సుబ్బారావు నరసింగరావు గార్లును బ్రవేశించి యుచితాసనముల నలంకరింతురు—తదు పరి శేషమ్మ జోగమ్మలు లోనికి నిష్క్రమింతురు.]

రఘు—పండిజ్జీ! రావలసిన నల్వురు దయచేసినారుగదా! పత్రికాంశ ములేవో విశదపఱుపుఁడు.

పండి—(లేచి) సభ్యులారా! లోగడ మనము చేసికొన్న సభానిర్ణయ ము లామోదన నిమిత్తము స్వాములవారి కంపినసంగతి యంద ఱెఱింగినదేకదా! దానికి వా రుదారులై స్వాభిప్రాయము నీపత్రికాముఖంబున దయచేసినారు. మీసమ్మతి యిచ్చిరేని యిదే చదివి వినుపించుచున్నాను.

(అందఱు నల్లె యనియందురు)

శ్రీమదాంధ్రబ్రాహ్మణసంఘకార్యదర్శిగానున్న మాప్రియశిష్యుఁడు చిరం జీవి జనార్దనపండితుల కనేకాశీర్వాదములు చేసివ్రాసినదేమన గా త॥ నీవు పంపిన యుత్తర మందినది. అందలిసంగతులెల్ల నా మూలాగ్రముగాఁ బరిశీలించితిమి. తొల్లింటిపెద్దలచే సంస్థాపిం పఁబడినపీఠములందు మీతండ్రితాతలకుబలె మీరును భక్తి గౌరవములుంచి యున్నందుల కెంతయు సంతోషించితిమి. పీఠాధిపతులకును సంఘమునకుంగల పరస్పరసంబంధమును, దా నివలనఁ గల్గు లాభంబులును గ్రహింపఁజాలక కొందఱు ప్రబు ద్ధులు తత్సంబంధవిచ్ఛిత్తికై విశ్వప్రయత్నములు చేయుచునే యున్నారు. వారొక్కొక్కతఱి విజృంభించి వృథా మమ్ము నిం దించుటయుఁగలదు. కాని కాల మొక్కరీతిగాఁ బరిణమించి యుండ దనునమ్మికతో నింతదనుక నూఱడిల్లితిమి. ఆనాఁటి మాసహనమ్మునకు ఫలముగా నేఁడు మీభక్తిపూర్వకమైనయు

త్తరముఁ బడయఁగల్గితిమి. మీతీర్మానము లేవేవి యెంతవఱకు నామోదింపనగునో మాపీఠస్థు లందఱితో నాలోచింపక నిశ్చితాభిప్రాయము నిచ్చుట నియతికాదు. అయినప్పటికిని మీ కుత్సాహభంగము గల్గునేమో యనియెంచి కొందఱితో యోజించి దేశకాలపాత్రంబులు గమనించి యిట్లు వ్రాయసము కట్టితిమి.

మీతీర్మానములగూర్చి మాయభిప్రాయము చెప్పుటకు ముందుగా సంఘస్థితిగతు లించుక విమర్శింపవలసియున్నది. కావున సావధానమనస్కులరై యవధరింపుఁడు. ఓయార్యమహాజనులారా! సంఘము జీర్ణావస్థలో లేదనియు సంస్కార మవసరము లేదనియు నెవ్వరును జెప్పసాహసింపరు. కాని సంస్కార మెట్లు చేయుట సమంజసమో యనుదానివిషయమై సంస్కర్తలు భిన్నాభిప్రాయములు గలిగియున్నారు. కొందఱు జాతిసాంకర్యముననఁగాని సంఘము వర్థిల్లదని భ్రమించుచున్నారు. ఇందులకై పాశ్చాత్య వేషభాషల నవలంబించుచున్నారు. మఱికొంద ఱుపజాతిసంయోగమును హెచ్చరించుచు సాధ్యమయినంతవఱకు పూర్వాపరాచారములలోనిసదాచారములనే పరిగ్రహించుచున్నారు. మొదటివారు సంస్కృతవిద్యాగంధవిహీను లౌటఁజేసి సనాతనధర్మవిశిష్టము లగుప్రాచీనాచారముల ప్రాశస్త్యమును గ్రహింపఁజాలకున్నారు. దీనంజేసి వీరిచర్చలు వీరిచర్యలు విపరీతములుగాఁ బరిణమించుచున్నవి. ఐనను గాలమహిమవలన భరతఖండములో నక్కడక్కడ వీరిసమాజములు కనఁబడుచున్నవి. ఇందులకుఁ గారణము వీరియసాధారణమయిన చుఱుకుఁదనము పట్టుదలయు నని యెఱుంగునది. ఏవిషయములోను శ్రద్ధవహింపనిమనపండితమండలికంటెఁ గొన్నివిధములఁ బట్టి యీయతినాగరకులె నయముగాఁ గనఁబడుచున్నారు.

క॥ కలి వర్ణాశ్రమధర్మం
బులు విడిచి జను లతిలోభ ♦ మోహాంధకులై
మెలఁగుదురని మన పెద్దలు
వలికిన పల్కులు కనఁబడెఁ ♦ బ్రత్యక్షంబై.

క॥ కలిపెదరో దేశంబులు
నిలిపెదరో దుర్మతములు ♦ నిర్భయవృత్తిన్
దులిపెదరో సత్కర్మము
సలిపెదరో సాధుహింస ♦ సాహసపరులై.

క॥ కుడుతురో శూద్రులయిండ్లను
నడఁతురో బుధజనతిలకుల ♦ నాశ్రితజనులన్
విడుతురో విదేశజులచేఁ
గడతురో దుష్కార్యములకుఁ ♦ గంటకవృత్తిన్.

క॥ చెప్పెదరో వెడసాక్ష్యము
దప్పెదరో యిచ్చెదమని ♦ ధనలోభమునన్
గుప్పెదరో వర్తకులను
మప్పెదరో స్వైరవృత్తి ♦ మగువల కెందున్.

క॥ నిర్జింతురో ధార్మికులను
వర్జింతురో స్వకులవృత్తిఁ ♦ బరదేశములం
దార్జింతురో నీచతను వి
సర్జింతురో నాస్తికాళి ♦ చందమున హరిన్.

ఈపై విషయములు వర్తమానకాలమునందు నచ్చుగుద్దినట్లు ప్రవర్తి
ల్లుచుంట యటుండ మరి రెండువిశేషములు కాన నయ్యెడి. అవి
యెవ్వియనిన ?

ఉ॥ స్వైరిణులైన వేశ్యల వి♦చారము సేయక కొంతమంది సం
సారులఁ జేయఁజూచెదరు ♦ సంఘ మిలన్ మఱిగొమ్మలేనికా
సారమువోలె గట్టుతెగి ♦ స్రగ్గదె! యేలన బేలలైన సం
సారవధూటులన్ జెఱుప ♦ సాగరె? మత్తధూర్తశేఖరుల్.

చ॥ తమగతిఁ దామెఱుంగకయె ♦ తక్కువజాతుల నుద్ధరింతు మం
చు మమత వారితోఁ గలయు♦చున్ భుజియింతురు కొంద ఱంతమా
త్రమునను గార్యకారియొకొ? ♦ భ్రష్టులు తా మొగినాటగాక పం
చములను బ్రోవఁ జూచిన నొ ♦ సంగవలెన్ దినఁ గట్ట వారికిన్.

ఇట్టి పల్కొకలంబడి యతినాగరకులు చేయవలసిన సంస్కారము చేయక పరిభ్రమించుటఁ జేసి వీరివ్రాఁతలు చేఁతలు క్రమక్రమముగా ఖండింపఁబడుచున్నవి. ఈయతినాగరకులు తమసర్వజ్ఞత్వము విడిచి వెనుకకు రెండడుగులును మనలోనిఛాందసులు తమ మూఢత్వమువిడిచి ముందునకు మూఁడడుగులును నడచి చేయి చేయిఁ గలిపినంగాని మనసంఘ మభివృద్ధియగుట దుష్కరము. తొల్లింటిపీఠాధిపతుల కుండినఁ దటిరాజావలంబనముగాని విద్వజ్జనావలంబనముగాని మాకు లేదు. దానివలననే మావిధ్యుక్తధర్మములను విడుచుకొని సంఘమునందు నుదాసీనభావము పూనియుంటిమి. ఐనప్పటికి సంఘమందు నెందుఁజూచిన మాకుంగలపల్కుబడి రాగాజులకైనను లేనిమాట వాస్తవము. కావుననే మమ్ము ధిక్కరించి సంఘసంస్కారము చేయఁదలకొన్నయతినాగరకులు భగ్నప్రయత్నులగుచుంట తటస్థించుచున్నది. కాఁబట్టి యింకమీఁదట సంఘమునందలి లోపంబులు సంస్కరించి ఋజుగతి వర్తింపఁజేయుబాధ్యత మాయందేమి యంతకంటె నిశ్చయముగా మీబోటిపండితులయందేమి ప్రస్తుతము

నిల్చియున్నది. ఇద్దానికి మీపురజనులుచేయుచున్న పూన్కి శంఖస్థాపనముగాఁ బరిణమించుననుటకు సందియములేదు. ఇందులకు మాపీఠస్థులెల్లరు క్రమముగా సహకారులుకాఁ గలరని మావిశ్వాసము. ఇందువిషయమయి శక్తివంచనలేకుండ మేము పాటుపడ నిశ్చయించుకొన్నాము. మఱియు మీయుద్యమ మచిరకాలములో నభివృద్ధిగాంచి సంఘమునకేమి తన్మూలమున దేశమునకేమి విశేషలాభకారిగా నుండఁగలందులకు సర్వేశ్వరుని సదా ప్రార్థించుచున్నాము.

ఇంక మీతీర్మానము లామోదించుటలో నొక్కింత క్లుప్తముగాఁ జర్చింపవలసియున్నది ;— 2, 4, 6, 7 తీర్మానములు శాస్త్రవిరోధమును లోకవిరోధమును లేమింజేసి చర్చలేకయె యామోదించుచున్నాము. (3) తీర్మానము విదేశగమనవిషయమయి యున్నది. విదేశయాత్రాపరులు తమబంధువుల సమక్షమునఁ దాము మద్యమాంసాదులు స్వీకరింపలేదని ప్రమాణముఁజేసి తదుపరి మ్లేచ్ఛసంపర్కదోషపరిహారార్థముగా నొక్కింత శుద్ధిసంస్కారముఁజేసికొని సంఘములోఁ గలియవచ్చును. (1) తీర్మానము బాలవితంతువులవిషయమయి యున్నది. ఇందు ఋతుమతు లగువితంతువులు చేరియున్నారో లేదో సందిగ్ధముగా నున్నది. బాలవితంతువులకు వివాహముల కొడంబడుటకంటె రజస్వలానంతరమునఁ దరుణులకుఁ బరిణయంబునకు ననుజ్ఞయొసంగుటయె కొన్నివిధముల యుక్తమని తోఁచుచున్నది. కాని కొంపెల్ల సుబ్బారాయశాస్త్రిలు కాంచీపురంబునజరిగినదక్షిణభారతమండలసభలో యువతీవివాహాఖండనముజేసి విజయము గొన్నట్లు వినుచున్నాము. ఈతఁడు వ్రాసినవ్యాసములో:—

పరాశర—శ్లో॥ ప్రాప్తేషు ద్వాదశేవర్షే యఃకన్యాం నప్రయచ్ఛతి
మాసిమాసి రజస్తస్యాః పిబంతి పితరోనిశం ॥

బృహస్పతి—శ్లో॥ గౌరీం దదన్నాకపృష్ఠం వైకుంఠం రోహిణీందదత్
కన్యాం దదత్ బ్రహ్మలోకం రౌరవంతు రజస్వలాం ॥

ఇత్యాదిస్మృతిసూక్తములను దీసికొని ఋతిమతీవివాహములు నిరసించి యుండనోపు. ఐనను

శ్లో॥ త్రీణివర్షాణ్యుదీక్షేత కుమారీ ఋతుమతీసతి
ఊర్ధ్వంతుకాలాదేతస్మాత్ విందేతసదృశంపతిం.

అని మనువు చెప్పియున్నాఁడు. కాఁబట్టి ఋతుమతియయినకన్యకు యథాగతి వివాహముచేయుట యుక్తము. రజస్వల యగుకన్యక షోడశాబ్దములు పూర్తియగువఱకుఁ దరుణియనియు, తదుపరి యువతియనియు విబుధగణంబు పరిగణించును. కాఁబట్టి దశవర్షములు మొదలుకొని షోడశాబ్దంబులు దాఁటకుండఁజూచి జనకులే కన్యకలకు వివాహములు చేయుచుండుట క్షేమంకరము. స్వయంవరవివాహములు క్షత్రియులకె చెల్లెడివిగాని బ్రాహ్మణులకు నయ్యవి పాటింపరాదు. ఏలన ఘోషాపద్ధతిలేనిబ్రాహ్మణ స్త్రీలకిట్టివివాహములవలన స్వతంత్రిత హెచ్చి స్వైరిణులయి నశింతురు. తమకుఁ దామే పతుల నెంచుకొని వరించుట సాసంగనేని కులశీలాదులు గణింపక కేవలకామపరతంత్రులయి యిచ్చవచ్చినవారిని జెట్టవట్టి శాశ్వతసుఖంబులకు వెలియగుదురు. కాఁబట్టి పదారేండ్లు దాఁటకమునుపే పడుచులకుఁ బెండ్లిండ్లు కావించుట మంచిది. ఇందులకు నంగీకరింపనినాఁడు రజస్వలగాని బాలవితంతువులకైనను బునర్వివాహము చేయుటకు సమ్మతింపవలసియున్నది. ఇప్పట్ల నొక్కవిషయము గమనింప

వలసియున్నది. వితంతువులసంఖ్యాభివృద్ధికిఁ గారణమయిన యపరవయస్కు లగువృద్ధులవివాహములు ఖండితముగాఁ గట్టి పెట్టింపవలయును. ఇట్లు చేయఁగలిగితిమేని వితంతువులసంఖ్య నానాఁటికి సన్నగిల్లును. వధూవరులజాతకములకుఁ బరస్పరమైత్రియున్నను లేకున్నను సరే విచారింపక యిటీవల పెక్కురు తమబాలికలకు వివాహముచేయుచు వారి నధోగతిపాలు చేయుచున్నారు.

ఉ॥ చూడక జాతకంబులను ♦ జూడక సత్కులసంప్రదాయముల్
చూడక యీడుజోడులను ♦ జూడక వావియు వర్తనంబులన్
బాడిఁదొరంగి లోభమునఁ ♦ బైకముగైకొని పెండ్లిచేయుటల్
కూడునె? శిష్టకోటి కను ♦ కూలతఁ గాంచునె? తద్వివాహముల్.

మరియు మీరు గమనింపవలసిన విషయములు కొన్ని గలవు:—

1. సంధ్యావందనము సాధ్యమైనంతవఱకు సక్రమముగా జరుపుకొనవలెను. దానికిఁ దీరుబడిలేనిలౌకికశిఖామణులు గాయిత్రిమంత్రమైనను సకాలమునఁ బునశ్చరణము చేయుచుండవలెను.

2. అబ్రాహ్మణులతోఁ గలసి విందు లారగించుటయు, నారోగ్యభాగ్యభంగకరములగు సోడాలు మొదలుగాఁగల పానీయములను బాజారుభక్ష్యములను గ్రహించుటయుఁ గట్టిపెట్టవలెను.

3. జాతాశుచి మృతాశుచి వచ్చినపుడు వానిని యథాప్రకారము పాటించుటేకాక వీధిలోనికివెళ్ళి వచ్చినబట్టల నిండ్లలోఁ గల్పుకొనకుండునది.

4. మేనటికములకంటె దూష్యమైన యెదిరిమేనటికములను, వానికంటె దూష్యమైన కుండమార్పులును, వానికంటె దూష్యమైన

మేనకోడండ్రితోడి పెండ్లింప్లును మఱియు నిట్టిశాస్త్రనిషేధవివాహములు కట్టిపెట్టవలెను.

5. సంఘమునకు మూలమట్టమగు మనకాంతలకుఁ బాశ్చాత్య స్త్రీరత్నములకుఁబోలె నతిస్వేచ్ఛలఁ జవిచూపకుండ సంస్కృత భాష చెప్పించి యాధ్యాత్మికవిద్యలందు సభినివేశంబు గల్గించి వారిని సుశీలలను జేయవలెను.

చ॥ స్వమతమునన్ స్వజాతిని స్వబంధులపై నభిమానముండు టే
క్రమమగు సద్గృహస్థునకుఁ గావున మీరిదిపాటిచేసి సం
ఘమునకు నెందు లాభమగుకార్యములన్ బొనరించుచున్ సదా
శమదమసత్యశౌచగుణ సంగతులై చరియింపఁగావలెన్.

క॥ విడరా దిలగాయితిగన్
విడరా దలరాజయోగ విశ్రుతనియతుల్
విడరాదు విష్ణుపూజలు
విడరాదు సుధర్మచింత విప్రులకెందున్.

ఈ నాచెప్పినసంగతులందు గుణముగ్రహించి వర్తింతురేని మీరు చరితార్థులు కాఁగలరు.

| | |
|---|---|
| విజయవాడ<br>ఆనందనామసం॥ ఆశ్వయుజ<br>శుద్ధ దశమీజయవారము | ఇట్లు<br>ఎఱుకపఱచు,<br>బోధానందస్వాములు. |

(పండితులుచదివి కూర్చుండును)

శ్రీని—స్వాములవారి పత్రతిలోనివ్రాఁతలు చాల సరసముగానున్నవి.

సుబ్బ—సెంచి చేటభారతము వ్రాసినారని యేనా? సరసముగానున్నదని సెలవిచ్చినారు.

నర—ఈవార్తలు మాకంత తృప్తికరముగా లేవు.

శాస్త్రి—మీ కేదిమాత్రము తృప్తికరముగా నుండును? ఇది లేకుంటకు.

దీక్షి—ప్రాయశ్చిత్తములమాట తలపెట్టకున్న వీరి కొక్కింత తృప్తికరముగా నుండెడిదేమో!

సుబ్బ—ఓ నదినిశ్చయమే. మనము లోఁగడఁ జర్చించుకొన్నయంశములకంటె నిం దేమివిశేష మున్నది?

పండి—ఉన్న దేదోయున్నది? ఇప్పుడది చర్చింపఁబనిలేదు. తిమ్మాజిరావుపంతులగారి విషయమై స్వాములవారి సెలవుప్రకారము జరిగించుటే నామతము.

నర—విదేశసంచారులు పంక్తిబాహ్యులనియు, వారిని సంఘములోఁ గల్పుకొనఁ గూడదనియు, నిరోధించిన పెద్దలే యిప్పుడు కొంతవఱకు మెత్తఁబడి స్వల్పనిష్కృతితో వారిని గడతేర్చుచున్నందులకు నెంతయు సంతోషము. ఇట్లనిచెప్పి యెవ్వరైనను మానినను సరే నేనుమాత్రము ప్రాయశ్చిత్తమను పేరను దుదకు సాలగ్రామ తీర్థమైనను గ్రహింపను.

శాస్త్రి—రఘునాథరావుగారు ప్రథమమునుండి మధ్యస్థులుగా నున్నారు. కావున వారు సెలవిచ్చునట్లు మన మందఱము వినుకొంట ధర్మము.

శ్రీని—అందులకు నేనును సమ్మతించుచున్నాను.

రఘు—వైదికు లొకమెట్టు దిగినప్పుడు మన లౌకికులు కూడ నొకమెట్టుదిగి నిష్కృతి యాటయే నియతి; కానినాఁడు, మనసంఘము చీలికలు కావలసివచ్చును. ప్రస్తుతకాలమానంబులఁబట్టి లేనిపోని కక్షలు కల్పించుకొనక యెల్లర మేకమతస్థులమై చరించుట శ్రేయస్కరవ

తిమ్మా—నల్వురు నడచినదే దారి. కాఁబట్టి వకీలుగారి యభిప్రాయము చొప్పున నడచుకొంటకు సంసిద్ధుఁడనుగా నున్నాను.

సుబ్బ—పెద్ద లేదాటి నడతురో పిన్న లాదారినె పట్టుట లోకసహజము. అయినను నరసింగరావుతో పాటు—

రఘు—నరసింగరావు మాటవాసికి నట్లు నుడివినాఁడు. కాని నిజముగా వీని బావగారిని దిరస్కరించి పెడదారి పెట్టఁగలఁడా ?

శ్రీని—అందఱు నిదివఱకే యొడంబడినదాని కింతవృథాచర్చ పెంచు టెందులకు?

నర—సరే ! మీ యందఱిమాట ద్రోసివేసి రొష్టుపొందవలెనని నాకు లేదు.

పండి—అన్నా ! ఇంతసేపటి కందఱు సమ్మతించినారు. ఏదైన మఱు చటి సంవత్సరము రాజమహేంద్రవరములో సభ జరిగింపవలసి నదని తత్పౌరులు కొందఱు కోరుచున్నారు. మీ కెల్లరకు ని య్యది సమ్మతమేనా ?

రఘు—నేనీవిషయము చెప్పవలెననియె యనుకొనుచున్నాను. నాకును గొందఱు రాజమహేంద్రవు ప్లీడరు లుత్తరములు వ్రాసినారు. కావునఁ బండితుల తీర్మానము నేను బలపఱచుచున్నాను. ఇంక నేఁ జెప్పవలసిన దేమియు లేదు.

(తక్కిన యందఱు వల్లెయందురు.)

పండి శా॥ గోవేదద్విజరక్షణార్థమునకై ♦ గోవిందుఁ డీధాత్రిలో
నావిర్భావము చెందెనో యనస్వధ ♦ ర్మాసక్తి వర్థిల్లెడిన్
దైవీసంపదుపేతులౌ ఘనుల య ♦ త్యంత ప్రియత్నంబులన్
దైవారున్ మనకర్మభూమి పునరు ♦ ద్యద్వైభవస్థానమై.

భరతవాక్యము మంగళమహాశ్రీవృత్తము.

భూజములు సస్యములు - పూర్వమటు పుష్కలతఁ
బూచి ఫలియించునటు లెట్లున్
క్ష్మాజనము లల్లమను - మార్గమునుదప్పక స
మంజసగతిన్ జెలగునట్లున్
రాజులగువారు ప్రజ - ద్రవ్యమునుమ్రుచ్చిలక
రక్షణమొనర్చు నటులెందున్
గోజపడకుండునటు - గోద్విజులు భక్తులును
గూర్మిమెయిఁ జూడుము రమేశా.

సంపూర్ణము.

Scape & Co., Printers, etc., Cocanada—1914.

## ఒకచిన్న విన్నపము.

చదువరులారా! సాధ్యమైనవఱకు నీపుస్తకము తప్పులు పడకుండ నచ్చువేయించవలెనని ప్రయత్నించితిని. కాని నేననుకొన్న యేర్పాటులు జరగనందున యథాప్రకారముగా శుద్ధపత్రి తయారుచేయవలసి వచ్చినది. కావున నాయందు నభిమానముంచి గ్రంథము స్వీకరించెడివారు నీదిగువ వ్రాయఁబడిన ప్రకారము ముందుగా నాయాతావులంబడిన దోషంబులఁ జక్కఁ జేసికొనియే తత్పఠనకుఁ బ్రారంభింతురుగాక. పద మధ్యమునంగల యరసున్న లంతఁగాఁ బాటించుటలేదు. గా॥ జ॥

## శుద్ధపత్రి.

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 1 | 12 | ప్రతి | ప్రతిఁ |
| 2 | 17 | యాస్తన్ | యాస్థన్ |
| 3 | 23 | కయిష్టము | కనిష్టము |
| 5 | 9 | జగదిద్ధము | జగదీద్యము |
| 5 | 14 | నోరణ | నోరిణ |
| 12 | 19 | విధియించివారు | విధియింపరైరి |
| 15 | 5 | జెప్పుచు | దెప్పుచు |
| 21 | 16 | యాదినముల | యాదిముల |
| | 21 | యొంచఁబోను | రొంచఁబోకు |
| | 24 | విమానములుండు | విమానములుండె |
| | 25 | మంత్రములుండు | మంత్రములుండె |
| 23 | 1 | సములంఘీభవులను | సతులుసంఘీభవులఁ |
| | 2 | బ్రానుకులెల్ల | బ్రదుకులకట! |
| 24 | 24 | వంచించినఁ | వచించినఁ |
| 25 | 12 | అసాధ్యరాలవో | అసాధ్యురాలవో |
| | 13 | యపాచారము | యుపచారము |
| 27 | 11 | యథేక్షించుము | యథేక్షపించుము |
| 28 | 19 | వాకట | వాకిట |
| 29 | 20 | ప్రకాశముగా | (ప్రకాశముగా) |
| 37 | 4 | వేటి | నేటి |
| | 13 | యేరాది | యేడాది |
| 38 | 17 | వత్తువేమొ | వత్తురేమొ |
| 40 | 8 | పారి | దూప |

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 41 | 2 | హాల్యామన్ | హ్వ్యామన్ |
| | 20 | మూక భాసము | మూకీభాసము |
| 45 | 14 | పైరిణులకు | స్వైరిణులను |
| 46 | 10 | అశ్వాలంభం | అశ్వాలంబం |
| | | గవాలంభం | గవాలంబం |
| | 11 | సుతోత్పతిః | సుతోత్పత్తిః |
| | | విసర్జయేత్ | విసర్జయేత్ |
| | 15 | వామకళాచారాదులు | వామకౌళాచారాదులు |
| 51 | 11 | బ్రిహ్మ్మమతము | బ్రహ్మోమతము |
| | 22 | కేవలసములను | కేవలసములును |
| | | పరమహంస | బరమహంస |
| 52 | 2 | చింతింపగన్ | చింతింపంగన్ |
| | 6 | బుద్ధినరయము | బుద్ధిసరయ. |
| 55 | 11 | జాతి బేధ | జాతి భేద |
| | 15 | ఘటంభిత్వాః | ఘటంభిత్వా |
| | | పటంభిత్వా | పటంఛిత్వా |
| | 16 | కృత్వాదా | కృత్వాసా |
| | 17 | కేనాపిపాయేవా | కేనాప్యుపాయేన |
| | 20 | త్యదించి | త్యజించి |
| 57 | 7 | పుట్టరుపుట్ట | పృధ్వినిబుట్ట |
| | 28 | గల్పింపగ | గల్పింపంగ |
| 58 | 6 | వింతులు | వింతలు |
| | 20 | మద్యమాసంబు | మద్యమాంసంబు |
| 59 | 20 | మెక్కడె | మెక్కుడు |
| 60 | 19 | నిష్క్రమించును | నిష్క్రమింతురు |
| 62 | 15 | దిలకము | దొడవులు |
| | 16 | తలకదు | తలఁకద |
| | | గొరుకుదురని | గొరుగుదురని |
| 69 | 17 | నలుని | భీముని |
| | 19 | తిలకింపము | తిలకింపుము |
| 70 | 18 | సద్వ్యాజాల | సద్ద్వ్యాజాల |
| 73 | 7 | పితృభర్త | పితృభర్తృ |
| 74 | 6 | బుష్పసతులు | పుష్పసత్తు |
| 75 | 28 | తెలిసి తెలియని | తెలిసియుఁ దెలియని |

| పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|
| 25 | గేళిగొట్టు | గేలుఁగొట్టు |
| 13 | పెట్టకము | పెట్టకుము |
| | కొందరి | కొందఱు |
| 14 | మూడుసా | మూడుసార్ల |
| 16 | కాపగము | కాపురము |
| 22—23 | యుపేక్షించు | యపేక్షించు |
| 3 | నీకుఁతొందర | నీకుఁదొందర |
| 21 | దారపుకాం | దారుపుకాం |
| 13 | జేరియు | జేరిచి |
| 4 | కొనియాడ | ఁగొనియాడ |
| 1 | త్రిమూర్తులు | త్రిమూర్తులవలె |
| 11 | పంచస్వాపుత్సు | పంచస్యాపత్సు |
| | విధేయతే | విధియతే |
| 13 | యోమానవా | యేమానవా |
| 24 | సంఘువృద్ధి | సంఖ్యావృద్ధి |
| 18 | పశ్చంతి | పశ్యంతి |
| 21 | కానయిది | కానియిది |
| 18 | విసర్గలను | విభక్తులను |
| 11 | వ్యక్తాస్యక్త | వ్యక్తావ్యక్త |
| 15 | అశ్వాలంభం | అశ్వాలంబం |
| | గనాలంభం | గవాలంబం |
| 16 | దేవరాశ్చ | దేవరాచ్చ |
| 23 | సోపల్గేర్పింగ్సు | సోపల్గేదరింగ్సు |
| 22 | జాలయిడుములు | జాలనిడుములు |
| 4 | వేకంటేళముపై | వేంకటేశముపై |
| 1 | పాప్తేశు | ప్రాప్తేషు |
| 9 | ఏదైన— మఱుచటి | ఏదైనను దరచకున్న సారము బయలదేఱదు—(అనియాగి) సభ్యులారా! ఇటువలెనే మఱుచటి. |

# భరతఖండప్రశంస.

(పంచరత్నములు)

శ్లో॥ త్రింశత్కోటిజనాలయాం కృషివతీం ♦ గవ్యాదిసంపద్యుతాం
ప్రాచీనాచారసముస్తవిభవితాం ♦ సేతోర్హిమాద్యంగతాం
నానాగోమహావిశిష్టరత్నకలితాం ♦ భోగ్యాగ్రసంవర్ధితాం
వందే భారతమాతరం సకలభూ ♦ భాగైకసంశోభితాం॥

శ్లో॥ వార్ధిప్రావృతమేదినీం హిమనగ ♦ ప్రాకారసంరక్షితాం
గంగాసింధునదీప్రతీ ముఖనదీ ♦ తీర్థౌఘపూతానిశం
కాశ్మీరాదివిదర్భఘూర్జరమహా ♦ రాష్ట్రాదిదేశాశ్రయాం
వందే భారతమాతరం సకలభూ ♦ భాగైకసంశోభితాం॥

శ్లో॥ ఢిల్లీబొంబయికాశిపట్టణముఖ ♦ ప్రాసాదవిభ్రాజితాం
శశ్వచ్ఛాందసముఖ్యవృత్తిలసితాం ♦ దేవాలయైస్సాన్వితాం
నానాచిత్రవిచిత్రయంత్రకలితాం ♦ విద్యాలయోద్భాసితాం
వందే భారతమాతరం సకలభూ ♦ భాగైకసంశోభితాం॥

శ్లో॥ గాఢదారిద్ర్యవిదగ్ధవిప్రమహితాం ♦ వర్ణాశ్రమస్థాపికాం
వేదవ్యాస ముఖార్యరత్నజననీం ♦ విజ్ఞానదీపాంకురాం
శ్రీకృష్ణాంఘ్రిసరోజచిహ్నలసితాం ♦ సత్యవ్రతైర్దీపితాం
వందే భారతమాతరం సకలభూ ♦ భాగైకసంశోభితాం॥

శ్లో॥ ప్రస్థానత్రయవిశ్రుతోత్తమ మహా ♦ విద్వత్ప్రకాండోజ్జ్వలాం
తర్కవ్యాకరణాదిశాస్త్రనిలయాం ♦ వేదాంతవిద్యానిధిం
శ్రీరంగాదికదివ్యదేశమహితాం ♦ యజ్ఞాదికర్మాంచితాం
వందే భారతమాతరం సకలభూ ♦ భాగైకసంశోభితాం॥

ఈ నాచెప్పినశ్లోకములు 1906 వ సం॥రం మున భగవద్గీతాపరీక్షలోఁ కృతార్థులగు విద్యార్థులకు బహుమతులొసంగుటకుఁగాను, మ॥ న్యాయపతి సుబ్బరావుపంతులుగారి యాజమాన్యముక్రింద జరిగినసభలోఁ జదువఁబడినవి.

గాదె శ్రీ జగన్నాథస్వామి.

# ప్రకటన.

---

## అమ్మకమునకు సిద్ధముగానున్న గ్రంథములు.

1. ఆంధ్రశ్రీముకుందమాల:—ఇందలి పద్యములు మూలశ్లోకముల ననుసరించి సరసముగా రచింపఁబడినవి. ఇందు మూలశ్లోకములు టీకతోను గాక భారతఖండదర్శన శ్లోకములు మున్నగునవి చేర్పఁబడినవి. హిందూపత్రికలోఁగూడ ఖ్యాతి ప్రకటింపఁబడుటవలన దీనిగుఱించి వ్రాయనక్కఱలేదు. [వెల 4 అణాలు]

2. జార్జిచక్రవర్తి పద్యములు:—ఇందలి పద్యములు ప్రాసయతి [illegible] ధారాళముగా నుండును. పద్యముల క్రిందిపుటలో ఇంగ్లీషు తర్జుమాకూడ చేర్పఁబడినది [వెల 2 అణాలు]

3. రాసభవిలాసము:—ఈ సఫ్ఫేబిలుకథల ననుసరించి కాకవులఁగూర్చి చమత్కారముగా వ్రాయఁబడినది. పద్యములు సరళశైలి గలవౌట జేసి పాఠశాలలకు నుపయోగకరమగునని కాలేజిటీచర్లు సదభిప్రాయము దయచేసి యున్నారు. [వెల 3 అణాలు]

4. వేంకటేశ్వరవిజ్ఞప్తి:—ఒక అపూర్వశతకము. జానకీశతకమును బోలియుండునని పెద్దలభిప్రాయము. ఇందు సూర్యశతకతారావళి, పూర్ణిమ త్రిజగన్నాథ పద్యములు పొందుపఱుపఁబడినవి. [వెల 2½ అణాలు]

5. సంస్కారదర్పణనాటకము:—ఇది యేడంకములుగల యపూర్వనాటకము. ఇందు సంఘసంస్కార విషయికచర్చ చేయఁబడి విదేశగమనము, బాలవితంతువివాహము, ఋతుమతీవివాహము మున్నగునవి చక్కఁగా చర్చింపఁబడినవి. ఇందలి పద్యముల స్వారస్యము శైలిమార్దవము శ్లాఘాపాత్రముగా నుండు [illegible]. [వెల రూ. 0-12-0]

## అచ్చునకు సిద్ధముగానున్న గ్రంథములు.

1. రాజభక్తిరసాయనము 2. అస్తమయము నవల (కర్ణాటకరాజ్యసమాప్తి కథ) 3. ఉత్తరరాఘవనాటకము 4. శివాజిపట్టాభిషేకము (ప్రతాపరుద్రీయనాటకముఁబోలి యుండును.) 5. రంగనాయకీశతకము.

పైవిలాసము

ఆంధ్రకల్పకనిలయకార్యదర్శి,

టెక్కలి (గంజాంజిల్లా.)